ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

22-12-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 322, పేజీలు : 12 వెల : 6.50


ఢిల్లీలో రూ. 1500 కోట్ల డ్రగ్స్ స్వాధీనం 2లో

రాష్ట్రంలో రూ. 15,592 కోట్ల రహదారి ప్రాజెక్టులు 7లో

# అందరిదీ చదువు



బుధవారం యడ్లపల్లిలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందిస్తున్న సిఎం జగన్


## పెత్తందారులకే విద్య అనే పరిస్థితి ఇక లేదు..

### 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందించిన ముఖ్యమంత్రి

### రూ. 686 కోట్ల విలువైన ట్యాబ్‌ల పంపిణి: సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** పెత్తందారులకే ఉన్నత విద్య అనే దుర్మార్గపు పరిస్థితులు ఇక తలెత్తకూడదని సిఎంవైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. చదువు పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి అన్నారు. చదువుకుంటే పేద విద్యార్దులు పరిపూర్ణ జ్ఞానవంతులవుతారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా విద్యా, సృజనాత్మక రంగాల్లో చోటు చేసుకునే పరిస్దితుల అనుగుణంగా మన విద్యార్దుల తీర్చిదిద్దాలని భావిస్తున్నామన్నారు. అయితే విపక్షాలు పేద విద్యార్దులు నిపుణత పరంగా ఎదగకుండా అడ్డుకుంటారన్నారు. మన ప్రభుత్వం పేద విద్యార్దులకు ఇంగ్లీషు మీడియంతో విద్యను అందిస్తోందన్నారు. నూతన విద్యావిధానం పేద విద్యార్దులకు మంచి భవిష్యత్తును ఇవ్వడానికి సహకరిస్తోందన్నారు. యడ్లపల్లిలో 8వ తరగతి విద్యార్థులకు సిఎం జగన్ ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల తలరాతలు మారాలంటే చదువు ఒక్కటే మార్గం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విప్లవానికి శ్రీకారం చుట్టామన్నారు. సమాజంలో ఉన్న అంతరాలు తొలగాలన్నారు. పేద విద్యార్దులకు ఆంగ్ల విద్య, డిజిటల్ విద్య అందకూడదనే పెత్తందారీ భావజాలం చూసి ≫6

## మళ్లీ కరోనా ముప్పు!



### భారత్‌లో పెరుగుతున్న ఉపవేరియంట్లు

### గుజరాత్‌లో రెండు, ఒడిశాలో 1 బిఎఫ్7 వేరియంట్లు గర్తింపు

### రాహుల్ జోడో యాత్ర నిలిపివేయాలని ఆరోగ్య శాఖ నోటీసు

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** చైనా, అమెరికా, బ్రెజిల్, జపాన్ దేశాల్లో పెరుగుతున్న కరోనా కేసులు భారత్‌ను కూడా కలవరపెడుతున్నాయి. నాలుగు దేశాలేకాకుండా ప్రపంచంలోని ఇతర అగ్రరాజ్యాల్లో కేసులు పెరుగుదల ఉధృతంగా ఉన్నట్లు కేంద్రం గుర్తించింది. దీనికితోడు కరోనాలోని ఒమిక్రాన్ వేరియంట్‌లో బిఎప్7 ఉప వేరియంట్‌ను కూడా గుర్తించారు. ఇవన్నీ చైనాలో పెరుగుతున్న కేసుల వల్లనే వస్తున్నట్లుకూడా కేంద్ర ఆరోగ్యశాఖ గుర్తించింది. గుజరాత్‌లో రెండు కేసులను గుర్తించారు. ఇద్దరురోగులకు బిఎఫ్7, బిఎఫ్.12 ఉపవేరియంట్లు వచ్చినట్లు గత అక్టోబరు, నవంబరు జన్యువిశ్లేషణల్లో తేలింది. వారిని పూర్తిగా హోంక్వారంటైన్‌లో ఉంచి చికిత్సలుచేసారు. వారంతా పూర్తిగా కోలుకున్నారు. మొట్టమొదటికేసు గత జులైలోనే వెలుగులోకి వచ్చింది. అన్ని రాష్ట్రాలు కూడా సేకరించిన నమూనాలను ఇన్సాకాగ్ జన్యువిశ్లేషణలకు పంపించాలని ఆదేశించింది. కేంద్ర ఆరోగ్యశాఖ వివిధ కొవిడ్ ఉపవేరియంట్లపై అధ్యయనంచేసేందుకు ఈ జన్యువిశ్లేషణ కీలకమని వెల్లడించింది.

రెండుకేసులు గుజరాత్‌లో గుర్తిస్తే మరో రెండు కేసులు ఒడిశాలో బయటపడినట్లు కేంద్రం వెల్లడించింది. ఇప్పటికే అమెరికా, బ్రిటన్, యూరోపియన్ దేశాలు బెల్జియం, జర్మనీ, ఫ్రాన్స్, డెన్మార్క్ వంటి దేశాల్లోకూడా వీటిని గుర్తించినట్లు వెల్లడి అయింది. చైనాలో కేసులు ఆకస్మికంగా ≫2

### టిటిడి ఇఒ ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళి

## మృత్యువుతో పోరాడి మృతి



### జనవరిలో పెళ్లి.. ఇంతలోనే విషాదం

### పెళ్లి పత్రికలు పంచుతుండగా గుండెపోటు

### అతడి నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులు

### నేడు పారుమంచాలలో అంత్యక్రియలు

**తిరుమల, డిసెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** మరోనెలరోజుల్లో పెళ్ళిపీటలెక్కాల్సిన యువకుడు ఏవి చంద్రమౌళిరెడ్డి(28) అనే శివ తీవ్ర గుండెపోటుకు గురై మూడురోజులు అత్యంత విషమ పరిస్థితుల్లో మృత్యువుతోపోరాడి చివరకు బుధవారం ఉదయంతుదిశ్వాస విడిచాడు. గత మూడు రోజులుగా చెన్నై కావేరి ఆస్పత్రిలో అత్యవసర విభాగంలో వైద్యనిపుణులు అతనిని కాపాడేందుకు శతవిధాలా ప్రయత్నించి, మెరుగైన వైద్యచికిత్సలందించినా, ఎక్మో వైద్యచికిత్సచేసినా ఫలితం లేకపో యింది. అత్యంత నిపుణులైన వైద్యులు అన్ని రకాల వైద్యచికిత్సలు చేసినా బుధవారం ఉదయం తుదిశ్వాస విడవటంతో ధర్మారెడ్డి కుటుంబం తల్లడిల్లిపోయింది.

గత మూడురోజులుగా కుమారుడి పరిస్థితిపై తీవ్ర మనోవేదనతో బాధపడుతూ మంచినీళ్లు తీసుకోలేని ఆ కుటంబంలో చివరకుకన్నీళ్లే మిగిలాయి. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళి రెడ్డికి చెన్నైలోని స్థానిక టిటిడి ఆలయ సలహామండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి కుమార్తెతో 2023 జనవరి 26నతిరుమలలో వివాహంజరగాల్సి ఉంది. అయితే ఈ ఏర్పాట్లలో ఉండగానే గత ఆదివారం మధ్యాహ్నం గుండెపోటుకు గురైన విషయం విదతమే. టిటిడి ఉద్యోగులు, ≫2

### జనవరి 26 నుంచి

## ప్లాస్టిక్ బ్యానర్లు నిషేధం

**విజయవాడ,డిసెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే ఏడాది జనవరి 26 నుంచి ప్లాస్టిక్ బ్యానర్లు నిషేదం అమలు చేస్తామని కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ డాక్టర్ సమీర్‌శర్మ స్పష్టం చసారు. ప్లేక్సీల విషయంలో కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించే ఈ నిషేదం అమలులో ఉంటుందని తెలిపారు. ఇందుకు సంబంధించి అవగాహనకోసంబ్యానర్లు ప్రింటింగ్, తయారీ దారులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. తాము నిర్వహించ వర్క్‌షాపులో అభ్యంతరాలను ప్లేక్సీదారులు నివృత్తి చేసుకోవచ్చునన్నారు. ఎట్టి పరిస్దితుల్లో ప్లేక్సీదారులకు ఇబ్బంది కలుగకుండా ప్రత్యామ్నయ మార్గం చూపిస్తామన్నారు. ప్రభుత్వం కేంద్ర నిబంధనలను అనుసరిస్తున్నామని చెబుతున్నా, అందుకు భిన్నంగా వ్యహరిస్తోందని ప్లేక్సీ తయారీలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో సిఎం జగన్ జోక్యం చేసుకోవాలన్నారు. నూతన విధానం తమ జీవితాలపైన పిడులాంటిదని వారు వ్యాఖ్యానిస్తున్నారు.

### రుషికొండ తవ్వకాలపై

## కమిటీ వేస్తాం

### ప్రకటించిన హైకోర్టు



**విజయవాడ,డిసెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** రుషికొండపై జరుగుతున్న పనులను పరిశీలించేందుకు తామే ఒక కమిటీని నియమిస్తామని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. అనుమతికి మించి తవ్వకాలను రుషికొండలో జరుపుతున్నారంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన ఎంఎల్‌ఏ వెలగపూడి రామకృష్ణబాబు, జనసేన కార్పోరేటర్ మర్తి యాదవ్‌లు దాఖలు చేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. కమిటీపై ఉన్న అభ్యంతరాలను అఫిడవిట్ రూపంలో దాఖలు చేయాలని పిటిషనర్లును హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది. రుషికొండపై తవ్వకాలు, నిర్మాణ భవనాలపై ఫిల్డ్ లెవల్‌లో పరిశీలనకు కేంద్ర పర్యావరణ, అటవీశాఖ, సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో కమిటీ వేయాలని హైకోర్టు గతంలో ఆదేశాలు జారీ చేసింది. ఆ కమిటీ క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. కమిటీలో ముగ్గురు రాష్ట్ర ప్రభుత్వ అధికారులను సభ్యులుగా చేర్చడంప పిటిషనర్లు అభ్యంతరం వ్యక్తం చేసారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులను కమిటీలో సభ్యులుగా ఎలానియమిస్తారని కేంద్రాన్ని హైకోర్టు ప్రశ్నించింది. తాజాగా కమిటీ సభ్యుల నియామకాన్ని సమర్ధిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. దీనిపై అసహనం వ్యక్తం చేసిన ధర్మాసనం పిటిషన్‌పై విచారణ జరిపింది. రుషికొండ తవ్వకాలపై కమిటీని నియమిస్తున్నట్లు తెలిపింది.



### ఎముకలు

## కొరికేస్తున్న చలి

### మన్యంలో మరింత పడిపోయిన ఉష్ణోగ్రత

**పాడేరు, డిసెంబరు 21,ప్రభాతవార్త :** అల్లూరి మన్యంలో గత వారంరోజులుగా ఉష్ణోగ్రత తగ్గుతూ చలితీవ్రగా ఎక్కువయింది. దీంతో మన్య ప్రజలు చలికి తట్టుకోలేకపోతున్నారు. గత వారం రోజులుగా ప్రతీ రోజూ మధ్యాహ్నం నుంచే చలి గాలులు వీయడంతో ప్రజలు చలికి ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లే వాహనచోదకుల చేతులు చలి తీవ్రతకు తిమ్మెర్లు ఎక్కుతున్నాయి. మన్యంలో ఉష్టోగ్రత పడిపోతూ చలి తీవ్రంగా ఉండటంతో ప్రతీ ఒక్కరూ స్వెట్టర్లు, మంకీ టోపీలు, జర్కీనీలు, గ్లౌజ్‌లు, శాలువాలు కప్పుకుంటూ చలికి దొరక్కుండా జాగ్ర ≫2






బుధవారం న్యూఢిల్లీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ అయిన గుజరాత్ కొత్త సీఎం భూపేంద్ర పటేల్

# ఎముకలు కొరికేస్తున్న చలి

≫ తలు పోటెత్తున్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నా ఏజెన్సీలో ఉన్న పర్యాటక ప్రదేశాలను అరకులోయ, తాజంగి, కొత్తపల్లి జలపాతం ఇతర పర్యాటక ప్రదేశాలను తిలకించడానికి వస్తున్న పర్యాటకులు మాత్రం చలి తీవ్రతగా ఉన్నా చలికి ఎంజాయ్ చేస్తున్నారు. ప్రముఖ పర్యాటక కేంద్రంగా వృద్ధి చెందుతున్న వంజంగి హిల్స్ అందాలను తిలకించడానికి వేలాదిగా పర్యాటకులు రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా తెలంగాణా రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాల నుంచి పర్యాటకులు బారులు తీరుతున్నారు. ప్రతీరోజూ రాత్రి వంజంగి హిల్స్ పర్యాటకులు వెళ్లి వేకువజామున కొండల మధ్య నుంచి మంచు మేఘాల నుంచి ఉదయించే సూర్యుని అందాలను తిలకించడానికి వస్తున్నారు.దీంతో వంజంగి పర్యాటక కేంద్రం పర్యాటకులతో కిక్కిరిసిపోతూ ఉంది.ఏజెన్సీలో గత కొన్ని రోజులుగా ఎముకలు కొరికే చలితో ఇక్కడ జీవిస్తున్న ప్రజలు మాత్రం ఇళ్లల్లోంచి బయటకు రావడానికి ఇంట్లో ఉంటూ లేదా చలికి తట్టుకోవడానికి ఇంట్లో భోగ్గులు పొయ్యినో లేదా హీటర్‌తో వినియోగిస్తూ చలికి ఉపశమనం పొందుతున్నారు. చలికాలం కావడంతో మంచు కురుస్తుండటంతో రోడ్లు క్లియరెన్స్ లేక వాహనచోదకులు ఎల్లో లైట్లు వినియోగిస్తూ వాహనాలను అప్రమత్తంగా నడుపుతున్నారు. ఉదయం 9 గంటల వరకూ మంచు కురుస్తూనే ఉండటంతో వాహనాలన్నీ ఎల్లోలైట్లు వేసుకుంటూ వాహనాలను నడుపుతున్నారు. ఏజెన్సీ వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఉష్ణోగ్రత పడిపోవడంతో చలి తీవ్రత ఎక్కువగా ఉంది.

# బైజూస్ ట్యాబ్‌లతో ప్రజాధనం వృధా

## మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి

**కడప వైద్య విభాగం, డిసెంబరు 21, ప్రభాతవార్త:** ఇతర రాష్ట్రాలు వ్యతిరేకించిన బై జూస్ సంస్థతో ట్యాబ్‌ల ఒప్పందం కుదుర్చుకొని ప్రభుత్వం రూ.1400 కోట్లు వృథా చేస్తోందని మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. ప్రెస్‌క్లబ్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన తండ్రిలా మంచి పరిపాలన చేసి ప్రజల్లో మంచి పేరు తెచ్చుకుంటానని తనకు జగన్‌చెప్పాడన్నారు. ఉద్యోగస్థులకు జీతాలు, పింఛన్లు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఇంత అవినీతి పరుడుగా జగన్‌మారతాడని తాను అనుకోలేదన్నారు. పవన్ కల్యాణ్ నిజాయితీపరుడైనా పరిపాలన అవగాహా లేదన్నారు. ఇప్పుడున్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల్లో చంద్రబాబు సీఎం అయితే రాష్ట్రాన్ని బాగుచేసే అవకాశం ఉందని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. తాను వైఎస్సార్సీపీలో ఉన్నానంటే నా మీద నాకే అసహ్యమేస్తోందన్నారు. ఇప్పుడున్న ఆర్థిక ఇబ్బందుల్లో 8వ తరగతి పిల్లలకు ట్యాబ్‌లు అవసరమా అని ప్రశ్నించారు. నాణ్యమైన విద్య అందించే ఉపాధ్యాయులు ఉన్నప్పుడు బైజ్యూస్ పాఠాలు చెప్పాల్సిన ఒప్పందం ఒక మోసం తప్పు చేసిన వాడు తప్పించుకోలేడన్నారు. పార్టీకి తన అవసరం ఉందన్న వారు నన్ను పార్టీలోకి ఆహ్వానిస్తారని ఆయన అన్నారు.

# టిడిపికి మళ్లీ పూర్వ వైభవం

## ఆంధ్రకంటే తెలంగాణలోనే అభిమానం అధికం

## ఐటి నిర్మాణానికి పునాదులు టిడిపి హయాంలోనే

### ఖమ్మం బహిరంగ సభలో చంద్రబాబు

**ప్రభాతవార్త, ఖమ్మం:** రాజకీయంగా అధికారం కన్నా ప్రజాభిమానమే ముఖ్యమని తెలంగాణ ప్రజల అభిమానాన్ని చూరగొనడం తనకు ఆనందంగా ఉందని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. ఆంధ్రాలో కన్నా మిన్నగా ఖమ్మంలో ప్రజలు నీరాజనాలు పలకడాన్ని తానెన్నడూ మర్చిపోలేనని తెలిపారు. ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో బుధవారం జరిగిన తెలుగుదేశం పార్టీ శంఖారావం సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఏ కార్యకర్తా అధైర్య పడాల్సిన అవసరం లేదని అటు ఆంధ్రాలో ఇటు తెలంగాణలోనూ తెలుగుదేశం పార్టీ ఒక బలమైన శక్తిగా అవతరించబోతుందని కార్యకర్తలకు ధైర్యాన్ని నూరిపోశారు. రాబోయే 40 ఏళ్లకు సరిపడా నాలెడ్జిని నేటి యువతకు అందిస్తున్నానని, ఇదే స్ఫూర్తి విజన్ 2020లో ఐటీ నిర్మాణానికి పునాదులు వేసిన ఘనత టిడిపి హయంలోనే జరిగిందన్నారు. తెలంగాణలో ఎస్ఆర్ఎస్‌పి, దేవాదుల, నాగార్జునసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణానికి పునాదులు వేసింది నేనేనని అన్నారు. భద్రాచలం కరకట్ట నిర్మాణానికి ఆనాడు 50 కోట్లను కేటాయించడం వల్ల గోదావరి వరదలకు భద్రాచలం నేడు సురక్షితంగా ఉందని ఆయన గుర్తు చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు, సూర్యాపేట హైవే నిర్మాణాలు, సైబరాబాద్, హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్‌పోర్టు వంటివి నా హయంలోనే పూర్తి చేశానని పేర్కొన్నారు.

భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని యువతకు ఏం కావాలో వాటిని ఆచరణలో చేసి చూపించానని, అయితే ఐటీ రంగాన్ని వెలుగులోకి తీసుకొచ్చి బిల్‌గేట్స్ వంటి వారిని కూడా మెప్పించి విప్లవాత్మకమైన టెక్నాలజీని ప్రవేశపెట్టానని అన్నారు. బిల్‌గేట్స్ కనీసం నాకు అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదని, మందు పార్టీకి ఆహ్వానిస్తే తనను తాగుబోతు అంటారని కనీసం ఆ పార్టీకి కూడా వెళ్లలేదని, టెలీ కమ్యూనికేషన్ వ్యవస్థను పటిష్టం చేసేందుకు పది నిమిషాల గడువు కావాలని ఆనాడు బిల్‌గేట్స్‌తో అడిగితే దానికి అంగీకరించి తనతో సంభాషించి బిల్‌గేట్స్ చేత శభాష్ అనిపించుకున్నానని పేర్కొన్నారు. కానీ కొందరు నాకంటే వయసులో చిన్నవారు ముఖ్యమంత్రి అయ్యారని, నేను ముఖ్యమంత్రి అయ్యాక పుట్టినవారు నేడు ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నారని వారికి కనీసం ఐటీ రంగంపై అవగాహన లేదని పరోక్షంగా సీఎం జగన్మోహన్‌రెడ్డిని ఉద్ధేశించి ఆరోపించారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ లేదని అవహేశన చేస్తున్నారని అటువంటి వారికి ఖమ్మం బహిరంగ సభతో వారికి సమాధానం దొరుకుతుందని అన్నారు ఖమ్మంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు లేకపోయినా పార్టీని నమ్ముకొని ఉన్న కార్యకర్తల బలం చూసి ఎప్పటికైనా పార్టీ నుంచి వెళ్లిపోయిన వారు తిరిగిరావాలని, టిడిపిని బలోపేతం చేయటంలో ముందు ఉండాలని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. తెలుగు జాతి ఎక్కడ ఉన్న గర్వంగా ఉండాలని టిడిపిఆశిస్తుందని, వెనుక బడిన బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కావాలని ఆనాడు నందమూరి తారక రామారావు కోరారని, అదే స్ఫూర్తితో ముందుకు వెళ్తున్నామని అన్నారు. శక్తివంతమైన యువత భారతదేశంలో ఎక్కువగా ఉందని, సంపద సృష్టించడంలో వారు కీలకపాత్ర పోషిస్తారని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేసి రెండు తెలుగు రాష్ట్రాలను ఒకటి రెండు స్థానాల్లో నిలబెట్టేందుకు నావంతు ప్రయత్నాలు చేస్తున్నానని వివరించారు. సెల్‌ఫోన్ వాడకం ఎక్కువగా చేసేందుకు ఆనాడు నా హయంలోనే జరిగిందని, దానిని ఎవరు మర్చిపోవద్దని, భార్యను విడిచి భర్త, భర్తను విడిచి భార్య ఉంటుందేమో గాని, వారు ఇద్దరు మాత్రం సెల్‌ఫోన్ వదలడం లేదని అన్నారు.

టెలీ కమ్యూనికేషన్ వ్యవస్థను పట్టిష్టం చేయటంలో ఆనాడు విజన్2020లో భాగంగా ముందుచూపుగా అభివృద్ధికి బాటలు వేశానని చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. టిడిపి కార్యర్తలు ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరంలేదని, ఎమ్మెల్యేలు లేకపోయిన, ఎంపీలు లేకపోయినా మిమ్మల్ని నాయకులుగా తయారు చేస్తానని అందుకు మీరు సిద్ధమా అని కార్యకర్తల్లో జోష్ నింపారు. తెలంగాణ ప్రభుత్వం పైనా, అటు మోడీ, ఇటు జగన్‌మోహన్ రెడ్డిపైన ఎటువంటి వంటి విమర్శలు చేయకుండానే చందద్రాబు తన ప్రసంగాన్ని ముగించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, పోలిట్ బ్యూరో సభ్యులు రాయల చంద్రశేఖర్‌రెడ్డి, ఖమ్మం పార్లమెంటరీ నియోజవకర్గ అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు, నందమూరి సుహాసిని, టీడీపీ నేతలు ప్రసన్న, భూపాల్‌రెడ్డి, వాసిరెడ్డి రామనాథం తదితరులు పాల్గొన్నారు.



బుధవారం ఖమ్మంలో జరిగిన బహిరంగ సభలో శంఖారావాన్ని పూరించిన చంద్రబాబు

# 'భట్రాజు పొగడ్తలు' పదబంధాన్ని నిషేధించిన ప్రభుత్వం

**విజయవాడ, డిసెంబరు21, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది, ఒక సామాజిక వర్గాన్ని అవమాన పరిచే విధంగా తరచుగా తెలుగువారు మాటల్లో వ్యంగోక్తిగా వినియోగించే "భట్రాజు పొగడ్తలు" పదబందాన్ని ఏపీ ప్రభుత్వం నిషేదించింది. ఈ పదాన్ని వినియోగించడం కచ్చితంగా చట్ట ఉల్లంఘనగా స్పష్టం చేసింది. సుదీర్ఘకాలం నుంచి బిసి సామాజిక వర్గాలకు చెందిన వర్గం ఈ పదబంధ వినియోగాన్ని నిషేదించాలని కోరుతుంది. సీఎం జగన్‌కు సైతం ఈ వర్గీయులు స్వయంగా ఈ అంశంపై విజ్ఞప్తిని చేసారు. మారుతున్న సామాజిక పరిస్థితుల్లో ఈ పదబంధాన్ని కొనసాగించడం అవమానకరంశంగా వారు సీఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు.

ఈ నేపథ్యంలో చలనచిత్రాలు, టీవీ సీరియళ్ళు, రాజకీయనేతల సభలు, ఇతర సమావేశాల్లో 'భట్రాజు పొగడ్తలు' పదబంధాన్ని వినియోగించ కూడదని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయాన్ని తక్షణం అమలు చేయాలని ఆదేశించింది. ఆ మేరకు బిసి సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి పేరిట ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిషేదిత పదాన్ని వినియోగిస్తే కచ్చితంగా చర్యలుంటాయని ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు.

## వారం - వర్జ్యం

**22-12-2022 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తి మూల

చతుర్దశి సా.06-08; జ్యేష్ఠ తె.04-13

వర్జ్యం ఉ.10-43 ల 12-14

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** నూతన వాహన యోగం. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**వృషభం:** ప్రయాణ సూచన. వృధా ఖర్చులను నియంత్రించడంలో విఫలం.

**మిథునం:** సామాన్యంగా ఉంటుంది. ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి.

**కర్కాటకం:** కుటుంబంలో ఐకమత్యం కొరవడుతుంది. కళాకారులకు సన్మాన యోగం.

**సింహం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**కన్య:** శుభ కార్యాలకు హాజరవుతారు. విద్యార్థులు అధిక శ్రమ చేయాల్సి వస్తుంది.

**తుల:** ఆరోగ్యం కుదుట పడుతుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**వృశ్చికం:** పెట్టుబడులు లభిస్తాయి. అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించండి.

**ధనుస్సు:** వృధా ఖర్చులుంటాయి. శత్రువులు మిత్రులవుతారు. కళాకారులకు ప్రోత్సాహం.

**మకరం:** ఊహించని వార్తలు వింటారు. ముఖ్యమైన నిర్ణయాలు అమలు చేస్తారు.

**కుంభం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. కుటుంబ ఖర్చులు పెరుగుతాయి.

**మీనం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. చిరు వ్యాపారులకు పోటీ.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# కరోనా ముప్పు!

≫ పెరగడంతో ఇతర దేశాల్లోకూడా వైరస్ వ్యాప్తిపెరిగింది. కొరియా, బ్రెజిల్, అమెరికాల్లో కూడా భారీగాపెరుగుతున్నట్లు గుర్తించిన దేశాలు జన్యువిశ్లేషణలకు ఆదేశించారు. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్సుక్ మాండవీయ అధ్యక్షతన ఉన్నతస్థాయి కొవిడ్ సమీక్ష జరిగింది. సమీక్షలో నీతిఆయోగ్ సభ్యుడుడా.పాల్, ఐసిఎంఆర్ చీఫ్, ఇన్సాకాగ్ ఛైర్మన్, ఇతర ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కొడివ్ వైరస్ పూర్తిగా అంతరించిందని భావించవద్దని రాష్ట్రాల్లో మాస్కులు, శానిటైజర్లు వినియోగంపెంచాలని ఆదేశించారు. జనసమూహాలను అనుమతించవద్దని కోరారు. రాష్ట్రాలు అనుమానిత కేసుల నమూనాలనను జన్యువిశ్లేషణలకు ఇన్సాకాగ్‌కు పంపించాలని మంత్రి ఆదేశించారు. దేశం మొత్తంగా కేసులు పెరుగుతున్నాయని, నిరంతర నిఘా కొనసాగించాల్సిన అవసరం ఉందని, కొత్తకొత్త వేరియంట్లు వస్తున్న సందర్భంగా నిరంతర పర్యవేక్షణ తప్పదని నిపుణులు మంత్రికి సూచించారు. బిఎఫ్7 అనే ఉపవేరియంట్ ఒమిక్రాన్ వేరియంట్ బిఎ5లో ఉపవేరియంట్‌గా వస్తోంది. అయితే అత్యంతశక్తివంతమైన ఉపవేరియంట్ అని సత్వరమే వ్యాప్తి చెందుతుందన్నారు. మరోసారికొవిడ్‌సోకే ప్రమాదం కూడా ఉందని, డబుల్‌డోసులు, బూస్టర్‌డోసులు వేసుకున్నా మళ్లీ సంక్రమించే ప్రమాదం ఉందని కేంద్రంహెచ్చరించింది. ఆరోగ్యనిపుణులు డా.రాజీవ్ జయదేవన్ మాట్లాడుతూ ఒమిక్రాన్ దేశంలోప్రవేశించిన తర్వాత చిన్నచిన్న వేరియంట్లుకూడా సోకుతున్నాయి. బిఎ2, బిఎ5 వేరియంట్లు అన్నింటికంటేశక్తివంతమైనవిగా గుర్తించారని, బిఎ5.1.7, బిఎఫ్7 వేరియంట్లు బిఎ5లో ఉపవేరియంట్లుగా వచ్చినట్లు తెలిపారు. ఇదిలా ఉంటే ఎయిర్‌పోర్టుల్లో స్క్రీనింగ్ పెంచాలని, దేశవ్యాప్తంగా కరోనా పరీక్షలు కూడాపెంచాలని కేంద్రమంత్రి మన్సుక్ మాండవీయ ఆదేశాలు జారీచేసారు. భారత్‌లో కొత్తగా 129 కొత్తకేసులు నమోదయ్యాయి. కొత్తగా క్రియాశీలకేసులు 3408గా ఉన్నాయి. దేశంమొత్తం మీద ఇప్పటివరకూ గడచిన 24 గంటల్లో కేవలం ఒక్కరు మాత్రమే చనిపోయినట్లు కేంద్రం ప్రకటించింది.

**రాహుల్ జోడోయాత్రకు కేంద్రం హెచ్చరిక**

దేశవ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో జనసమూహం అత్యధికంగా వస్తున్న రాహుల్ జోడోయాత్రను నిలిపివేయాలని లేదా వాయిదా వేసుకోవాలని కేంద్ర ఆరోగ్యశాఖ నోటీసులు జారీచేసింది. భారత్ జోడో యాత్రపరంగా రాహుల్‌కు ప్రజలనుంచి ఆదరణ కూడా పెరుగుతున్న మాటనిజమే. అయితే ఆరోగ్యభద్రత ప్రమాణాల దృష్ట్యా కేంద్ర మంత్రి సమీక్షలోకూడా ఈ అంశం ప్రస్తావనకు వచ్చింది. వాయిదా వేసుకోవడమేమేలని పార్టీ కార్యాలయానికి నోటీసును పంపించడంతో కాంగ్రెస్‌నేతలు తీవ్రఆగ్రహం వ్యక్తం చేసారు. ముందు దేశంలోని ఎయిర్‌పోర్టుల్లో నెల కొన్న పరిస్థితిని సమీక్షించాలని, అక్కడి రద్దీతోనే కేసులు ఎక్కువవుతున్నట్లు హితవుపలికారు. మూల హేతువయిన కేంద్రాలను వదిలేసి కావాలనే రాజకీయం చేస్తూ జోడోయాత్రపై వివక్ష చూపిస్తున్నారంటూ కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు.

# ఢిల్లీలో రూ.1500 కోట్ల విలువైన డ్రగ్స్ ధ్వంసం

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** ఢిల్లీ నగర పోలీసులు సుమారు 1500 కోట్ల విలువైన 2300 కిలోల మత్తు ఉత్పత్తులను ధ్వంసంచేసారు. నార్కొటిక్స్ కంట్రోల్‌బ్యూరో, కోర్టు ఉత్తర్వులను అనుసరించి వీటిని ధ్వంసంచేసారు. దేశరాజధాని పరిసరాల్లో మాదకద్రవ్యాల అరాచకం ఇటీవలికాలంలోపెరిగిపోయింది. నషాముక్త్ భారత్ అభియాన్ కింద స్వాధీనంచేసున్న మత్తు పదార్థాలను కోర్టు ఉత్తర్వులతోనే కాల్చివేయాలని లేదా ధ్వంసంచేయాలనినిర్ణయించారు. పశ్చిమఢిల్లీసరిహద్దుల్లోనినీల్‌హోతిలో ఈ డ్రగ్స్ అన్నింటిని ధ్వంసంచేసారు. లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్‌సక్సేనా, పోలీస్ కమిషనర్ సంజయ్ ఆరోరా ప్రభుత్వం నియమించిన కమిటీ సభ్యులు నిర్దేశించిన విదానంలో ఈ డ్రగ్స్‌ను ధ్వంసంచేసినట్లు తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కూడా డ్రగ్స్‌పై ఎలాంటి రాజీ ధోరణి లేదని, నిర్బంధంగా అణిచివేస్తామన్నారు.

# మృత్యువుతో పోరాడి మృతి


≫ అభిమానులు ఆతని ఆరోగ్యం కుదుటపడాలని పూజలు కూడా చేశారు. తమిళనాడు చెన్నైలోని స్థానిక టిటిడి ఆలయ సలహామండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి కుమార్తెతో మూడునెలల క్రిందట వివాహ నిశ్చయమైన విషయం విదితమే. అయితే విధి వక్రించడంతో గుండెపోటు కారణంగా యువకుడు అందరినీ వదలివెళ్లడంతో టిటిడి వర్గాలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాయి. బుధవారం మధ్యాహ్నం కర్నూలు జిల్లా నందికొట్కూరు సమీపంలోని పారుమంచాల గ్రామానికి భౌతికకాయం తరలించారు. గురువారం అంత్యక్రియలు జరగనున్నాయి.

**చురుగ్గా ఉండే కుమారుడు కళ్లెదుటే...**

చిన్నప్పటి నుంచి చలాకీగా, చురుగ్గాఉండే పెళ్లీడుకువచ్చిన కుమారుడు పెళ్లిపత్రికలు పంచుతూ గత ఆదివారం తీవ్ర గుండెపోటుకు గురవడం, బుధవారం ఉదయం ప్రాణాలు కోల్పోవడం ఆ తల్లిదండ్రుల హృదయాలను కన్నీరు దహించివేస్తున్నాయి. చంద్రమౌళి ముంబైలో సివిల్స్‌కు సిద్ధమవుతున్నాడు. బుధవారం ఉదయం భౌతిక కాయాన్ని కర్నూలు జిల్లా పారుమంచాలకు తరలించడంతో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే, తుడ ఛైర్మన్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, బోర్డు సభ్యులు, ఎమ్మెల్యేలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ధర్మారెడ్డి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని దేవుడిని ప్రార్థించారు. కుమారుడ్ని ఉన్నతస్థాయిలో చూడాలని కలలుగన్న ఆతల్లిదండ్రులకు చివరకు విషాదం మిగిలింది. చిన్న వయస్సులోనే గుండెపోటుతో మృతి చెందడంతో రెండు కుటుంబాలు జీర్ణించుకో లేని విషాదంలో మునిగిపోయాయి. టిటిడి అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు కర్నూలుకు తరలి వెళ్లారు.

**సిఎం జగన్ సంతాపం:**

చిన్న వయస్సులోనే గుండెపోటుకు గురై ప్రాణాలువిడిచిన టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళి రెడ్డి మృతితో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇఒ ధర్మారెడ్డి కుటుంబానికి దేవుడు మనోస్థైర్యాన్ని ఇవ్వాలని, ఆయన కుటుంబానికి అండగా ఉండాలని తెలిపారు.



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 65.91 కోట్లు

మరణాలు-66.76 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 129

మరణాలు - 1

**తెలంగాణలో**

తాజా కేసులు- 6

మృతులు -0

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:21/12/22

DAY - SINGAM SERIES Dr No:166
1st Prize Rs.100000/- 485793
2nd Prize Rs.7000/- 95273
3rd Prize Rs.3500/-
11616 11738 22141 35680 47313
68444 75839 84253 91014 99651
4th Prize Rs.200/-
0403 2080 2684 4017 4257 4715 5350
7281 8191 9550
5th Prize Rs.100/-
0323 1226 2115 2288 2720 4554 5401
6515 6757 9698
6th Prize Rs.50/-
0053 0681 2422 3761 5804 7021 8863
0199 0712 2451 4492 5813 7235 8870
0224 1170 2536 4662 5834 7256 8904
0233 1237 2556 4712 5924 7282 8908
0421 1368 2706 4737 5960 7638 8936
0450 1417 2934 5002 6037 7875 9256
0452 1605 2935 5009 6038 7888 9281
0470 1670 2973 5158 6056 8026 9467
0475 1701 2975 5475 6149 8051 9610
0518 1706 3005 5515 6433 8102 9832
0576 1931 3153 5612 6458 8267
0594 1959 3296 5614 6507 8324
0623 2118 3486 5631 6634 8446
0634 2146 3516 5690 6661 8506
0675 2304 3561 5711 6713 8509

DAY - KUIL SERIES Dr No:166
1st Prize Rs.100000/- 157268
2nd Prize Rs.7000/- 94704
3rd Prize Rs.3500/-
00930 03562 28335 39854 60505
62408 79689 80663 84540 87814
4th Prize Rs.200/-
1987 2193 3020 3972 4826 7033 7874
8418 8705 9970
5th Prize Rs.100/-
0408 1577 1867 2032 2047 4047 4568
6733 6749 9997
6th Prize Rs.50/-
0100 1301 2933 4721 6959 7903 9503
0103 1327 3016 4746 7054 7973 9505
0123 1552 3240 4969 7145 8226 9519
0183 1689 3378 5063 7231 8469 9531
0216 1745 3506 5232 7240 8589 9772
0228 1874 3722 5313 7357 8606 9777
0245 2003 3849 5925 7398 8647 9785
0556 2078 3956 6089 7638 8723 9818
0716 2181 4072 6174 7658 8772 9878
0824 2238 4195 6216 7664 8881 9980
0849 2423 4214 6470 7685 8915
0871 2667 4345 6627 7752 9031
1103 2835 4437 6765 7757 9179
1278 2854 4587 6836 7799 9285
1292 2932 4687 6887 7831 9295

ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:21/12/22

DAY - ROSA SERIES Dr No:166
1st Prize Rs.100000/- 325537
2nd Prize Rs.7000/- 77772
3rd Prize Rs.3500/-
01631 06727 13521 21523 45191
52057 52812 69463 85764 95345
4th Prize Rs.200/-
1263 2517 3007 3473 3506 3710 3751
6765 9198 9241
5th Prize Rs.100/-
0023 0634 2200 3135 5447 6684 7577
7623 8411 9984
6th Prize Rs.50/-
0081 1174 2538 4528 5807 7605 9022
0143 1224 2604 4531 6232 7666 9089
0149 1229 2731 4567 6276 7811 9174
0190 1421 3001 4580 6457 7824 9288
0203 1715 3029 4719 6681 7989 9300
0315 1771 3041 4759 6810 8096 9430
0450 1783 3191 4772 6900 8240 9431
0514 1943 3329 4888 7001 8475 9492
0592 1994 3360 5002 7094 8579 9622
0660 2019 3758 5128 7214 8587 9970
0764 2082 3793 5396 7221 8603
0834 2105 3922 5472 7259 8737
0916 2301 4115 5569 7334 8745
0937 2397 4123 5621 7481 8814
0961 2401 4184 5745 7589 8854

DAY - DEER SERIES Dr No:166
1st Prize Rs.100000/- 858692
2nd Prize Rs.7000/- 53262
3rd Prize Rs.3500/-
06432 11233 32039 32098 39500
42738 56023 80844 91393 99176
4th Prize Rs.200/-
0294 2410 4191 4432 5393 5772 6837
6961 8832 9826
5th Prize Rs.100/-
0031 0255 0533 1070 1343 4833 5987
8506 9547 9922
6th Prize Rs.50/-
0046 1853 3534 4616 6497 8032 9331
0185 1876 3770 4640 6638 8052 9348
0372 1913 3774 4697 6668 8056 9526
0415 2210 3798 4800 6876 8099 9535
0534 2219 3806 5058 6891 8130 9608
0655 2310 3853 5127 6892 8131 9728
0779 2373 3876 5363 6900 8299 9794
1067 2687 3923 5580 7068 8308 9866
1085 2760 3940 5764 7267 8453 9901
1093 2778 4099 5779 7393 8681 9921
1414 2858 4197 5919 7479 8697
1415 2918 4199 6220 7588 8751
1510 3003 4218 6272 7621 8920
1576 3140 4315 6392 7800 9262
1591 3247 4531 6478 7817 9315

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:21/12/22

DAY - THANGAM SERIES Dr No:166
1st Prize Rs.100000/- 478635
2nd Prize Rs.7000/- 16048
3rd Prize Rs.3500/-
42558 54017 56821 62347 67870
74782 81838 83377 84342 99888
4th Prize Rs.200/-
0723 1264 2082 3854 4106 4276 5824
5862 6017 9940
5th Prize Rs.100/-
0214 0673 0919 1554 3289 4398 6903
7663 9373 9579
6th Prize Rs.50/-
0181 1704 2756 3901 5728 6904 8955
0182 1745 2925 4163 5742 6921 9285
0411 1761 2988 4232 5835 7233 9291
0450 1783 3053 4343 5865 7465 9378
0453 1802 3084 4943 5927 7611 9458
0505 2004 3102 4960 6088 8031 9520
0568 2145 3116 5217 6190 8060 9541
0684 2263 3121 5219 6279 8180 9709
0793 2282 3214 5328 6419 8324 9772
0800 2295 3333 5446 6644 8519 9948
1106 2342 3448 5512 6655 8616
1112 2362 3511 5589 6677 8759
1350 2373 3560 5625 6681 8808
1489 2546 3808 5668 6708 8934
1655 2660 3871 5710 6814 8954

DAY - VAIRAM SERIES Dr No:25
1st Prize Rs.50000/- 572489
2nd Prize Rs.7000/- 66219
3rd Prize Rs.3500/-
02858 04714 29327 30918 31396
47183 73359 74876 98226 98402
4th Prize Rs.200/-
0234 1526 1725 2007 2226 5419 5648
5770 7565 8341
5th Prize Rs.100/-
0464 1366 3237 3880 4326 6799 6867
7270 8980 9486
6th Prize Rs.50/-
0040 1002 2320 3850 5400 7675 9297
0194 1144 2402 4142 5530 7732 9302
0233 1145 2606 4204 5667 7865 9358
0311 1251 2702 4297 5808 8044 9449
0313 1261 2714 4523 6053 8147 9503
0342 1315 2799 4656 6127 8152 9624
0382 1565 2832 4658 6514 8204 9700
0424 1636 2839 4703 6624 8350 9730
0448 1739 3010 4811 6827 8570 9745
0462 1856 3049 4833 6933 8648 9847
0539 1857 3302 4937 7087 8894
0581 1928 3534 4997 7099 9164
0661 1945 3699 5183 7327 9202
0776 1981 3752 5201 7548 9220
0940 2318 3754 5382 7631 9241

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:21/12/22

DAY - NALLANERAM SERIES Dr No:166
1st Prize Rs.50000/- 176540
2nd Prize Rs.7000/- 89989
3rd Prize Rs.3500/-
19098 21611 27854 33272 38114
51074 51183 60987 81329 85658
4th Prize Rs.200/-
1135 1672 1738 2242 2400 2723 4139
5747 7530 7964
5th Prize Rs.100/-
1509 3046 3702 3794 5019 5562 5583
6855 6927 8602
6th Prize Rs.50/-
0086 1545 2836 4878 6243 7762 8947
0375 1586 3223 5048 6346 7801 9015
0421 1587 3362 5066 6513 7833 9256
0442 1682 3390 5149 6548 7997 9384
0512 2052 3525 5417 6686 8158 9531
0682 2076 3569 5440 6717 8179 9532
0703 2130 3586 5830 6897 8302 9682
0737 2160 3719 5888 6941 8316 9779
1001 2413 3721 5897 7048 8415 9806
1230 2441 3930 5929 7384 8498 9992
1232 2480 3988 6077 7428 8553
1299 2599 4079 6091 7547 8705
1330 2707 4259 6137 7714 8815
1376 2727 4454 6188 7729 8831
1469 2829 4797 6207 7745 8877

DAY - MANI SERIES Dr No:25
1st Prize Rs.50000/- 457841
2nd Prize Rs.7000/- 31199
3rd Prize Rs.3500/-
09437 12193 13298 23058 72528
74443 81800 81834 92411 94008
4th Prize Rs.200/-
0293 0649 2987 3110 5054 5188 5380
8417 9196 9367
5th Prize Rs.100/-
2612 3758 3977 4477 4529 5484 6273
7043 8534 8562
6th Prize Rs.50/-
0026 2065 3499 4980 6498 8424 9586
0083 2068 3568 5038 6522 8620 9611
0314 2302 3615 5088 6580 8643 9642
0355 2307 3632 5098 6772 8679 9683
0421 2345 3673 5119 6801 8691 9725
0557 2385 3726 5408 6810 8697 9791
0576 2401 3835 5428 6904 8806 9921
0806 2482 4050 5517 7011 8825 9948
0829 2633 4319 5670 7051 8826 9965
1081 2693 4360 5852 7092 8932 9999
1143 2786 4396 5871 7967 8977
1257 3178 4437 6123 8050 9135
1856 3184 4817 6184 8240 9187
1885 3388 4886 6264 8249 9211
1904 3475 4973 6396 8378 9344

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:21/12/22

DAY - KUMARAN SERIES Dr No:166
1st Prize Rs.50000/- 738929
2nd Prize Rs.7000/- 26406
3rd Prize Rs.3500/-
12070 31363 46094 46405 53281
57189 89636 90468 95279 96306
4th Prize Rs.200/-
0922 1858 2951 3197 4534 4650 5098
5303 6656 8326
5th Prize Rs.100/-
0986 1431 3364 4007 4076 4160 5479
6917 7700 7701
6th Prize Rs.50/-
0094 1936 3231 4420 5546 7765 9256
0122 1945 3247 4447 5920 7981 9310
0143 1953 3268 4518 6172 8059 9327
0184 2053 3309 4543 6248 8085 9475
0259 2124 3553 4612 6778 8276 9544
0367 2188 3557 4703 6872 8290 9545
0433 2326 3637 4908 7097 8396 9606
0894 2367 3640 5112 7201 8413 9654
0901 2455 3754 5123 7389 8504 9742
0995 2536 3785 5136 7404 8575 9788
1064 2627 3831 5262 7411 8912
1139 2877 3877 5452 7474 8950
1269 3011 3948 5473 7561 9009
1357 3137 4074 5478 7682 9024
1865 3187 4144 5507 7750 9051

DAY - VISHNU SERIES Dr No:166
1st Prize Rs.50000/- 637238
2nd Prize Rs.7000/- 47329
3rd Prize Rs.3500/-
27307 30053 42745 44127 52600
70497 73718 80930 85583 99764
4th Prize Rs.200/-
0555 2524 4264 4879 5107 6309 6354
8085 8412 9158
5th Prize Rs.100/-
2121 4094 4227 5302 5309 5963 7019
7377 8718 9960
6th Prize Rs.50/-
0048 1072 3078 4707 6455 7919 8907
0145 1077 3079 4714 6477 8070 9034
0208 1203 3090 4759 6636 8157 9333
0228 1506 3452 4958 6687 8167 9460
0249 1654 3489 5041 6898 8269 9546
0316 1778 3578 5059 6933 8308 9583
0321 1859 3598 5448 7103 8321 9585
0393 1913 3622 5631 7240 8339 9857
0422 2000 4041 5677 7268 8346 9867
0460 2008 4074 5901 7435 8439 9895
0537 2046 4413 5917 7626 8462
0602 2293 4485 5980 7684 8548
0720 2313 4493 6349 7692 8584
0725 2427 4568 6373 7837 8750
0997 3006 4624 6448 7859 8772

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:21/12/22

SWARNALAXMI SERIES Dr No:166
1st Prize Rs.50000/- 386325
2nd Prize Rs.7000/- 97935
3rd Prize Rs.3500/-
18240 18718 29100 31231 31716
42206 53448 64330 75543 86621
4th Prize Rs.200/-
0047 0262 1965 2440 3107 5613 5990
7492 7927 9655
5th Prize Rs.100/-
0009 0044 1096 2500 6106 6356 6536
8521 8613 9137
6th Prize Rs.50/-
0344 1338 3317 4396 6187 8289 9093
0360 1720 3478 4398 6213 8339 9124
0384 2026 3511 4433 6249 8340 9128
0427 2083 3541 4819 6444 8373 9378
0456 2160 3587 5035 6475 8380 9543
0476 2535 3640 5095 6488 8572 9747
0614 2540 3688 5252 6689 8757 9748
0686 2543 3729 5261 6710 8775 9780
0782 2588 3861 5283 6821 8781 9865
0821 2769 3893 5522 7124 8785 9910
0832 2874 4117 5605 7343 8880
0960 2995 4131 5792 7630 8910
0969 3124 4179 5811 7676 8973
0970 3198 4246 5836 7801 9017
1101 3289 4262 6090 8196 9047

DAY - LION SERIES Dr No:25
1st Prize Rs.50000/- 574909
2nd Prize Rs.7000/- 63785
3rd Prize Rs.3500/-
17783 28328 28918 39523 41591
52884 63504 74236 85531 96327
4th Prize Rs.200/-
0716 1339 1977 2443 3476 5065 5123
7797 9018 9511
5th Prize Rs.100/-
1125 1655 1915 3388 3706 4400 4757
5295 6787 8998
6th Prize Rs.50/-
0070 1599 2917 4453 6554 8173 9148
0096 1630 2918 4475 6686 8267 9190
0135 1662 2986 4511 6757 8295 9490
0136 1869 3020 4893 6849 8394 9492
0156 2060 3043 5308 7045 8419 9656
0163 2095 3095 5367 7165 8528 9737
0316 2275 3216 5547 7275 8533 9741
0482 2425 3526 5584 7401 8572 9883
0544 2518 3682 5603 7455 8624 9905
0670 2547 4067 5686 7513 8769 9919
0912 2674 4069 5823 7756 8887
0942 2706 4169 5918 7802 8991
1005 2760 4386 5968 7832 9001
1179 2791 4434 5981 8017 9002
1206 2878 4451 6369 8080 9147

# ఘనంగా సిఎం జగన్ 50వ జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ, గవర్నర్ బిశ్వభూషణ్, చంద్రబాబు, చిరంజీవి, పవన్, మహేష్‌బాబు, నాగార్జున, విశాల్, పలువురు నేతలు



జన్మదినోత్సవం సందర్భంగా సిఎం జగన్‌ను అభినందించిన ఆయన కుటుంబసభ్యులు,పక్కన కేక్ కోస్తున్న సిఎం జగన్

**విజయవాడ.డిసెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి 50వ జన్మదిన వేడుకలను వైకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల బుధవారం ఘనంగా నిర్వహించారు. రక్తదాన శిబిరాలు ఏర్పాటుచేసారు. జన్మదిన కార్యక్రమం సందర్భంగా సిఎం జగన్‌కు ప్రధాని నరేంద్రమోడీ, గవర్నర్ బిశ్వభూషణ్, విపక్షనేత చంద్రబాబు, మాజీ కేంద్రమంత్రి చిరంజీవి, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్, సూపర్‌స్టార్ మహేష్, కింగ్ నాగార్జున, హీరో విశాల్, ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ మీడియా సలహాదారు ఆలీ, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. సిఎం జగన్ జన్మదిన వేడుకల సందర్భంగా పలువురు ఉన్నతాధికారులు, మంత్రులు వేడుకలు నిర్వహించారు. ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి, మంత్రులు బొత్స సత్యనారాయణ, ఆదిమూలపు సురేష్,పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జోగి రమేష్, ఆర్‌కె రోజా,తానేటి వనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, సిఎం ఎగ్జిక్యూటివ్ ప్రధాన కార్యదర్శి సిఎస్ సమీర్‌శర్మ, ఎంపీలు వల్లభనేని, బాలశౌరి, ఎంఎల్ఎలు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎంఎల్ఎలు జోగిరమేష్,మల్లాది విష్ణువర్ధన్, మెరుగునాగార్జున, డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, ఎంఎల్ఎలు బొక్కా మాణిక్య వరప్రసాద్, మొండితోక అరుణ్‌కుమార్, మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డిపద్మ, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి,సీఎంవో అధికారులు సిఎం జగన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా తల్లి వైఎస్ విజయమ్మ ఆశీస్సులు అందించారు.ఆయన చిన్నాన్న వైవి సుబ్బారెడ్డి ఆయన సతీమణి సిఎం జగన్‌కు శుభాకాంక్షలు అందించారు.ఆయనకు భార్య భారతీరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.పుట్టిన రోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడిపారు. పుట్టిన రోజు సందర్భంగా టిటిడి వేద పండితులు, అర్చకస్వాములు జగన్‌ను వేదాశీర్వచనం చేసారు..వైకాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో జరిగిన సిఎం జగన్ జన్మదిన వేడుకల్లో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సిఎం జగన్ రాష్ట్ర ప్రజలకు దీమా ఉన్నారన్నారు. ఆయన పుట్టిన రోజు వేడుకలను రాష్ట్ర ప్రజలు పండుగగా జరుపుకుంటున్నారని తెలిపారు.గత ఏడాదిన్నకార కాలంలో ప్రజా సంక్షేమ కార్యక్రమా లకు రూ.60వేల కోట్లు నిధులు ప్రజల అకౌంట్‌కు చేరినట్లు తెలిపారు,ప్రతి పేదవాడికి సొంత ఇళ్లు ఉండాలనే కలకు సిఎం జగన్ శ్రీకారం చూడుతు న్నట్లు తెలిపారు. వన్‌టైమ్ సెటిల్‌మెంట్(ఓటీఎస్) ద్వారా గృహరుణ లబ్దిదారులకు ఇంటిపై సొంత హక్కులుతో పాటు రిజిస్ట్రేషన్ చేస్తున్నామన్నారు. కోవిడ్ నేపథ్యంలో రాష్ట్రంలో రక్తనిల్వలు తక్కు వగా ఉన్నాయన్నారు. జగన్ స్ఫూర్తితో యువకులు ఈ విషయాన్ని గమనించి రక్తదానం చేయడం సంతోషమన్నారు. రాష్ట్ర వ్యవసాయమిషన్ ఉపాధ్యక్షుడు ఎంవిఎస్ నాగిరెడ్డి కార్యాలయంలో సిఎం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. అక్కడ ఔట్ సోర్సింగ్ సిబ్బందితో నాగిరెడ్డి కేక్ కట్ చేయించారు. నందిగామలో ఎంఎల్ఎ మొండితోక జగన్మోహన రావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు.శిబిరంలో ఎంఎల్ఎ జగన్,ఎంఎల్సీ అరుణ్‌కుమార్ స్వయంగా రక్త దానం చేసారు. కడప,కర్నూలు,గుంటూరు,ఉమ్మడి గోదావరి జిల్లాలు,ఉమ్మడి చిత్తూరు జిల్లాలో భారీ రక్తదాన శిభిరాలు జరిగాయి.రాష్ట్ర వ్యాప్తంగాను జగన్ జన్మదిన వేడుకలు సందర్భంగా రక్తదాన శిబిరాలతో పాటుగా,ఆస్పత్రుల్లో పండ్లు పంపిణీ నిర్వహించారు. నందిగామలో ఎంఎల్ఎ మొండి తోక జగన్, ఆయన సోదరుడు ఎంఎల్‌సి అరుణ్ కుమార్‌ల ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం నిర్వహించారు. ఎంఎల్‌సి తలశిల రఘురామ్,ఎంఎల్ఏ వసంత కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో గొల్లపూడిలో, విజయవాడ నగరంలో ఎంఎల్ఏలు మల్లాది విష్ణు, వెల్లంపల్లి శ్రీనివాస్.జగ్గయ్యపేటలో ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను,పెడనలో మంత్రి జోగి రమేష్,ఏలూరు జిల్లాలో మాజీ మంత్రి ఆళ్ళనాని, సాహిత్య అకాడమీ చైర్మన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు జరిగాయి. మంత్రి చెన్నబోయిన వేణుగోపాల్, ధర్మాన ప్రసాదరావు. విశ్వరూప్,కొట్టు సత్యనారాయణ తదితర మంత్రుల ఆధ్వర్యంలో ఆయా జిల్లాల్లో రక్తదాన శిబిరాలు జరిగాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాలో మంత్రులు, ఎంఎల్ఎలు అన్నదాన శిబిరాలు నిర్వహించారు, సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రులు పేర్ని నాని, కొడాలి నాని సీఎం జగన్‌ను స్వయంగా పుష్పగుచ్చాలను అందించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మంత్రి రోజా సీఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా ఆర్కె రోజా క్రీడా సాంస్కృతిక సంబరాలు నిర్వహించారు, వివిధ జిల్లాల నుంచి సిఎం జగన్ జన్మదినం సందర్భంగా 1.30లక్షల మంది వైకాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు రక్తదానానికి సుముఖతను ఇచ్చారు.వారంతా రక్తదానానికి సంబంధించిన సైట్‌లో తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేయిం చుకున్నారు.ఇది ప్రపంచ రికార్డని ప్రభుత్వ సలహాదారులు సజ్జల తెలిపారు.గతంలో దక్షిణాఫ్రికాలో 70 వేల మంది ఒక్కరోజు రక్తదానానికి ముందుకువస్తే ఎపి ఆ రికార్డును అధిగమించిందన్నారు. ఢిల్లీలో ఎపి భవన్‌లో వైఎస్సార్సీ ఎంపీలు సిఎం జగన్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణా, కర్నాటక, తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాల్లో అమెరికా, బ్రిటన్, మలేషియా.థాయ్‌ల్యాండ్,గల్ఫ్‌తదితర దేశాల్లోని జగన్ అభిమానులు ఆయన పుట్టిన రోజు వేడుకలను ఉత్సహంగా జరుపుకున్నారు.



సిఎం జగన్‌ను అభినందిస్తున్న మాజీ మంత్రులు పేర్ని నాని, కొడాలి నాని

# వడ్డీకాసులవాడి ఖజానాలో విదేశీ కరెన్సీ




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు.....కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఖజానాలో విదేశీ కరెన్సీ భారీగా చేరుతోంది. వడ్డీకాసులవాడుగా ఖ్యాతిచెందిన శ్రీనివాసుడిదర్శనం కోసం ప్రతిరోజూ లక్షమంది వరకు దేశవిదేశాల నుంచి భక్తులు తిరుమలకు వస్తున్నారు. తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకలను హుండీలో సమర్పించుకుంటారు. ఇలా సమర్పించిన వాటిలో విదేశీ కరెన్సీ కూడా భారీగా ఉంది. ఈ హుండీ ఆదాయాన్ని ఏరోజుకారోజు పరకామణికి తరలించి మరుసటి రోజు లెక్కిస్తారు. లెక్కించి నాణేలు, కరెన్సీనోట్లను ఒకవైపు, విదేశీ కరెన్సీ మరోవైపు నిల్వఉంచుతారు. చిల్లర నాణేలను నిల్వఉంచే గోదాముకు తరలిస్తారు. నోట్లను ప్రతిరోజూ బ్యాంకుల్లో జమచేస్తారు. ప్రతి ఏడాది టిటిడి వార్షిక బడ్జెట్ 3,200 కోట్ల రూపాయలు పైమాటే అయినా ఇందులో భక్తుల కానుకల రూపంలో హుండీ ద్వారానే సుమారు 1200 కోట్ల రూపాయల వరకు చేకూరుతుంది. ఇందులో విదేశీ కరెన్సీ కూడా ఉంది. దేశంలోనేగాక ప్రపంచంలోనే అత్యధిక సంపన్నవంతమైన దేవుడుగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కీర్తింపబడుతున్నాడు. స్వామి వారి ఖజానాలో విదేశీ కరెన్సీ సుమారు15 దేశాలకు చెందినవిఉన్నట్లు టిటిడి సమాచారం. బ్రిటన్, యూరో, కువైట్, థాయిలాండ్, బహ్రెయిన్, సౌదీ అరేబియా, ఫిలిప్పిన్స్, శ్రీలంక, ఒమాన్, నేపాల్, దక్షిణ కొరియా, జపాన్, ఖతర్ వంటి దేశాల కరెన్సీ టిటిడి ఖజానాలో ఉంది. ప్రతినెల నెలా వెంకన్న హుండీ ఆదాయంకూడా సరాసరి 120కోట్ల రూపాయల వరకు చేకూరుతుంది. ఇందులో విదేశీ కరెన్సీ ఉంది. ఇప్పుడు హుండీ ఆదాయం భారీగా చేకూరుతుండటంతో విదేశీ భక్తులుకూడా మొక్కుబడుల్లో వారి దేశాలకుచెందిన కరెన్సీని ముడుపుల రూపంలో వెంకన్న హుండీకి సమర్పిస్తున్నారు.

## తాడేపల్లిగూడెం తవుడు ఫ్యాక్టరీలో

# భారీ అగ్నిప్రమాదం

### ఒక వ్యక్తి గల్లంతు.. ఐదుగురికి తీవ్ర గాయాలు



ఫ్యాక్టరీలో సంభవించిన అగ్ని ప్రమాదం

**తాడేపల్లిగూడెం,డిసెంబరు21,ప్రభాతవార్త:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం శివారు పెంటపాడు మండలం ప్రత్తిపాడు పరిధిలోని ఫుడ్స్ ఫ్యాట్స్ అండ్ ఫెర్టిలైజర్స్ (ఎఫ్.ఎఫ్.ఎఫ్.) ఫ్యాక్టరీలో బుధవారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. వంట నూనెల తయారీకి ఉపయోగించే రసాయనంతో కూడిన ప్లాంట్‌లో ఈ ప్రమాదం జరిగింది. సాయంత్రం మూడుగంటల సమయంలో ఒక్కసారిగా ప్లాంట్‌లో భారీ పేలుడు సంభవించింది. అగ్నికీలలు ఎగసిపడ్డాయి. కర్మాగారంలో ఉత్పత్తి జరుగుతుండగా ప్రమాదం సంభవించడం, పేలుడుకు గురైన ప్లాంట్ రహదారిని ఆనుకుని ఉండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. పేలుడు సంభవించిన సమయంలో ఆరుగురు షిఫ్టు కార్మికులు, ముగ్గురు జనరల్ షిఫ్టు కార్మికులు కలిపి మొత్తం తొమ్మిది మంది కార్మికులు అక్కడ పని చేస్తున్నట్లు చెబుతున్నారు. వీరిలో ముగ్గురు సురక్షితంగా బయటపడగా, ఐదుగురు గాయపడ్డారు. మరొకరి ఆచూకీ తెలియరావడం లేదు. గాయపడిన ఐదుగురిని చికిత్స నిమిత్తం తాడేపల్లిగూడెంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని మెరుగైన చికిత్స నిమిత్తం రాజమండ్రి తరలించారు.

పెంటపాడు మండలం అలంపురం గ్రామానికి చెందిన ప్రసాద్, తాడేపల్లిగూడెం పాతూరుకు చెందిన చరణ్‌ను మెరుగైన చికిత్స నిమిత్తం రాజమండ్రికి తరలించారు. తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి గ్రామానికి చెందిన గుడిగంటల మల్లికార్జున్ అనే కార్మికుడి ఆచూకీ తెలియడంలేదు. ప్రమాద సమాచారం అందగానే తాడేపల్లిగూడెం అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్‌తో వచ్చి మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించారు. జిల్లా ఎస్పి రవిప్రకాష్, భీమవరం ఆర్డీఓ దాసి రాజు లు ప్రమాద స్థలాన్ని సందర్శించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, వైఎస్సార్సీ యువనాయకుడు కొట్టు విశాల్‌లు ప్రమాద స్థలాన్ని సందర్శించి ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాడేపల్లిగూడెంలో తవుడుఫ్యాక్టరీగా పిలువ బడే ఫుడ్స్ ఫ్యాట్స్ అండ్ ఫెర్టిలైజర్స్ (ట్రిపుల్ ఎఫ్) ఫ్యాక్టరీ అనేక దశాబ్దాలుగా ఇక్కడ నడుస్తోంది. తాడేపల్లిగూడెం పరిసర ప్రాంతాలకు చెందిన వందలాది మందికి ఉపాధి కల్పిస్తోంది. అయితే గతంలో ఎన్నడూ ఇంత భారీ ప్రమాదం సంభవించలేదని చెబుతున్నారు. ప్లాంట్‌లో సిలెం డర్ పేలడంతో మంటలు చెలరేగి ఉండవచ్చని భావిస్తున్నారు.



## చేనేత కార్మికుల జీవన ప్రమాణాలు పెంచడమే

# ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు

**మంగళగిరి, డిసెంబరు 21, ప్రభాతవార్త :** చేనేత కార్మికుల జీవన ప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాలన సాగుతుందని మాజీమంత్రి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు పేర్కొన్నారు. పట్టణంలోని మార్కెండేయ పద్మశాలియ కళ్యాణమండపంలో సమగ్ర చేనేత క్లస్టర్ అభివృద్ధి పథకంలో భాగంగా బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన చేనేత కార్మికులకు మగ్గాలు మరియు మగ్గాల ఉపకరణాల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా శాసన మండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు పాల్గొని ప్రసంగించారు.మగ్గంలేని చేనేత కార్మికుడు ఉండకూడదనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చేనేత కార్మికులను గుర్తించి వారికి మగ్గాలు అందించి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 50ఏండ్లు పూర్తయిన చేనేత కార్మికులకు పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం కింద ప్రతి ఏడాది రూ.24వేల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు.చేనేతను అభివృద్ధి పరచి వాటిని లాభాలబాట పట్టించేందుకు జిల్లాలో ఏర్పాటుచేసిన ఎనిమిది క్లస్టర్లను మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.సమగ్ర చేనేత క్లస్టర్ అభివృద్ధి పథకం,జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం కింద 129 వ్యక్తిగత వర్క్ షెడ్ల నిర్మాణాలు రూ.1.10కోట్లతో పనులు జరుగుతున్నట్లు తెలిపారు.మంగళగిరి పరిధిలోని 55మంది చేనేత కార్మికులకు రూ.10.15లక్షల విలువ కల్గిన ఫ్రేమ్ లూమ్స్, డోబీస్, షటిల్స్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ చేనేత కార్మికుల్లో సొంత మగ్గం లేని వారు ఉండకూడదని ప్రభుత్వం మగ్గాలు, ఉపకరణాలను అందిస్తున్నారని తెలిపారు.జిల్లాలో మంగళగిరి చేనేతకు రాష్ట్రంలోనే కాకుండా దేశం యావత్తు మంచి గుర్తింపు ఉందని తెలిపారు. సమావేశం అనంతరం 55మంది చేనేత కార్మికులకు రూ.10.15లక్షల విలువ గల మగ్గాలు, ఉపకరణాలను కలెక్టర్,ఎమ్మెల్సీ అందజేశారు. అలాగే చేనేత పెన్షన్ పొందేందుకు అర్హత కలిగిన 15మందికి పెన్షన్ సర్టిఫికేట్లను అందచేశారు. సమావేశంలో జిల్లా చేనేత,జౌళి శాఖ సహాయ సంచాలకులు వనజ,మంగళగిరి తహసీల్దార్ రామ్‌ప్రసాద్,వీవర్స్ సెంటర్ సూపరింటెండెంట్ ఢిల్లీ బాబు,చేనేత కార్మికులు,లబ్దిదారులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లు

## పరిశీలించిన కలెక్టర్, ఎస్పి



సుండిపెంట హెలిప్యాడ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పి, అధికారులు

**శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబరు 21,ప్రభాతవార్త:** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను ఈ నెల 26 తేదిన భారతరాష్ట్రపతి ద్రౌపతి ముర్ము నంద్యాల జిల్లా శ్రీశైలక్షేత్రంను సందర్శించనున్న నేపథ్యంలో బుధవారంనాడు నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామన్ ఐ.ఎ.ఎస్, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఐ.పి.ఎస్.జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి సంయుక్తంగా క్షేత్రాస్థాయిలో పర్యటించారు.ముందుగా సుండిపెంట నందు గల హెలిప్యాడ్ గ్రౌండును, ప్రాజెక్టు ఆసుపత్రి,అటవిశాఖ బయోడైవర్శిటి ల్యాబ్‌ను సందర్శించారు.అక్కడి ఏర్పాట్లను అధికారులతో మాట్లాడి పనులను వేగవంత పరచాలని ఆదేశించారు.తదుపరి శ్రీశైలంకు చేరుకోని శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకోని ఆలయంలోని ఏర్పాట్లపై శ్రీశైల దేవస్థానం ఈఓ ఎస్.లవన్నతో వివారాలు అడిగితెలుసుకున్నారు. తదుపరి నంది సర్కిల్‌లోని ఏపి టూరిజం ఫెసిలిటేషన్ సెంటర్‌ను పరిశీలించి కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రసాదం స్కీం క్రింద ఏర్పాటు చేయబడిన పనులను అక్కడ నుండి రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రారంభం చేయనున్న నేపథ్యంలో ప్రారంభ కార్యక్రమాలను ఏపిటూరిజంశాఖ అదికారులను అడిగి తెలుసుకొని తగిన సూచనలు చేసారు. అక్కడి నుండి శివాజి గోపురంకు చేరుకోని అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు.అదే విధంగా దేవస్థానం వైద్యశాలకు చేరుకోని అక్కడి స్థితిగతులను,ఏర్పాట్లను అడిగితెలుసుకున్నారు. తదుపరి దేవస్థానం సిసి కంట్రోల్ రూం సమావేశ భవనం నందు జిల్లా అయాశాఖల అదికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ నేపథ్యాంలోనే జిల్లా సర్వోన్నతాదికారి మనజీర్ జీలానీ సామన్ మాట్లడుతూ పోలీస్, రెవిన్యూ, ఆరోగ్యశాఖ, దేవస్థానం,విద్యుత్‌శాఖ, అగ్నిమాపకశాఖ, పంచాయితీరాజ్‌శాఖ, ఏపి టూరిజం, తదితరశాఖలతో సమన్వయం చెసుకుంటూ ఏర్పాట్లను ఏప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు.ఏర్పాట్లపై ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రతి ఒక్కరు పనిచేయాలని తెలిపారు. అయాశాఖల వారిగా అప్పగించిన పనులను వీలైనంత త్వరగా ముగించాలని చెప్పారు. విధుల పట్ల ఎక్కడ కూడా అలసత్వం చేయకుండా అందరు కలసికట్టుగా పనిచెసి భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పర్యటనను విజయవంతం చేయాలని అదికారులను కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం ఈఓ లవన్న, దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి,నంద్యాల జిల్లా ఆర్‌డిఓ,డిఆర్ఓ,ఆత్మకూరు డిఎస్పి శృతి,ఏపి టూరిజంశాఖ అదికారి ఈశ్వరయ్య, శ్రీశైలం మండల తహాశీల్దార్ రాజేంద్రసింగ్,శ్రీశైలం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ దివాకర్‌రెడ్డి, జిల్లా యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న సేవలో సత్యాత్మతీర్థస్వామి



**తిరుమల, డిసెంబరు 21 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని బుధవారం ఉదయం ఉత్తరాధి మఠం మఠాధిపతి సత్యాత్మతీర్థ శ్రీపదాంగళవరు శిష్యులతో కలసి దర్శించుకున్నారు.

ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన స్వామికి టిటిడి ఆలయ డిప్యూటీ ఇఓ ఎం. రమేష్ బాబు, అర్చకులు స్వాగతం పలికారు.

ఆలయంలో ధ్వజస్తంభం మొక్కిన స్వామి మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. వేదపండితులు వేదా శీర్వచనం చేశారు. స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

# శ్రీకాళహస్తిలో తాంత్రికుడు దారుణ హత్య



హత్యకు గురైన చంద్రాచ్చారి (ఫైల్)

**శ్రీకాళహస్తి,డిసెంబరు 21 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి సమీపంలోని శ్రీకాళహస్తి పిచ్చాటూరుమార్గంలోని ఉపాధ్యాయ నగర్‌లో తాంత్రిక పూజలు, వశీకరణ, సంతానానికి తాయత్తులు వేస్తూ జీవనం గడుపుతున్న చంద్రగిరి.చంద్రాచ్చారి (56)బుధవారం పట్టపగలే దారుణ హత్యకు గురయ్యాడు. సంఘటన జరిగిన వెంటనే పోలీసులు 100, అంబులెన్స్ 108కు ఫోన్ రావటంతో సంఘటనా స్థలానికి 2 టౌన్ పోలీసు స్టేషన్‌కు చెందిన సిఐ భాస్కర్ నాయక్ చేరుకొని డాగ్‌స్క్వాడ్‌ను రప్పించారు. డాగ్ స్క్వాడ్ గుర్తించిన మేరకు ఓ అనుమానాస్పద వ్యక్తిని అదుపులో తీసుకున్నారు. విచారణ జరుపుతున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. బతుకు జీవనం కోసం చంద్రాచ్చారి ఓ వృత్తిని ఎంపిక చేసుకున్నారు. చంద్రాచ్చారికి భార్య నిర్మల(45), కుమార్తెలీలావతి, కుమారుడు రుద్రలు ఉన్నారు.భార్య నిర్మల కుమార్తె లీలావతి రాజీవ్ నగర్‌లో నివాసముంటున్నారు. రుద్ర కైలాసగిరిలో నివాసముంటున్నారు. అయితే బతుకు జీవనానికి చంద్రాచ్చారి ఉపాధ్యాయ నగర్‌లోని ఓ ప్లాట్‌లో రేకుల షెడ్డు ఏర్పాటు చేసుకొని తాంత్రిక పూజలు జరిపే వారు.

**సంతానం కోసం నాయుడుపేట వాసులతో గొడవ:** తాంత్రిక పూజలు చేసే చంద్రాచ్చారి శ్రీకాళహస్తికి సమీపంలోని నాయుడుపేట పాపిరెడ్డి పల్లి గ్రామంలో నివాసముంటున్న వ్యక్తికి మూడేళ్ళ క్రితం సంతానం కల్గిస్తామని ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ నేపథ్యంలో మూడేళ్లుగా సంతానం కల్గలేదు. ఈ నేపథ్యంలో ఇద్దరుమధ్య గొడవలు జరుగుతున్నట్లు సమాచారం వారి నుంచి భారీ ఎత్తున సొమ్ములు తీసుకున్నట్లు సమాచారం. దాంతో పోలీసులు ఈ నేపథ్యంలో విచారణ జరుపుతున్నారు. అయితే ఇక్కడ మరో కథనం కూడా వినబడుతుంది. ప్రస్తుతం హత్యకు గురైన చంద్రాచ్చారి ఇక్కడ విచ్చల విడి ప్రభుత్వ భూముల వ్యాపారం సాగిస్తున్న విఆర్‌ఓకు బినామి అని రాజీవ్‌నగర్ పరిసరాల్లో ఏ ప్రభుత్వ భూమి అమ్మకాల లావాదేవిలు జరగాలన్నా చంద్రాచ్చారి మధ్యవర్తిగా వ్యవహారించే వారని కూడా తెలిసింది.

**డాగ్ స్క్వాడ్ రాక:** శ్రీకాళహస్తి ఉపాధ్యాయ నగర్‌లో జరిగిన తాంత్రికుని హత్యకు సంబంధించి సమాచారం అందిన వెంటనే టూటౌన్ సిఐ భాస్కర్ నాయక్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. డాగ్‌స్క్వాడ్‌ను రప్పించారు.పోలీసుల శునకం హత్యా సంఘటన స్థలం నుంచి శ్రీకాళహస్తి పిచ్చాటూరు మార్గంలోని ఓ ప్రైవేటు పాఠశాల వద్ద ఆగింది. అక్కడ ఓ గుర్తుతెలియని వ్యక్తి వద్ద ఆగింది. ఆతన్ని పోలీసులు అదుపు తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.ఈ సంఘటనకు సంబంధించి టూటౌన్ సిఐ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ సంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసామని,నిందితుల కోసం విచారణ జరుపుతున్నామని మృతదేహాన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు.

# ప్రజా సంక్షేమవారధి జగన్మోహన్ రెడ్డి

## ఎఎన్‌యు విసి ఆచార్య పట్టేటి రాజశేఖర్




**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి వారధిగా ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి నిలుస్తారని ఎఎన్‌యు వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు. సామాజిక న్యాయం, సమ్మిళిత వృద్ధికి సరైన నిర్వచనంను జగన్ చూపారన్నారు. పాలనలో, సంక్షేమంలో, అభివృద్ధిలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉన్నారన్నారు. బుధవారం సిఎం జగన్ పుట్టినరోజును పురస్కరించుకుని ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వీసి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మార్క్స్, మహాత్మా జ్యోతి రావు పూలే, డా॥బి.ఆర్.అంబేద్కర్‌లు కలలుగన్న బడుగుల సంక్షేమం, ఇంగ్లీష్ విద్య, ప్రజాస్వామ్యంలో సామాజిక న్యాయాలను జగన్మోహన్ రెడ్డి పాటిస్తున్నారని పోల్చారు. సమాజసంక్షేమం కోసం సామాజిక పరివర్తన దిశగా అడుగులు వేస్తున్న వారిలో జగన్ ముందువరుసలో ఉంటారన్నారు. పాలనలో ప్రత్యేక వ్యూహం ఆయన సొంతం అని గుర్తుచేశారు. రాష్ట్రం అభివృద్ధి కేవలం ఏ ఒక్క రంగానిదో, ఏ ఒక్క వర్గానిదో కాదని అన్ని రంగాలు, అన్ని వర్గాలు వృద్ధి సాధించినప్పుడే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని నమ్మి ఆదిశగా పాలనను అందిస్తున్నారని కొని యాడారు. ముఖ్యంగా నిజమైన అభివృద్ధి విద్య ద్వారా సాధ్యమనినమ్మి ఆ బాటలో అనేక సంస్క రణలు తీసుకువచ్చారన్నారు. ఈక్రమంలో వచ్చిన ఒడిదుడుకులను అధిగమించిన జగన్ తన మార్కు పాలనను అందిస్తున్నారని పేర్కొన్నారు. ఇంగ్లీష్ మీడియం విద్యను ప్రవేశపెట్టి తదనుగుణంగా విద్యార్థులను గ్లోబల్ స్టూడెంట్స్‌గా తీర్చిదిద్దే ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు. ఎంతో ఉదాత్త హృదయం గల ముఖ్యమంత్రిగా జగన్ నిలుస్తున్నారని ఆయన సహకారంతో ఆచార్య నాగార్జున యూనివర్సిటీని అత్యున్నత విలువలు గల విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చేసేందుకు నిరం తరం కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం వైఎస్ఆర్ విద్యార్థి సంఘం ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను అందరికి పంచి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ప్రిన్సిపాల్స్, అధికారులు, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY**
**Lenin Center, Governerpet, Vijayawada-520002 (A.P.)**

**E PROCUREMENT TENDER NOTICE**
**TENDER CUM- REVERSE AUCTIONING OR REVERSE TENDERING**

NIT No. 05/2022/ MAU61-USI0HB(OTH)/69/2022-HB Dt. 21.12.2022

**Name of Work:** "Providing Technical Services for the Interim Government Complex, AP Secretariat, Velagapudi for 24 Months - Tender- cum- Reverse Auctioning or Reverse Tendering."- **ECV- Rs.1,07,13,740/-**

The bid can be downloaded on AP e-procurement portal from **22.12.2022 to 05.01.2023 up to 14.00 Hrs.** Due date for submission of Bid **05.01.2023 up to 15.00 Hrs,** Technical bid opening **05.01.2023 @16.00 Hrs.** For further details please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**

Sd/- Commissioner, APCRDA, Vijayawada

గొప్పవానిగా ఉండడం గొప్ప విషయమే కానీ మనిషిగా ఉండడం మరింత గొప్ప విషయం.

-విల్ రోగర్స్

# పెరుగుతున్న హింసాప్రవృత్తి!

చదువుసంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులురావాలి. సభ్యతా సంస్కారం మరింత పెరగాలి. సాంకేతికంగా అభివృద్ధిచెంది ఆధునిక పరిజ్ఞానం, విజ్ఞానం ఆర్జించే కొద్దీ మంచి ఏదో, చెడు ఏదో గ్రహించే విచక్షణాజ్ఞానం పెరగాలి. కానీ దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. ఇటీవల జరిగిన, జరుగుతున్న సంఘటనలు ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రధానంగా మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలు, సభ్యసమాజం తల వంచుకునేలా చేస్తున్నాయి. పట్టపగలు కూడా హత్యలు చేయడానికి వెనుకాడడం లేదు. మొన్న హైదరాబాద్‌లో ఒక కార్పొరేట్ ఆఫీసులో దూరిన దుండగులు ఒక యువకున్ని కత్తులతో దారుణంగా పొడిచిపారిపోయారు. రక్తపు మడుగులో ఉన్న ఆ యువకున్ని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మృతిచెందాడు. అలాగే ఆ మరుసటిరోజు వనస్థలీపురంలో ఏదో చిన్నకారణంగా ఒక వ్యక్తిని మాటు వేసి హత్యచేశారు. మొన్న మంచిర్యాలలో వ్యక్తిగత కారణాలతో ఏకంగా ఆరుగురిని సజీవదహనం చేశారు. మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం వెంకటాపురం గ్రామపంచాయతీపరిధిలోని గుడిపల్లిలో ఈ దారుణ సంఘటన చోటుచేసుకుంది. మృతుల్లో నాలుగేళ్ల బాలిక, పదమూడు నెలల శిశువు కూడా ఉంది. గుర్తుపట్టలేని విధంగా మాంసం ముద్దలుగా మారిపోయారు. మంటలు తమను చుట్టుముట్టేలోపు ఇంట్లోని వారంతా బయటపడేందుకు సింహద్వారం వైపు పరుగులు తీసినా బయటి నుంచి తలుపులు బిగించి ఉండడంతో అగ్నికీలలో చిక్కుకుపోయారు. పోలీసులు ఈ దారుణానికి కారణమైన వారిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు. ఇదేకాదు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా కూడా ఇలాంటి దారుణాలు జరుగుతూనే ఉన్నాయి. ఏమిటిది? ఈ దారుణాలను నిరోధించలేమా? ఇవి నిరాటంకంగా జరగాల్సిందేనా? ఇంకెంతమంది బలికావాలి? తదితర ప్రశ్నలకు జవాబులేకుండాపోతుంది. మనుషుల ప్రాణాలకు విలువ లేకుండాపోతున్నది. మానవత్వం కనుమరుగై రాక్షసత్వంతో ప్రవర్తిస్తూ గడ్డిపరకలను పొలం నుంచి పీకివేసినట్లుగా అత్యంత కిరాతకంగా మట్టుపెడుతున్నారు. చివరకు చిన్న చిన్న కారణాలు కూడా హత్యలకు దారితీస్తున్నాయి. మరొకపక్క కన్నుకు కన్ను, కాలుకుకాలు అనే ఆటవీకన్యాయాన్ని అమలు చేసేందుకు ఏమాత్రం వెనుకాడడం లేదు. ఈ నేరాలు పెరగడానికి కారణం, కారకులను అన్వేషిస్తే ముందుగా తప్పుపట్టాల్సింది, నిందించాల్సింది అధికారయంత్రాంగాన్నే. నేరప్రవృత్తి పెరుగుతున్న మాట వాస్తవమే కావచ్చు. క్షణికావేశాలకు మద్యం, మాదకద్రవ్యాలు తోడవుతున్న మాట కాదనలేని నిజం. మాదకద్రవ్యాలను నియంత్రించడంలో అధికారయంత్రాంగం విఫలమవుతున్నది. ఈ మద్యం విషయంలో పాలకులే పెంచిపోషిస్తున్నారు. మద్యం ఆదాయమే మహాప్రసాదంగా భావించి, ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రభుత్వమే తాగండి ప్రభుత్వ ఆదాయానికి తోడ్పడండన్నట్లుగా వ్యవహరిస్తున్నది. మొన్న హైదరాబాద్‌లో యువతిని కిడ్నాప్ చేసిన సంఘటనలో కూడా మద్యంమత్తు కీలకపాత్ర పోషించిందని పోలీసు వర్గాలు అంగీకరిస్తున్నాయి. దాదాపు ముప్పై, నలభైమంది యువకులను ఒకదగ్గర చేర్చి వారిని మద్యం మత్తులో ముంచి ఈ కిడ్నాప్‌కు ఉసిగొల్పినట్లు నిందితులు కూడా పోలీసు దర్యాప్తులో చెబుతున్నారు. ఇక ఆ విషయాలు అలా వదిలిపెడితే చట్టాల్లో ఉన్న లోపాలు కూడా నేరస్తుల్లో చట్టంపట్ల భయం, భక్తి సన్నగిల్లేలా చేస్తున్నాయి. దీనికితోడు దర్యాప్తుల్లో పోలీసులు అంతగా సఫలీకృతం కాలేకపోతున్నారు. తిరుగులేని సాక్ష్యాలు సేకరించి రుజువులతో న్యాయస్థానాల ముందు నేరస్తులను నిలబెట్టి శిక్షలు వేయించలేకపోతున్నారు. ఫలితంగా అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. ఇటీవల కొంతమేరకు ఈ శిక్షల శాతం పెరిగినా ప్రధాన కేసుల్లో సఫలం కాలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇందుకు కారణాలు ఎన్నో ఉన్నాయి. విచారణలో జరుగుతున్న జాప్యం ఒక కారణంకాగా అవినీతి, ఆశ్రితపక్షపాతం వీటన్నింటిని మించి రాజకీయజోక్యం కూడా ఇంకోకారణంగా చెప్పొచ్చు. గతంలో దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన విజయవాడలో జరిగిన ఆయేషా కేసునే తీసుకుందాం. హాస్టల్‌లోనే మానభంగం చేసి హత్యచేశారు. అప్పుడు అది పోలీసుశాఖకు సవాల్‌గా పరిణమించింది. దీంట్లో పెద్దల హస్తం ఉందని కూడా ఆరోపణలు వచ్చాయి. ఈ కేసులో నిందితుడైన వ్యక్తిని నిర్దోషిగా కోర్టు ప్రకటించింది. దీంట్లో అసలు దోషి ఎవరో ఇప్పటికీ వెలుగుచూడలేదంటే ఏమనుకోవాలి? మళ్లీ న్యాయస్థానం జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. కేంద్ర దర్యాప్తు సంస్థ పరిధిలోకి వెళ్లింది. ఇలా ఎందరో రక్తాన్ని పంచిపెంచిన బిడ్డలు అర్థరహిత ఉన్మాదానికి బలైతే ఆ తల్లుల గర్భశోకాన్ని తీర్చేదెవరు? ఏమిచ్చి తీర్చగలరు? ఇలా ఎన్నో కుటుంబాలు మనోవేదనకు గురవుతున్నాయో చెప్పలేం. పోలీసుల దృష్టికిరాని, వెలుగుచూడని కేసులు ఎన్నో ఉన్నాయి. ఇది ఆందోళనకరమైన పరిణామం. చిన్నచిన్న కారణాలతో హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదంటే పరిస్థితి ఎంతవరకు వచ్చిందో ఊహించుకోవచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా శాంతిభద్రతలు కాపాడే విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన తరుణమిది. పోలీసులంటే నేరగాళ్లకు సింహస్వప్నంలా ఉండాలి. చట్టం నుంచి తప్పించుకోలేని ఏళ్లతరబడి జైళ్లల్లో మగ్గాలనే భయం ఉండాలి. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. ఆర్థిక, రాజకీయ బలం ఉంటే ఎలాంటి నేరాన్ని అయినా తప్పించుకోగలమనే నమ్మకం పెరిగిపోతున్నది. ఇది సమాజానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదు.

మాట్లాడటం సగటు మనిషి పని అయితే, పరిశీలించడం మేధావి కార్యం.



బెంజమిన్ డిజ్రాయిల్

మనిషి ఘనత పడిపోకపోవడంలో గాక, పతనమైన ప్రతిసారి మరల లేవడంలో ఉన్నది.



ఆలివర్ గోల్డ్‌స్మిత్

## ప్రజావాక్కు



### సమన్యాయం వర్తించాలి

ఇటీవల ఇప్పటంగ్రామ రైతులు న్యాయస్థానానికి తప్పు సమాచారం ఇచ్చిన అంశంలో వారికి భారీ జరిమానా విధించారు. ఇందులో తప్పు పట్టవలసింది లేదు. అయితే బాధ్యతగల అధికారులే న్యాయస్థానానికి తప్పుడు సమాచారం ఇవ్వడం, న్యాయ స్థానం తీర్పులను అమలు చేయకపోవడం, మరల బాధితులే కోర్టును ఆశ్రయిస్తున్న కేసులు లెక్కకు మించి వస్తున్నాయి. అలాగే పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి తప్పుడు సెక్షన్లతో పదేపదే కేసులు నమోదు చేసి వేధింపులకు గురి చేయడం, అలాగే వేధింపులకు గురైన వారు న్యాయ స్థానాలను ఆశ్రయిస్తున్నారు. ఈ విధమైన తప్పుడు కేసులతో ఎంతో విలువైన కోర్టుల సమయం, ప్రజాధనంవృధా అవుతుంది. ఇలాంటి సందర్భాల్లోకూడా న్యాయస్థానం భారీజరిమానావిధించి చట్టం ముందుఅందరూ సమానమే అనేభావన కలిగించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### అనైతిక చర్య

రాష్ట్రంలో కొన్ని నగరపాలక సంస్థలు స్మశానాల్లో శవం దహనానికి మూడు నుండి ఐదు వేలదాకా పేద, గొప్ప అన్న బేధం లేకుండా అధికారికంగా వసూలు చేస్తున్నారు. ఇటువంటి నిర్ణయంపై సర్వత్రా ఆందోళన వ్యక్తంఅవుతున్నా పాలకులు వెనుకడుగు వేయకపోవడంఆందోళనకరం. పట్టణ, స్థానిక సంస్థలు తమ సామాజిక బాధ్యతలో భాగంగా కొన్ని సేవలు ఉచితంగా అందించాల్సి ఉంది. స్మశాన సేవలు ఈ ఉచిత కోవలోకే చెందుతాయి. ప్రజల నుండి భారీగా వసూలు చేసే పన్నులను ఈ ఉచిత సేవలకు వినియోగించాల్సి ఉంది. అయితే కొవిడ్ ప్రాంతంలో కొన్ని స్థానిక సంస్థలు శవ దహన సంస్కారాలకు వెయ్యి నుండి పదిహేను వందల వరకు వసూలు చేయడం ప్రారంభించాయి. అదిక్రమక్రమంగా పెరిగిఇప్పుడు అయిదువేలకు చేరింది. అప్పుల ఊబి నుండి తప్పించుకోవడం కోసం ఇటువంటి అనైతిక విధానాలు అవలంబించడం శోచనీయం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### మత్తులో యువత

గంజాయి మత్తు యువత జీవితాలను నాశనం చేస్తుంది. మొదటఫ్యాషన్‌గా ప్రారంభించి చివరికి బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం గంజాయి లభ్యత విపరీతంగా పెరిగింది. దీంతో గంజాయి తాగే యువత సమూహాలుగా ఏర్పడిసామాన్యులపైదాడులకుతెగబడుతున్నారు. గంజాయినిరోధక ప్రత్యేక పోలీసు ఫోర్స్‌ని ఏర్పాటు చేసి ఉక్కుపాదం మోపాలి.

-సాలీన రామారావు, శ్రీకాకుళంజిల్లా

### అవినీతిపరుల అరాచకాలు

ఏ రంగంలో చూసినా ఆ నలుగురే కన్పిస్తారు. ఆ నలుగురే చక్రం తిప్పుతుంటారు. ఎందుకంటే అందులోని లాభనష్టాలు వారికి బాగా తెలుసు కాబట్టి. వీరు పదవిని వదులుకోవడానికి ఎంతమాత్రం ఇష్టపడరు. కొందరికి పదవి పిచ్చి అయితే, మరి కొందరికి డబ్బుపిచ్చి. సమాజంలో వారుచెప్పేదే వేదం. వారి మాటే శాశ్వతం. మేము నీతిమంతులం, మేము ఈ పదవిని వీడితే అవినీతిపరుల చేరతిలోకి పోతుంది' అని నీతులు చెబుతారు. వీరికి వత్తాసుపలికేవారు కళ్లున్నకబోదులు. నిస్వార్థంగా, నిజాయితీగా పనిచేసేవారు గొప్పలుచెప్పుకోరని తెలుసుకోవాలి. తమ సొంత ప్రయోజనాల కోసం పదవిని అడ్డుపెట్టుకొని తమ పబ్బం గడుపుకునే వీరికి తగిన గుణపాఠం నేర్పాలి. నీతిమంతులం అని చెప్పుకొనే వీరే అసలు సిసలైన అవినీతిపరులు. అధికారం, ఐశ్వర్యం శాశ్వతం కాదు. మనచుట్టూ ఉన్నవారికి ప్రేమనుపంచడం, వారినుండి అభిమానాన్ని పొందడం ముఖ్యమని తెలుసుకోవాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### వారం వారం ఇసుకప్రకటనలెందుకు?

అందుబాటులో ఇసుక అంటూ రాష్ట్రప్రభుత్వం ప్రతి ఆదివారం పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడం విచిత్రంగా ఉంది. ప్రభుత్వం దగ్గర ముఖ్యమంత్రి పర్యటనల ఖర్చుకే డబ్బు లేదంటున్నారు. కాన్వాయి వాహనాలకు కిరాయిలు ఇవ్వడం లేదు. ఏదో చిట్‌ఫండ్ కంపెనీవారిలా వారంవారం ఇసుక లభ్యతపైకోట్ల రూపాయలు ప్రకటనలకు ఖర్చుపెట్టడం అవసరమా? ఇసుక ఏమైనా విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న బ్రహ్మపదార్థమా? ఉచితంగా లభ్యమయ్యే ఇసుకకు భారీగా ధర పెంచి, అందుబాటులోఇసుక అని ప్రకటనలు ఇవ్వడంపైనవ్వాలా? ఏడ్వాలా? పాలకుల తీరు నవ్విపోదురుగాక, నాకేటి సిగ్గు చందంగా ఉంది.

-జి.భారతీదేవి, ఏలూరు

### తెలంగాణలో పరిశోధనలు

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతిష్టాత్మకమైన వివిధ సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం. రాష్ట్రంలో ఉన్నవివిధ యూనివర్సిటీల నుండి పరిశోధనలు చేసిన పిహెచ్‌డి పట్టభద్రుల చేత క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించాలి. ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహన కలిగించాలి. పరిశోధకులకు గతంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఫెలోషిప్‌లను చాలా తగ్గించింది. కొన్నింటిని రద్దు చేసింది.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

# జమిలి ఎన్నికలతో లాభమా! నష్టమా?

దేశవ్యాప్తంగా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఆర్థికభారం కంటే జమిలి ఎన్నికలకు ఉన్న ఇబ్బందులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. జమిలి ఎన్నికలతో వచ్చే కష్టాలను చూస్తే ఆర్థిక భారం అంతా ఇబ్బందేమీ కాదు అన్నది స్పష్టంగా కనిపిస్తుంది. ఆయా రాష్ట్రాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు వాయిదా ప్రకారంగా నిర్వహిస్తున్న ఎన్నికల సంఘాలు ఒకేసారి దేశవ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించాలంటే దానికి ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటుందో గుర్తుంచుకోవాల్సిందే. జమిలి ఎన్నికలతో పూర్తిగా తుడుచుకు పోయే పరిస్థితి ఏర్పడుతుంది. అలాగే దేశంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలకు మరింత భంగపాటు తప్పదు. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి మరోసారి జమిలి ఎన్నికలపై విశ్లేషణ చేసుకుంటే బాగుంటుందేమో అని పలువురు రాజకీయ మేధావులు, రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు.

వెంకగారి భూమయ్య

కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో ఉన్నప్పుడు గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల ఎన్నికలు కూడా వాయిదా వేసి జమిలి ఎన్నికలకు వెళ్లాల్సి ఉండేది. గుజరాత్‌లో విజయం సాధించిన తర్వాత పార్లమెంట్‌లో మళ్లీ జమిలి ఎన్నికల వైపు వెళ్లాలని అనుకోవడంలో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వచ్చే 2023 సంవత్సరంలో పది రాష్ట్రాల ఎన్నికలు ఉండగా ఆర్థిక భారం తగ్గుతుందని రాజ్యసభలో లిఖితపూర్వకంగా సమాధానం కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు చెప్పడం వెనుక ఓ రాజకీయ కుట్ర దాగి ఉందని అనుకోవచ్చా? కేంద్రంలో బిజెపి సారథ్యంలో అధికారంలో ఉండి ఎన్డీయే సంకీర్ణ కూటమి ప్రభుత్వానికి జమిలి ఎన్నికల వైపు నడిపించే విధంగా దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలు నిర్వహించేలా ప్రోత్సహించినట్టే కనిపిస్తుంది. ప్రతిపక్షం ఉన్న పార్టీలకు, ప్రాంతీయ, జాతీయ పార్టీలకు తీవ్ర నష్టం చేకూర్చే విధంగా ఈ జమిలి ఎన్నికలు కనిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వానికి అంత ఆర్థిక భారమైనప్పుడు గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్‌తోపాటు ఆయా రాష్ట్రాల్లో ఉన్న ఉప ఎన్నికలను కూడా నిలిపివేస్తే ఆర్థికభారం తగ్గేదేమో మరి. 2023లో రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, త్రిపుర మేఘాయల, నాగాలాండ్, మిజోరం, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. ఇలా పది రాష్ట్రాల ఎన్నికలను ముందు పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికలు అనడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. అంటే పది రాష్ట్రాల ఎన్నికలను నిలిపివేస్తున్నారా? జమిలి ఎన్నిక అంటూనే రెండోసారి అధికారం చేపట్టిన కేంద్ర ప్రభుత్వం కేంద్రంలో ప్రతిపక్షాలు లేకుండా చేసేందుకే మరో కుట్ర కొనసాగిస్తుందని తేటతెల్లమైనట్లేనా? మరోవైపు దక్షిణాదిలో, మరో రాష్ట్రంలో అధికారం ఇచ్చినందుకే తెలంగాణలో అడుగుపెట్టాలని కాషాయ పార్టీ భావిస్తుంది. కేంద్ర ప్రభుత్వం సిబిఐ, ఈడీల పేరుతో ప్రతిపక్షాలను పీడిస్తూ, వేధిస్తూ ఆయా రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీలను కనుమరుగు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందేమోనని ప్రతిపక్షాలకు అనుమానాలు వ్యక్తపరుస్తున్నాయి. 1968, 1969లో రాష్ట్ర ప్రభుత్వాలు గడువు కంటే ముందే ఎన్నికలకు వెళ్లాల్సిరావడం వల్ల జమిలి ఎన్నికలకు బ్రేక్ పడిందని



చెప్పడం, లా కమిషన్, న్యాయకమిషన్ కూడా తన 170వ నివేదికలో ఇదే విషయాన్ని పేర్కొందని కేంద్ర న్యాయమంత్రి కిరణ్ గుర్తు చేసిన విషయం తెలిసిందే. పాలనలో స్థిరత్వం కోసం లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏక కాలంలో ఎన్నికలు జరపాలని కేంద్ర ప్రభుత్వం ఇటు లా కమిషన్ పేర్కొనడం సూపర్. పరిపాలన కోసం చేసే ప్రయత్నం మంచిదే అయినప్పటికీ జమిలి ఎన్నికలు జరిగినప్పుడు సరైన మెజార్టీ వచ్చి రాకపోయినప్పటికీ మళ్లీ మధ్యంతర ఎన్నికలకు వెళ్లాల్సిందే కదా? లోక్‌సభ ఎన్నికలకు ఒకేసారి వెళ్లినప్పటికీ ఆయా రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు జమిలి ఎన్నికలకు వెళ్లడం అసాధ్యమే. కొత్తగా జాతీయ పార్టీలు ఏర్పాటు చేసుకున్న సమయంలో జమిలి ఎన్నికల పేరు ఎత్తడం ఆయా జాతీయ పార్టీలుగా ఎదుగుతున్న కొన్ని పార్టీల పరిస్థితి, ప్రాంతీయ పార్టీల పరిస్థితులు తలకిందులు అయిందని చెప్పుకోవచ్చు. అయితే ఈ జమిలి ఎన్నికల వల్ల నష్టపోయేది ప్రాంతీయ పార్టీలే అని ఖరాకండిగా చెప్పవచ్చు. రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత కాషాయ పార్టీ దూకుడు మీద ఉన్న కోణంలోనే జాతీయస్థాయిలో ఒకేసారి లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ జమిలి ఎన్నికలు పెట్టి మరోసారి ఆయా రాష్ట్రాలలో సత్తా చటాలని, కేంద్రంలో అధికారం చేజిక్కించుకోవాలనే ఆలోచనతో మోడీ ప్రభుత్వం ఉందనేది స్పష్టంగా కనిపిస్తుంది. ఈ పరిస్థితుల్లో జాతీయ పార్టీలు, రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్ష పార్టీల నాయకులు అడ్డుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడాల్సిందే. మేధావులు రాజకీయ విశ్లేషకులు ఆలోచన ఎలా ఉందనేది చూస్తే 29 రాష్ట్రాల్లో జమిలి ఎన్నికలు జరిగితే హంగ్ ఏర్పడితే మళ్లీ ఎన్నికలు నిర్వహించరా? అని ప్రశ్నిస్తారేమో. దేశవ్యాప్తంగా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఆర్థికభారం కంటే జమిలి ఎన్నికలకు ఉన్న ఇబ్బందులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. జమిలి ఎన్నికలతో వచ్చే కష్టాలను చూస్తే ఆర్థిక భారం అంతా ఇబ్బందేమీ కాదు అన్నది స్పష్టంగా కనిపిస్తుంది. ఆయా రాష్ట్రాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు వాయిదా ప్రకారంగా నిర్వహిస్తున్న ఎన్నికల సంఘాలు ఒకేసారి దేశవ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించాలంటే దానికి ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటుందో గుర్తుంచుకోవాల్సిందే. జమిలి ఎన్నికలతో పూర్తిగా తుడుచుకు పోయే పరిస్థితి ఏర్పడుతుంది. అలాగే దేశంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలకు మరింత భంగపాటు తప్పదు. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి మరోసారి జమిలి ఎన్నికలపై విశ్లేషణ చేసుకుంటే బాగుంటుందేమో అని పలువురు రాజకీయ మేధావులు, రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు. జమిలి ఎన్నికలవైపు కేంద్ర ప్రభుత్వం మొగ్గుచూపుతుందా? పది రాష్ట్రాల ఎన్నికలను 2023లో నిర్వహిస్తుందా అనేది వేచి చూడాల్సిందే. ●

# వామపక్షాలు విలీనమైతేనే భవిష్యత్తు

తిరుమలశెట్టి సాంబశివరావు

మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంస్కరణల పిమ్మట నష్టాలొచ్చే ప్రభుత్వరంగ సంస్థలతో మొదలు పెట్టి ఇప్పుడు లాభాలార్జించే సంస్థలనూ, ప్రభుత్వ భూములు, గనుల వంటి ప్రకృతి సంపదని చౌకగా ఆశ్రిత పెట్టుబడిదార్లకి కట్టబెట్టుతున్నాయి. ఫలితంగా ఆర్థిక అక్రమాలు, అసమానతలు తీవ్రంగా పెరిగి అక్రమ కుబేరులే గాక కుచేలుర సంఖ్య కూడా బాగా పెరుగుతోంది. మరోవైపు నిత్యావసర సరుకుల ధరలు, జీవన వ్యయం పెరిగిపోతూ సామాన్య ప్రజలు అల్లాడుతున్నారు. నేడు లాటిన్ అమెరికా దేశాల్లోనేగాక అభివృద్ధి చెందిన ఫ్రాన్స్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో కూడా వామపక్షాలు బలపడుతుంటే అత్యధిక పేదల జనాభాగల మనదేశంలో పేదల కోసం పోరాడే ఆ పార్టీలు బలహీనపడడం విచిత్రం విచారకరం. అందుకు కారణాలు, పార్టీలో ఏర్పడిన చీలికలేగాక, దేశంలో పెరుగుతున్న విలాస సంస్కృతి. ఎన్నికలవేళ వామపక్షాలు వేర్వేరు పార్టీలతో పొత్తులు పెట్టుకొని కొద్దిస్థానాల్లో మాత్రమే విడివిడిగా పోటీచేస్తుంటే అధికారంలోకి వచ్చే పార్టీకాదని ప్రజలు పట్టించుకోవడం లేదు. ఆ పార్టీల అభిమానులు, అభ్యుదయవాదులెందరో ఇతర పార్టీలకి ఓట్లు వేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో అన్ని రాజకీయపార్టీల్లో నేతల మధ్య ఎన్నో అభిప్రాయబేధాలు ఉంటాయి. వాటిని అంతర్గతంగా పరిష్కరించుకుంటారు. అలానే అధికార కాంక్షలేని వామపక్ష నేతలు తక్షణమే బేషరతుగా భారతీయ కమ్యూనిస్టు పార్టీ అనే స్వదేశీపేరుతో ఏకమైతే పార్టీ సంఖ్యాబలం, పోరాట బలం కూడా ఆ క్షణమే రెట్టింపు అవుతుంది. ఆ పిమ్మట అభిప్రాయ భేదాలను, విధానాలు, పార్టీ పదవుల వంటి సమస్యలను అంతర్గత చర్చలతో ఓటింగులోను పరిష్కరించుకోవచ్చు. ఆ పిమ్మట క్రమంగా ఇతర పార్టీల్లోకి వెళ్లినవారు, తటస్థులు కూడా పార్టీలో చేరే అవకాశం




ఉంటుంది. వామపక్షాలు సంఘటితంగా ఉండే ఉద్యోగ, మైనార్టీ వర్గాలకు అధిక ప్రాధాన్యతనిస్తాయి గాని బాధ్యతలు, సామాజిక న్యాయం గురించి కూడా ఆలోచించరనే అపవాదు ఉన్నది. కనుక మొదట పేదల, పేద నిరుద్యోగుల, రైతుల పక్షాన గట్టిగా పోరాడాలి. నేడు మన ప్రభుత్వాలు నిధుల కొరతపేరుతో పదవీ విరమణ వయస్సు పెంచుతూ అసంఘటిత రంగంలోని లక్షలాది మంది పేద యువత పొట్ట కొడుతున్నాయి. కనుక గతంలో వలె 58 సంవత్సరాల రిటైర్మెంట్ కోసం ఉద్యమిస్తే వారి బతుకులు బాగుపడతాయి. వారిది జీవన్మరణ సమస్య. పౌరులుగా వారికీ జీవించే హక్కు ఉంది. ఇక పాతిక ముప్పై ఏళ్లు ఉద్యోగం చేసి జీవితంలో స్థిరపడి రిటైర్మెంట్ కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులెందరో ఉన్నారు. కొద్దిమంది ఉద్యోగులెవరైనా ఆర్థిక ఇబ్బందులుండి పొడిగింపు కోరితే ప్రభుత్వం అంగీకరించవచ్చు. ఉభయ తారకమైన ఈ నిర్ణయం అందరికీ ఆమోదయోగ్యమే. ఇక ఉమ్మడి పౌరస్మృతి, ట్రిపుల్ తలాక్ వంటి విషయాల్లో మహిళలకు సమన్యాయమని, హిజాబ్ విషయంలో దేశభక్తి నినాదంతో, పౌరులంతా ఒక్కటే అంటూ పరిశ్రమల్లో చిన్నాపెద్దా అనే తేడా లేకుండా అందరికీ ఒకే యూనిఫాం ఉన్న విధంగా విద్యాసంస్థల్లో కూడా ఉండాలని లౌక్యంగా బిజెపి అత్యధిక శాతం హిందువులను ఆకర్షిస్తుంటే ఆ విషయంలో బిజెపిని మైనార్టీలంతా గుడ్డిగా వ్యతిరేకించడం లేదని, గత ఎన్నికలు కూడా తెలుపుతున్నాయి. వామపక్షాలు లౌకికవాదమే కాదు లౌక్యంగా కూడా వ్యవహరించాలి. ఇక తమకి అధికారం ఇస్తే కేరళలో వలె విద్య, వైద్యం, చౌకగా అందించడం, మద్యపానం నిషేధిస్తామంటే మహిళలను బాగా ఆకట్టుకుంటుంది. చివరిగా మావోయిస్టులు కూడా పునరాలోచన చేయాలి. సాయుధ పోరాటాల్లో మరణించేది సమాజ శ్రేయస్సు కోరే విప్లవ కారులు, ప్రజల రక్షణ కోసం నియమితులైన సామాన్య పోలీసులేగాని అసాంఘిక శక్తులు కాదు. కనుక వారు కూడా జనస్రవంతిలోకి వచ్చి వామపక్షాలతో కలిస్తే, ప్రజలను చైతన్యపరుస్తూ వారి మద్దతుతో ప్రజాప్రతినిధులై పేద ప్రజలకు సేవచేసే అవకాశం కూడా పొందవచ్చు. ●

# సమాజాభివృద్ధికి గణితమూ సాధనమే



తండ సదానందం

సమాజంలో ఏ స్థాయికి చెందిన వ్యక్తికైనా, ఏ వృత్తికైనా, ఉద్యోగానికైనా, గణితజ్ఞానం అవసరం. ప్రతిరోజు పనికి వెళ్లే శ్రమజీవికి రావాల్సిన కూలీ లెక్కించడం నుండి, దేశ బడ్జెట్ తయారు చేసే ఆర్థిక మంత్రి వరకు గణిత ప్రయోజనం ఎంతో ఉంటుంది. మనిషి నిద్ర లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు ప్రతిక్షణం గణితాన్ని ఏదో ఒక సందర్భంలో ఉపయోగిస్తాం. గణితం మానవ జీవితంలో అవినాభావ సంబంధాన్ని కలిగి ఉంటుంది. మానవజాతి పుట్టినప్పటి నుండి మనిషి అభివృద్ధి చెందుతూ ఉంటే మానవ నాగరికత అభివృద్ధి జరుగుతుంది. తద్వారా గణితం కూడా అభివృద్ధిచెందుతూ ఉంది. గణితం మానవ నిర్మితం. అందుకే మానవ నాగరికతకు గణితం అద్దంలాంటింది అని అంటారు. గణితం ఆధునిక నాగరికతకు ప్రముఖ కేంద్రంగా మారి శాస్త్రసాంకేతిక రంగాల అభివృద్ధికి విశేష కృషి చేస్తోంది. శాస్త్రజ్ఞులు, ఇంజినీర్లు శాస్త్ర సాంకేతిక అంశాలను గణిత పునాదులపైనే నిర్మిస్తారు. అందుకే గణితం సకల శాస్త్రాలకు రాణీ, సేవకురాలుగా పిలుస్తారు. మానవజీవితానికి ఒక క్రమపద్ధతి అవసరం. అటువంటి లక్షణాన్ని గణిత అధ్యయనం ద్వారా పొందుతాం. ప్రతి వ్యక్తి తన ఆదాయ వ్యయాలను బేరీజు వేయడానికి, ప్రణాళిక తయారు చేసుకొని దాని ప్రకారం నడుచుకుంటేనే ఆ వ్యక్తి పురోగతిని అందుకునే అవకాశం ఉంటుంది. అలాగే దేశ అభివృద్ధికి ప్రణాళికలు అవసరం. ఆ ప్రణాళిక తయారు చేయాలంటే గణిత జ్ఞానం అవసరం. కనుక దేశాభివృద్ధి ప్రజల గణితజ్ఞానంపైనే ఆధారపడి ఉంటుంది అనేది అక్షరసత్యం. అందుకే నెపోలియన్ 'దేశాభివృద్ధి సాధించగల గణితం మరువరానిది అన్నారు'. మనిషి శిశువుగా ఈ ప్రపంచంలో అడుగుపెట్టింది మొదలు చనిపోయే వరకు ప్రతిక్షణం, ప్రతి సంఘటనలో ఏదో ఒకవిధంగా గణితాన్ని వాడతారు. అందుకే ఒక దశలో గణితం లేని జీవితాన్ని ఊహించుకోలేం. అసలు గణితం లేకుండా ఒక్కక్షణంకూడా ముందుకు అడుగువేయలేమంటే అతిశయోక్తికాదు. గణితం అంతగా మానవ జీవితంలో పెనవేసుకుపోయింది. మనిషి నిద్ర లేచింది మొదలు రాత్రినిద్రపోయే వరకు ప్రతిసందర్భంలో గణితం ఉపయోగం ఉంటుంది. ఉదయం నిద్ర లేస్తూనే టైం ఎంతఅయిందని చూస్తాం. ఏరోజు ఏం పనిచేయాలి? ఏ పనికి ఎంత సమయం కేటాయించాలి? ఆరోజు సమయాన్ని ఏ అంశాలపై ఎలా కేటాయించాలో అనేది కాలమానంపై ఆధారపడి ఉంటుంది. గృహిణి వంట చేయడానికి ముందు ఏ వస్తువు ఎంత పరిమాణం ఉపయోగించాలనేది కుటుంబ సభ్యుల సంఖ్యకు అనుగుణంగా తయారు చేయడంలో గణిత జ్ఞానాన్ని ఉపయోగిస్తారు. వివిధ వృత్తులు నిర్వహించే వడ్రంగి, శిల్ప, కుమ్మరి, కమ్మరి, కంసాలి భవనాలు కట్టే మేస్త్రీ తాము చేసే పనులలో గణిత భావనలు ఉపయోగించడం జరుగుతుంది. వివిధ వ్యాపారాలు చేసే వారు ప్రతిరోజూ పెట్టుబడి, లాభాలను లెక్కించుకుంటారు. విద్యార్థులు వారు చదవడానికి కాలనిర్ణయ పట్టిక తయారు చేసుకోవడానికి వారు ఆడే ఆటలు అన్ని గణితపరమైన ప్రక్రియల పైనే ఆధారపడి ఉంటాయి. ఇలా నిత్యజీవితంలో వ్యక్తులందరూ సాధారణ కార్యకలాపాలలోనే కాకుండా వారి వారి వృత్తులలో కూడా గణితాన్ని ఉపయోగిస్తారు. గణిత శాస్త్ర అభివృద్ధిలో భారతీయ గణిత శాస్త్రవేత్తల కృషి అమోఘం. ప్రాచీన గణిత శాస్త్రజ్ఞులు అయిన ఆర్యభట్ట, భాస్కరాచార్య, బ్రహ్మగుప్త, వరాహమిహి




రుడు లాంటి వారు ఎన్నో కీలక భావనలను అభివృద్ధిపరిచారు. కొంతకాలం గణిత అభివృద్ధిలో చలనం లేకుండా స్తబ్దంగా ఉన్నది. 20వ శతాబ్దంలో భారతీయ గణిత పతాకాన్ని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్. మహా మేధావులు కూడా సాధించలేని సమస్యలను సులభంగా ఎలాంటి పుస్తకాల సాయం లేకుండా సాధించి ప్రపంచ దృష్టిని తనవైపు తిప్పుకున్న భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్. ఈ అపార గణిత మేధావి పుట్టినరోజైన డిసెంబరు 22న జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నాం. రామానుజన్ 125వ జయంతి సందర్భంగా మద్రాస్ విశ్వవిద్యాలయంలో 26 ఫిబ్రవరి 2012న మాజీ ప్రధామంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రతియేటా డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవం నిర్వహించాలని ప్రకటించారు. అలాగే 2012నవ సంవత్సరాన్ని జాతీయ గణిత సంవత్సరంగా కూడా ప్రకటించారు. రామానుజన్ 1887 డిసెంబర్ 22న తమిళనాడులోని ఈరోడ్ అనే గ్రామంలో ఒక పెద్ద వైష్ణవ కుటుంబంలో శ్రీనివాస అయ్యంగార్, కోమలమ్మల్ దంపతులకు జన్మించారు. ఇతను బాల్యం నుండే గణితం అంటే అభిరుచిని కనబరుస్తూ తన ఉపాధ్యాయులను ఆశ్చర్యచకితులను చేసేవారు. రామానుజన్ గణితం అంటేనే ఆసక్తి. మిగిలిన పాఠ్యవిషయాల పట్ల అశ్రద్ధ చేయడం వల్ల ఇంటర్మీడియేట్ పరీక్ష ఉత్తీర్ణుడు కాలేదు. కానీ గణితం పట్ల ఆయనకు గల పరిశోధన శక్తి అమోఘం. మద్రాస్ పోర్ట్‌ట్రస్ట్‌లో గుమాస్తాగా పనిచేశారు. అయినప్పటికీ గణితంలో అభిరుచి తగ్గలేదు. ఇండియన్ మ్యాథమెటికల్ సొసైటీ పత్రిలో అనేకమైన వ్యాసాలు ప్రచురితమయ్యాయి. వాటిలో బెర్నౌలీ సంఖ్య లక్షణాలు అనేవ్యాసం చాలా కొనియాడదగినది. అటు తర్వాత మద్రాసు విశ్వవిద్యాలయం తన గణిత పరిశోధనలకు అవకాశం ఇచ్చి నెలకు 75 రూపాయల ఉపకార వేతనం మంజూరు చేసింది. ఆయన కనుగొన్న 120 పరిశోధన ఫలితాలను 1913లో కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలోని ప్రొఫెసర్ గాడ్ ప్రెహెరాల్డ్ హార్డీకి పంపించగా ఆయన రామానుజన్‌ను ఇంగ్లాండ్‌కు ఆహ్వానించారు. అక్కడ గణిత పరిశోధనలు గావించి ప్రపంచ పత్రికలలో అతని వ్యాసాలు ప్రచురించబడి పిన్న వయసులోనే ప్రపంచ ప్రఖ్యాతి గడించారు. ఇతని పరిశోధనలన్నీ సంఖ్య వాదానికి చెందినవి. పాఠశాల ప్రాయంలో ఒక ఉపాధ్యాయుడు ఏ సంఖ్య అయినా అదే సంఖ్యతో భాగిస్తే ఒకటి వస్తుందని సార్వత్రికరించగా రామానుజన్ లేచి ఆ ఉపాధ్యాయున్నీ సున్నాని సున్నాతో భాగిస్తే ఒకటి వస్తుందా అని ప్రశ్నించాడు. పన్నెండేళ్ల వయసుకే అసాధారణ బాలునిగా గుర్తింపు పొందిన రామానుజన్ ఆయిలర్ సూత్రాలు త్రికోణమితికి సంబంధించినవి స్వయంగా సాధించారు. మ్యాజిక్ స్క్వేర్స్ థియరీ ఆఫ్ నెంబర్స్, చివరి దశలోరాసిన మాక్-టీటా ఫంక్షన్స్ చాలా ప్రసిద్ధమైనవి. ఫెటో ఆఫ్ ది రాయల్ సొసైటీ, ఫెలో ఆఫ్ ది ట్రినిటీ కాలేజ్ గౌరవం పొందిన మొదటి భారతీయుడుగా రామానుజన్ చరిత్ర సాధించాడు. నిరంతర శ్రమ, సరిపడని శీతోష్ణస్థితి, ఆహారపు అలవాట్లు రామానుజన్ మేధస్సును చెదరగొట్టకపోయినా శరీరాన్ని క్షయవ్యాధికి గురి చేశాయి. ఇంగ్లాండులో ఉన్నంతకాలం క్షయ వ్యాధి తీవ్రం అయ్యే సరికి 1919మార్చిలో ఇండియా తిరిగివచ్చాడు. అభిమానుల ఎన్ని విధాలుగా వైద్యం వసతి కల్పించినచో ప్రయోజనం లేకపోయింది. అతను 1920 ఏప్రిల్ 26న మరణించారు. అతని జీవిత కాలం 32 సంవత్సరాల నాలుగు నెలల నాలుగు రోజులు మాత్రమే. రామానుజన్ జీవితం ఓ మహానది లాంటిది అంటారు. ఎలాగైతే నది ప్రవహించిన అంతమేర పరిసరాలన్నీ సస్యశ్యామలం ఎలా చేస్తుందో అలాగే రామానుజన్ వేసిన ప్రతి అడుగు గణితశాస్త్రాన్ని ప్రకాశవంతం చేసింది. ఇటువంటి మహనీయుని గురించి నిరంతరం స్మరించుకుని స్ఫూర్తిగా తీసుకొని గణిత అభివృద్ధికి కృషిచేయాల్సిన అవసరం ఉన్నది. ప్రభుత్వాలు గణిత అభివృద్ధికి పాటుపడాలి. ప్రాథమిక విద్యలో ప్రతి పాఠశాలకు ఒక గణిత ఉపాధ్యాయుడు అవసరం. విద్యార్థులలో చతుర్విధ ప్రక్రియలు, టేబుల్స్ బాగా నేర్పించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాథమిక విద్య గణితంలో ఎక్కువగా సమస్య సాధన కాకుండా కథలు, సన్నివేశాలతో కూడినవిగా ఉండటం వల్ల కథలుగా గుర్తుపెట్టుకోవడం జరుగుతుందే తప్పగణిత అభివృద్ధికి అనుకూలంగా లేవు. గణిత పరిశోధనలకు పాఠశాల స్థాయి నుండి విశ్వవిద్యాలయ స్థాయివరకు విద్యార్థుల లో ఆసక్తి పెంపొందించేందుకు అధిక నిధులు కేటాయించి ప్రోత్సహించాలి. పాఠశాల స్థాయి నుంచి కళాశాల స్థాయి వరకు గణిత క్లబ్లు ఏర్పాటు చేయాలి. అప్పుడే గణిత అభివృద్ధికి దోహదపడుతుంది. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రపంచ వారసత్వ ప్రదేశాల్లోకి ప్రధాని జన్మస్థలం వాద్ నగర్




**గాంధీ నగర్, డిసెంబరు 21:** ప్రధాని నరేంద్ర మోడీ జన్మస్థలం గుజరాత్‌లోని వాద్ నగర్ ఇప్పుడు యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల జాబితాలోకి చేరిపోయింది. ఈ విషయాన్ని ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఎఎస్ఐ) ప్రకటించింది. వాద్ నగర్‌తో పాటు, మొతెరాలోని సూర్య దేవాలయం, త్రిపురలోని ఉనకోటి (రాతి శిల్పాలు) కూడా ప్రపంచ వారసత్వ ప్రదేశాల గుర్తింపు పొందినట్లు తెలిపింది. యునెస్కో ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నుంచి వచ్చే నామినేషన్లను అన్ని రకాలుగా పరిశీలించిన మీదట తగిన అర్హతలు ఉన్న వాటికి జాబితాలో చోటు కల్పిస్తుంటుంది. సాంస్కృతిక, చారిత్రకంగా తగిన అర్హతలు ఉంటేనే పరిగణనలోకి తీసుకుంటుంది. భారత్‌లోని మరిన్ని స్మారక చిహ్నాలు, ప్రదేశాలను ప్రపంచ వారసత్వ సంపద జాబితా కోసం గుర్తించడంలో ఎఎస్ఐ కృషిని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి అభినందించారు. తాజాగా చేర్చిన వాటితో కలిపి ప్రపంచ వారసత్వ కట్టడాలు, ప్రదేఆల జాబితాలో భారత్ నుంచి చేరిన వాటి సంఖ్య 52కు పెరిగింది. వాద్ నగర్ పట్టణానికి ఘన చరిత్ర ఉందని, క్రీస్తు పూర్వం 8వ శతాబ్దం చివరి వరకు అది విస్తరించి ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పట్టణంలో ఇప్పటికీ పెద్ద సంఖ్యలో చారిత్రక భవనాలు ఉన్నట్లు చెప్పారు.

# సరిహద్దు చొరబాట్లపై చర్చ చేపట్టాల్సిందే




**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** భారత్‌చైనా సరిహద్దుల్లో తలెత్తుతున్న ఉద్రిక్తతలపై వెంటనే చరల్చలుజరపాలని ప్రతిపక్ష సభ్యులు పార్లమెంటు కాంప్లెక్స్ ఆవరణలో నిరసన ప్రదర్శన

## పార్లమెంటు కాంప్లెక్స్‌లో విపక్షాల నిరసన ప్రదర్శన

నిర్వహించారు. చైనా చొరబాట్లు, ఉద్రిక్తతలపై వెంటనే చర్చను చేపట్టాలని డిమాండ్‌చేసారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిరసనప్రదర్శన చేపట్టారు. కాంగ్రెస్ నేత సోనియా గాంధీ, అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఇతర పార్టీల నాయకులు పాల్గొన్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు అధిర్‌రంజన్‌చౌదరి కూడా ఈ నిరసనలో పాల్గొని నినాదాలుచేసారు. 12 ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపిలు ఈ ప్రదర్శన నిర్వహించారు. సిపిఐ, సిపిఎం, ఆర్జేడి, జెడియు, శివసేన, డిఎంకె, ఎన్‌సిపిలు కూడా నిరసనల్లో పాల్గొని వెంటనే చర్చనుచేపట్టాలని డిమాండ్‌చేస్తూ నినాదాలు చేసారు. చైనా చేపట్టిన చొరబాట్లపై ప్రభుత్వమే జవాబుదారి అని పార్లమెంటులో సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని నాయకులు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోడీ తన మౌనం వీడాలని పట్టుబట్టారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభంనుంచి కూడా ప్రతిపక్షాలు ఇండోచైనా సరిహద్దు ఘర్షణలు, ఉద్రిక్తతలపై చర్చలకు డిమాండ్‌చేస్తూ వస్తున్నాయి. కొన్ని ప్రతిపక్ష పార్టీల ఎంపిలయితే వాయిదా నోటీసులు కూడా ఉభయసభల్లో అందచేసారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్‌సెక్టార్‌లో ఈనెల 9వతేదీ భారత్ చైనా దేశా లసైనికులమధ్య ఘర్షణ చోటుచేసుకుంది. వాస్తవాధీనరేఖనుంచి చైనా సైనికులు చొరబడేందుకు యత్నించడంతో భారత్ సైనికులు ధీటుగా తిప్పికొట్టారు. కొందరికి ఈ ఘర్షణలో స్వల్ప గాయాలయ్యాయి.

# ఉద్దేశపూర్వక ఎగవేత బకాయిలు రూ.92,750 కోట్లు

## టాప్ 50 మందిలో మెహుల్‌చోక్సీ అగ్రస్థానం



**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** దేశంలో బ్యాంకు రుణాలు ఉద్దేశ్యపూర్వకంగా ఎగవేసిన మొదటి 50 మందినుంచి 92,750 కోట్లరూపాయలు వసూలుచేయాల్సి ఉంది. వీరిలో మెహుల్‌చోక్సీ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో నిరర్ధక ఆస్తులు మూడులక్షలకోట్లు తగ్గినట్లు కేంద్రం వెల్లడించింది. ఒకదశలో బ్యాంకుల్లో 8.9 లక్షలకోట్లు బకాయిలు పెరిగాయన్నది తెలిసిందే. కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి భగవత్ కరద్ మాట్లాడుతూ మెహుల్‌చోక్సీ అధీనంలోని గీతాంజలి జెమ్స్ కంపెనీతరపున చోక్సీ 7848 కోట్లు బకాయిపడినట్లు వెల్లడించారు. ఆయన తర్వాత అతిపెద్ద బకాయిలుపడినవారిలో ఎరా ఇన్‌ఫ్రా 5879 కోట్లరూపాయలు బకాయిపడింది. రీగో ఆగ్రో 4803 కోట్లు ఉద్దేశ్యపూర్వకంగా ఎగవేతదారుల్లో ఉన్నట్లు తెలుస్తోంది. రిజర్వ్‌బ్యాంకు రూపొందించిన జాబితాను కేంద్ర మంత్రి పార్లమెంటులో చదివి వినిపించారు. ఆర్థిక పరిభాషలో రుణాలు తీసుకున్న వ్యక్తి లేదా సంస్థలు ఉద్దేశ్యపూర్వకంగా వాటిని చెల్లించకుండా ఉండటమే ఉద్దేశ్యపూర్వక ఎగవేతగా భావిస్తారు. వీరికి ఇక బ్యాంకులు, ఇతర ఆర్థికసంస్థలనుంచి ఎలాంటి రుణాలు లభించే అవకాశం ఉండదు. కాంకాస్ట్ స్టీల్ అండ్‌పవర్ 4596 కోట్లు, ఎబిజి షిప్‌యార్డు 3708 కోట్లు, ఫ్రాస్ట్ ఇంటర్నేషనల్ 3311 కోట్లు, విన్‌సమ్ డైమండ్స్ అండ్ జ్యూయెలరీ 2931 కోట్లు, రోటోమాక్ గ్లోబల్ 2893 కోట్లు, కోస్టల్‌రపాజెక్ట్స్ 2311 కోట్లు, జూమ్ డెవలపర్స్ 2147 కోట్లు ఎగవేసినట్లు జాబితాలో వెల్లడించారు. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఉద్దేశ్యపూర్వక ఎగవేతలయితేనేమి నిరర్ధక ఆస్తులు అయితేనేమి మూడు లక్షలకోట్లు తగ్గాయి. ఒకదశలో 8.9 లక్షలకోట్లకు సైతం పెరిగినట్లుమంత్రి వివరించారు. ఆర్‌బిఐ చేపట్టిన స్థిరాస్థి ప్రమాణాల సమీక్షతో బ్యాంకుల్లో నిరర్థక ఆస్తులు గణనీయంగా తగ్గి 5.41 లక్షలకోట్లకు వచ్చాయి. అలాగే బ్యాంకులు ఇప్పటివరకూ 10.1 లక్షలకోట్ల రుణాలను రద్దుచేసినట్లు తెలిపారు. ప్రభుత్వరంగ బ్యాంకు భారతీయ స్టేట్‌బ్యాంకు ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉంది. రెండులక్షలకోట్ల రద్దుచేసింది. పంజాబ్‌నేషనల్ బ్యాంకు 67,214 కోట్లవరకూ ఉన్నాయి. ప్రైవేటు బ్యాంకుల్లో ఐసిసిఐ బ్యాంకు 50,514 కోట్లు హెచ్‌డిఎఫ్‌సి 34,782 కోట్లరూపాయలమేర రద్దుచేసినట్లు తేలింది. అయితే బకాయిదారులపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని రుణాల రికవరీ యంత్రాంగం ఇప్పటికే అమలులో ఉందన్నారు. సిబిఐ మూడు ఎఫ్ఐఆర్‌లు దాఖలుచేసిందని మెహుల్‌చోక్సీ అధీనంలోని సంస్థలపై ఈ కేసులు కొనసాగుతున్నట్లు తేలింది. పంజాబ్‌నేషనల్ బ్యాంకు డిజిఎం ఫిర్యాదుపై ఈ కేసులునమోదయ్యాయి. చోక్సీ బ్యాంకును 6746 కోట్లు మోసంచేసినట్లు తేలింది. మూడో ఎఫ్ఐఆర్‌లో చోక్సీ ఇతరులు కలిసి ఉద్దేశ్యపూర్వకంగా మూడు బ్యాంకుల కూటమికి 375.71 కోట్లు ఎగవేసారని దీనివల్ల బ్యాంకులకు నష్టం వాటిల్లిందని ఫిర్యాదు అందింది. ఎఫ్ఐఆర్‌లో అనియత్‌శివరామన్ నాయర్ డైరెక్టర్ మెస్సర్స్ జిఐఎల్, ధనేశ్ వజ్రల్ సేథ్ గిల్ డైరెక్టర్, మరికొందరు పేర్లు తెలియనిప్రభుత్వ సిబ్బంది, మరికొందరు గుర్తుతెలీని వ్యక్తులపై ఈ ఎఫ్ఐఆర్‌లు నమోదుచేసినట్లు కేంద్ర మంత్రి లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

# చైనా శ్మశానాల్లో శవాల గుట్టలు

## మరణాలు లెక్కించే నిబంధనలు మార్చిన చైనా

**చైనా, డిసెంబరు 21:** చైనాలో కరోనా వైరస్ మళ్లీ పంజా విసురుతోంది. జీరో కోవిడ్ నిబంధన ఎత్తివేశాక వేల సంఖ్యలో కరోనా కేసులు నమోదవుతున్నాయి. ఆసుపత్రులన్నీ రోగులతో నిండిపోయాయి. వచ్చే మూడు నెలల్లో చైనాలో 60శాతం



మందికిపైగా కరోనా బారిన పడతారని అమెరికా అంటు వ్యాధుల నిపుణుడు ఎరిక్ ఫిగెల్ అంచనా వేశారు. అదే సమయంలో కరోనా వల్ల చైనాలో పెద్ద సంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయని వార్తలు వస్తున్నాయి. ప్రధాన నగరాల్లోని శ్మశానవాటికలకు రోజుకు వందలాది మృతదేహాలు వస్తున్నాయని పలు వార్తా సంస్థలు పేర్కొంటున్నాయి. అయితే చైనా దేశం మాత్రం మరణాలను దాచే ప్రయత్నం చేస్తోంది. వైరస్ కారణంగా మరణాలను నమోదు చేయడానికి ఉపయోగించే ప్రమాణాలను మార్చిన తర్వాత ఈ నెల 20న కరోనా వల్ల ఒక్క వ్యక్తి కూడా మరణించలేదని చైనా బుధవారం వెల్లడించింది. చైనా ప్రభుత్వం ప్రకారం వైరస్ వల్ల కలిగే శ్వాసకోశ వైఫల్యంతో నేరుగా మరణించే వారిని మాత్రమే కరోనా మరణ గణాంకాల కింద లెక్కిస్తారు. అంటే వైరస్ ఇతర ప్రభావాల కారణంగా సంభవించే చాలా మరణాలు ఇకపై కరోనా లెక్కల్లోకి రాబోవు. ప్రస్తుతం అనేక దేశాల్లో వైరస్ ఒక కారకంగా లేదా సహకారిగా ఉన్న ఏదైనా మరణాన్ని కొవిడ్ మరణంగా పరిగణించాలని మార్గదర్శకాలు ఉన్నాయి. ఆకీన చైనా మాత్రం మార్గదర్శకాలు మార్చి కరోనా మరణాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తోంది. కరోనా వల్ల బీజింగ్‌లో సోమవారం ఐదుగురు చనిపోయినట్లు వెల్లడించగా, మార్గనిర్దేశకాలు మార్చిన తర్వాత మంగళవారం ఒక్కరు కూడా మరణించలేదని తెలిపింది. అయితే ఓవరాల్‌గా వైరస్ వల్ల ఇప్పటి వరకు 5,241 మరణాలు సంభవించినట్లు ఆ దేశ జాతీయ ఆరోగ్య కమిషన్ ప్రకటించింది. మరోవైపు దేశంలో తాజాగా 3,101 కొత్త కేసులు నమోదయ్యాయి. దాంతో ప్రస్తుతం కేసుల సంఖ్య 3,86,276కి చేరుకుంది.



# భద్రతా మండలిలో సంస్కరణలు రావాల్సిందే

## సమితి శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్

**న్యూయార్క్, డిసెంబరు 21:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిని ప్రక్షాళన చేయనిపక్షంలో ఇతర సంస్థలు ఓవర్‌టేక్‌చేసే ప్రమాదం ఉందని, భద్రతా మండలిని తమ గుప్పెట్లోకి ఇతర సంస్థలు తీసుకునే ముప్పు ఉందని సమితి భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ వెల్లడించారు. సంక్లిష్టమైన సంస్కరణలు చేయాల్సిన అవసరం ఉందని చెపుతూ అంతర్జాతీయ వ్యవహారాల్లో ఇతర దేశాలు అంటే జి20 కూటమి లాంటి దేశాలు మరింత కీలక పాత్రపోషించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. ఉగ్రవాదం అరికట్టడంతోపాటు అంతర్జాతీయ వ్యవస్థను పూర్తిగా సంస్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. డిసెంబరునెలలో భద్రతా మండలికి భారత్ అధ్యక్షత వహిస్తోంది. అయితే ఐక్యరాజ్యసమితి సంస్కరణలు అనేవి పూర్తిగా అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియ అని సమితిలో ఇదే కష్టమైన సంస్కరణల పర్వమని ఆమె అన్నారు. సమితి భద్రతా మండలిలోని ఐదుగురు శాశ్వత సభ్యులను ఒకేవేదికపైకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. అలాగే శాశ్వత సభ్యులు ఎవ్వరూ కూడా వీటోచేయకుండా చూడాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. భారత్, జపాన్, దక్షిణాఫ్రికా, బ్రెజిల్ వంటి దేశాలు తమను భద్రతా మండలిలో శాశ్వత సభ్యులుగా నియమించాలని ఎప్పటినుంచో డిమాండ్‌చేస్తున్నాయి. వీటో అధికారాలున్న దేశాల వైఖరివల్లనే శాశ్వతసభ్యుల సంఖ్యను పెంచాలన్న డిమాండ్ వస్తోంది. భద్రతా మండలిని వెంటనే ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని, శాశ్వతసభ్యుల సంఖ్యను కూడాపెంచాలని, ఇది వెంటనే చేపట్టకపోతే ఐక్యరాజ్యసమితి అప్రదిష్టపాలవుతుందని, జి20 లాంటి దేశాలు కీలకపాత్ర పోషించి సమితి సంస్కరణలను ముందుకు తీసుకెళ్లాలని ఆమె కోరారు. సమితిభద్రతా మండలిలో ఉన్న కొన్ని దేశాలు తాము తప్ప మరెవ్వరికీ వీటో అధికారాలు ఉండకూడదన్న లక్ష్యంతోపనిచేస్తున్నాయని, అందువల్ల వారికి భద్రతా మండలిని సంస్కరణలు చేయాలంటే ఇష్టం ఉండదని సంస్కరణలను వారు వ్యతిరేకిస్తారని ఆమె అన్నారు. అందువల్లనే భద్రతా మండలి సంస్కరణల ప్రక్రియ అనేది మరింత సమస్యాత్మకంగా మారుతున్నట్లు ఆమె చెప్పారు.

# 65.91 కోట్లకు పెరిగిన ప్రపంచ వైరస్ కేసులు

## 66.76 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, డిసెంబరు 21:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. చిన్నదేశాల్లో ఈ వైరస్ ఉధృతి మరింత కలవరపెడుతోంది. ప్రపంచవ్యాప్తంగా బుధవారం నాటికి 65.91 కోట్లమందికి కరోనాసోకి 66.76 లక్షలమంది చనిపోయారు. మరో 30,083 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 63.24 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.17 కోట్లమందికికరోనాసోకి 19.74 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 23.55 కోట్ల మందివరకూ రికవరీకాగా మరో 42.23 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.06 కోట్లమందికి వైరసక్ష్ సోకి 15.74 లక్షలమందిచనిపోయారు. మరో 9173 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.56 కోట్లకుపైగా నమోదుకాగా మరో 34.49 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 20.42 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.06 లక్షలమంది చనిపోయారు. మరో 9927 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.02 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.63 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.39 లక్షలమందిచనిపోయారు. మరో 10,192 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 11.04 లక్షల మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2.58 లక్షల మంది చనిపోయారు.

రికవరీలు 1.20 కోట్లకు పైగా నమోదుకాగా మరో 4.43 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.34 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 22,990 మంది చనిపోయారు. రికవరీలు 1.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5.59 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు.



# భారత్‌కు 30 ఎంక్యూ9 యుఎస్ రీపర్‌డ్రోన్స్

## నేటి రక్షణరంగ కొనుగోళ్ల మండలిలో నిర్ణయం

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** ఆల్‌ఖైదా చీఫ్‌గా పనిచేసిన అయ్‌మన్ అల్‌జవహరిని మట్టుబెట్టేందుకు వినియోగించిన మానవరహిత వైమానిక వాహికలను (యుఎవి)లను రక్షణరంగం కొనుగోలుచేసేందుకు నిర్ణయించింది. అమెరికాలో అత్యంత ప్రమాదకర వెంటాడి వేటాడే ఈ మానవరహిత వాహనాలను మిలిటరీకి చేర్చేందుకు రక్షణ మంత్రిత్వశాఖ నిర్ణయించింది. వీటిని ఎంక్యూ9 రీపర్‌డ్రోన్స్ అని పిలుస్తారు. ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన డ్రోన్లుగా వీటిని పరిగణిస్తున్నారు. ఆకస్మిక దాడులుచేయడంలో వీటికవే సాటిగా పనిచేస్తున్నాయి. ఈ డ్రోన్‌సాయంతోనే ఆల్‌ఖైదాచీఫ్ అయ్‌మన్ ఆల్‌జవహరిని అమెరికా మట్టుబెట్టిందని ప్రకటించింది. గురువారం జరిగే రక్షణరంగ కొనుగోళ్ల మండలి సమావేశం అజెండాలో వీటి కొనుగోలుప్రస్తావనను కూడా చేర్చారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఈ కమిటీకి ఛైర్మన్‌గా ఉంటారు. ఆయన సహాయ మంత్రులు, త్రివిధ దళాధిపతులు రక్షణశాఖ కార్యదర్శి ఇతర సీనియర్ అధికారులు ఈసమావేశంలో ఉంటారు. మానవరహిత డ్రోన్‌ను నిఘా, గస్తీ, ఆగంతకులను గుర్తించడం, వెంటాడి వేటాడే పనులకు వినియోగిస్తున్నారు. భూమినుంచి లేదా ఒక నౌకపైనుంచి కూడా ఈ డ్రోన్‌ను పర్యవేక్షించే సౌకర్యం ఉంది. ప్రభుత్వం తొలివిడతగా మొత్తం 30 ఎంక్యూ9 డ్రోన్‌లను కొనుగోలుచేసి త్రివిధ దళాలకు పది డ్రోన్లచొప్పున అందచేసేందుకు నిర్ణయించింది. విదేశీ మిలిటరీ సేల్స్ మార్గంలో అమెరికా ప్రభుత్వం విదేశీ ప్రభుత్వం డీల్స్ కింద భారత్‌కు వీటిని అందచేస్తుంది. జనరల్ ఆటమిక్స్ కంపెనీ వీటిని తయారుచేస్తోంది. భారత్‌లోని త్రివిధ దళాలకు ఇలాంటి డ్రోన్లు అవసరమని కూడా ఇప్పటికే నివేదిక ఇచ్చారు. మేకిన్‌ఇండియా కిందకు తీసుకురావడానికి అమెరికా కంపెనీ నిరాకరించింది. దీనితో నేరుగా అమెరికానుంచే కొనుగోలుచేయాల్సి వస్తోంది. అంతేకాకుండా ఈడ్రోన్లు అత్యంత వ్యయంతోకూడుకున్నవి. 2017లోనే భారత నౌకాదళం రెండు ఎంక్యూలను కొనుగోలుచేసింది. హిందూ మహాసముద్రంలో గస్తీకోసం వీటిని వినియోగిస్తున్నారు. వీటి పనితీరు అద్భుతంగా ఉండటంతో భారత నౌకాదళం వీటిని పెద్ద సంఖ్యలో కొనుగోలుకు ప్రతిపాదించింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 129, ఒకరు మృతి

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,76,330

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్21:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 129 కేసులు నమోదయ్యాయి. ఒకరు మృతి. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,76,330కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,42,242 మంది కోలుకోగా 3408మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,680కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,368కి చేరగా,79,87,824 మంది వరకు కోలుకున్నారు.1,48,412మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,27,735కి చేరింది.అందులో 67,54,759 మంది కోలుకున్నారు.71,540మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,709కి చేరింది.అందులో 40,30,130మంది కోలుకున్నారు. 40,307మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,322కి చేరింది.అందులో 35,56.226 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# మహిళలు యూనివర్సిటీల్లో చదవడంపై నిషేధం

## తాలిబన్ల మరో సంచలన నిర్ణయం




**కాబూల్, డిసెంబరు 21:** అఫ్గనిస్తాన్‌లోని తాలిబన్ల ప్రభుత్వంలో మహిళా లోకంపై అణచివేత నానాటికీ పెరుగుతోంది. అధికారాన్ని చేజిక్కించుకునే ముందు మహిళ హక్కుల కోసం పోరాడుతామని, ప్రజలకు స్వేచ్ఛాయుతమైన అరాచక పాలనతో దేశంలోని పౌరుల నుంచే కాకుండా ప్రపంచవ్యాప్తంగా తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. బాలికల స్వేచ్ఛను హరిస్తూ, వారిని ఇప్పటికే ఉన్నత విద్యకు దూరం చేశారు. అనేక ఉద్యోగాల్లో మహిళలపై ఆంక్షలు విధించారు. దేశ మహిళలు బహిరంగ ప్రదేశాల్లో హిజాబ్ ధరించాల్సిందేనని ఆదేశించారు. ఈ క్రమంలో తాజాగా తాలిబన్లు మరో సంచలన నిబంధన తీసుకొచ్చారు. దేశవ్యాప్తంగా మహిళలకు యూనివర్సిటీ విద్యను నిషేధిస్తూ తాలిబన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తాలిబన్ ఉన్నత విద్యామంత్రిత్వ శాక ఆదేశాలు జారీచేసింది. మహిళా విద్యార్థులు విశ్వవిద్యాలయాల్లో చదురుకోవడాన్ని నిషేధిస్తున్నట్లు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ యూనివర్సిటీలకు ఉన్నత విద్యాశాఖ మంత్రి నేడా మహ్మద్ నదీమ్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ ఆదేశాలు వెంటనే అమల్లోకి వస్తాయని తెలుపుతూ ఈ మేరకు ట్వీట్ చేశారు. న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశమై, తాలిబన్లు నిర్బంధించిన ఇద్దరు అమెరికన్లు విడుదల చేస్తున్నట్లు యుఎస్ విదేశాంగ శాఖ వెల్లడించిన అనంతరం ఈ ప్రకటన వెలువడింది. అయితే తాలిబన్ల నిర్ణయంపై అమెరికాతో పాటు ప్రపంచ దేశాలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నాయి. మహిళలను ఆంక్షలకు గురిచేస్తున్న తాలిబన్లను, ఆఫ్ఘనిస్థాన్‌లోని అందరి హక్కులను గౌరవించే వరకు అంతర్జాతీయ సమాజంలో చట్టబద్ధమైన సభ్యులుగా ఉండేందుకు ఆశించలేమని విదేశ్వాంగ కార్యదర్శి ఆంటోనీ బ్లింకెన్ ఒక ప్రకటనలో తెలిపారు.


# ట్విట్టర్ సిఇఒగా వైదొలగుతా: ఎలాన్ మస్క్

**న్యూయార్క్, డిసెంబరు 21:** ట్విట్టర్ సిఇఒ బాధ్యతల్ని నిర్వహించగలిగే సమర్థుడు దొరికిన వెంటనే తాను ఆ పదవి నుంచి వైదొలగుతానని ఎలాన్ మస్క్ బుధవారం ప్రకటించారు. అయితే ఈ ప్రకటనను ఆయన కాస్త వ్యగ్యంగా పోస్ట్ చేశారు.' ఈ బాధ్యతల్ని తీసుకునే తెలివితక్కువ వ్యక్తి దొరగ్గానే నేను సిఇఒగా రాజీనామా చేస్తాను. తర్వాత నేను సాఫ్ట్‌వేర్, సర్వర్‌ల బృందాలను చూసుకుంటాను' అని ట్వీట్ చేశారు. ఇటీవల నిర్వహించిన పోల్‌లో మెజారిటీ సభ్యులు ఆయన ఆ బాధ్యతల నుంచి తప్పుకోవాలన్న అభిప్రాయం వ్యక్తం చేసిన విషయం విదితమే. పోల్ ఫలితానికి కట్టుబడి ఉంటానన్న హామీ మేరకే తాజాగా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ట్విట్టర్ సిఇఒగా ఉండాలా? వద్దా అనే దానిపై నిర్వహించిన పోల్‌లో 57.5 శాతం మంది యూజర్లు మస్క్ వైదొలగాలని, 42.5 శాతం మంది మస్క్ కొనసాగాలని ఓటు వేశారు. దీంతో ఆయన నిజంగానే పక్కకు జరుగుతారా అనే అంశంపై సర్వత్రా చర్చ జరిగింది. తాజాగా ఆయన చేసిన ప్రకటనతో ఆ చర్చలన్నింటికీ తెరపడినట్లయింది. ప్రస్తుతం మస్క్ కొత్త సిఇఒ అన్వేషణను మొదలుపెట్టినట్లు సమాచారం. అక్టోబరులో ట్విట్టర్‌ను సొంతం చేసుకున్న మస్క్, ఆ తర్వాత తీసుకున్న నిర్ణయాలతో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ట్విట్టర్ సిఇఒగా కొనసాగాలా? లేక వైదొలగాలా? అంటూ యూజర్ల అభిప్రాయాన్ని కోరారు. మరోవైపు ట్విట్టర్‌లో విధానపరమైన మార్పులకు సంబంధించి నిర్వహించే పోల్‌లో కేవలం ట్విట్టర్ బ్లూ సబ్‌స్క్రైబర్లు మాత్రమే పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. మరోవైపు వెరిఫైడ్ ఖాతాల లేబుల్స్, బ్యాడ్జ్‌లకు సంబంధించి ట్విట్టర్ ఇటీవల కీలక వివరాలను వెల్లడించింది. బిజినెస్, ప్రభుత్వ ఖాతాలను సులువుగా గుర్తించేందుకు వేర్వేరు బ్యాడ్జ్‌లు, లేబుల్స్ ఇవ్వనున్నట్లు తెలిపింది.

# కరెన్సీ నోట్లపై కింగ్ ఛార్లెస్ చిత్రం

## నోట్లపై కనిపించే రెండో రాజు ఈయనే

**లండన్, డిసెంబరు 21:** బ్రిటన్ రాణి ఎలిజబెత్ 2 మరణం తర్వాత కింగ్ ఛార్లెస్3 ఆ బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. తాజాగా రాజు ఫొటోతో కూడిన కొత్త కరెన్సీ నోట్లు అక్కడ చెలామణిలోకి రానున్నాయి. 5,10,20,50 పౌండ్ల నోట్లపై కింగ్ ఛార్లెస్ చిత్రంతో వాటిని ముద్రిస్తున్నారు. నమూనా నోట్లను బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ విడుదల చేసింది. ఇవి 2024 నుంచి చెలామణిలోకి వస్తాయని, పాత




నోట్లు కూడా చెల్లుబాటు అవుతాయని తెలిపింది. కింగ్ ఛార్లెస్ 3 చిత్రంతో కూడిన బ్యాంకు నోట్లను విడుదల చేయడం గర్వంగా ఉంది. నోట్లపై కనిపించే రెండో రాజు ఈయనే. అందుకే ఇది ఎంతో అపురూపమైన క్షణం. 2024లో ఇవి చలామణిలోకి రానున్నాయి. వీటితో పాటు రాణి చిత్రం ఉన్న నోట్లు కూడా వినియోగంలో ఉంటాయి అని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ గవర్నర్ ఆండ్రూ బైలీ పేర్కొన్నారు. బ్రిటన్‌లో గతంలో బ్యాంకు నోట్లను పేపర్‌తో తయారుచేయగా కొంత కాలంగా పాలిమర్ కరెన్సీ నోట్లను ముద్రిస్తున్నారు. ఇక కొత్తగా ప్రవేశపెట్టనున్న బ్యాంకు నోట్ల ముందు భాగంతోపాటు సెక్యూరిటీ విండోలోనూ రాజు చిత్రం కనిపించేలా రూపొందించారు.

# అమెరికాకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ

## రష్యా దాడుల తర్వాత ఆయన తొలి విదేశీ పర్యటన

**కీవ్, డిసెంబరు 21:** ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అమెరికా బయల్దేరాడు. రష్యా దాడులు మొదలుపెట్టిన తర్వాత ఆయన తొలిసారి విదేశీ పర్యటనకు వెళ్లారు. తన పర్యటనలో భాగంగా ఆయన అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌తో భేటీ కానున్నారు.



అమెరికా కాంగ్రెస్‌ను ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు అక్కడి కీలక సభ్యులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ విషయాలను స్వయంగా ఆయనే వెల్లడించారు. ఇటీవలే శ్వేతసౌధం దాదాపు 2 బిలియన్ డాలర్ల విలువైన ప్యాకేజీని ధృవీకరించింది. అమెరికా ప్రకటించిన ప్యాకేజీలో పేట్రియాట్ గగనతల రక్షణ వ్యవస్థలు కూడా ఉన్నాయి. రష్యా దాడుల నుంచి ఉక్రెయిన్ మౌలిక వసతులను కాపాడుకొనేందుకు దీనిని వినియోగించనున్నారు. దీనిపై శ్వేతసౌధం స్పందిస్తూ ఉక్రెయిన్ దళాలకు వేరే దేశంలో పేట్రియాట్ క్షిపణుల వినియోగంపై శిక్షణ ఇస్తామని పేర్కొంది. 2023 నాటికి దాదాపు 40 బిలియన్ డాలర్లకు పైగా ఉక్రెయిన్‌కు అందించే బిల్లులను అమెరికా సిద్ధం చేస్తోంది. యుద్ధం మొదలైన నాటి నుంచి మరేదేశం అందించని స్థాయిలో ఉక్రెయిన్‌కు అమెరికా సాయం చేసింది. జూన్ నుంచి నవంబర్ వరకు ఒక్క అమెరికానే 18.51 బిలియన్ డాలర్లు అందించింది. ఈసారి పేట్రియాట్ క్షిపణులతోపాటుడంబ్ బాంబ్‌లను స్మార్ట్ బాంబులుగా మార్చే కిట్‌లను కూడా ఉక్రెయిన్‌కు అందించనున్నట్లు అమెరికా అధికారులు పేర్కొన్నారు.

# ఎట్టకేలకు కురబలకోట రైల్వే టిఎస్ఎస్‌కు విద్యుత్ సరఫరా ప్రారంభం



132 కెవి విద్యుత్ చార్జ్ చేయబడిన కురుబలకోట రైల్వే టిఎస్ఎస్

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 21 ప్రభాతవార్త:** రాయలసీమకే తలమానికమైన గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో నత్తనడకన సాగుతున్న రైల్వే ట్రాక్షన్ సబ్ స్టేషన్ (టిఎస్ఎస్) నిర్మాణం పనులకు గ్రహంవీడటంతో పనుల వేగం పుంజుకుంది. సీమ విద్యుత్ రైలు మార్గాల ప్రజాక్టులకు గ్రహణం.. శీర్షికన రాష్ట్ర ప్రభుత్వం, రైల్వే శాఖలో తీరును ఎండగడుతూ వార్త దినపత్రిక ఈ ఏడాది ఆగస్టు 23న వార్తాంశాన్ని ప్రచురించిన విషయం పాఠకులకు విధితమే. ఇందుకు స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో జరుగుతున్న రైల్వే విద్యుత్ ప్రాజెక్టుఉల, వాటినిర్మాణం స్థితిగతులపై సమీక్షించి, రైల్వే విద్యుత్ ప్రాజెక్టు పనులను సత్వరం పూర్తి చేయాలని ఈమేరకు ఆయన ఆదేశించారు. దీంతో రాష్ట్ర ఎపి ట్రాన్స్‌కో, ఆర్‌పి గోయెంక, కెఇసి గ్రూప్ సంస్థలు పూర్తి స్థాయి నిబంధనలు మేరకు, మదనపల్లె గ్రిడ్ సబ్ స్టేషన్ నుంచి 6 కిలోమీటర్ల పొడవుగల రైల్వేట్రాక్షన్ విద్యుత్ సబ్ స్టేషన్ పనులను ఈ నెల 12, 13 తేదీల్లో పూర్తి చేశారు. విద్యుదీకరణ పనులు పూర్తై వారం రోజులైనా రైల్వే శాఖ విద్యుత్ సరఫరా కల్పించకపోవడంతో ఈ మార్గంలో తిరిగే

అనేక రైళ్లు ఇంజన్లతోనే నడుస్తున్న విషయాన్ని రైల్వే బోర్డు చైర్మన్ వికె.త్రిపాఠి, ట్రాక్షన్, రోలింగ్ స్టాక్ సభ్యుడు సుదన్శ శర్మలు తీవ్రంగా పరిగణించి, పనులు పూర్తైన విద్యుదీకరణ ప్రారంభించక పోవడంతో చివాట్లు పెట్టినట్లు అభిజ్ఞ వర్గాల సమాచారం. దీంతో బుధవారం ఉదయం 11:30 గంటల ప్రాంతంలో కురబలకోట ట్రాక్షన్ సబ్ స్టేషన్‌కు 132 కెవి విద్యుత్ సరఫరాను ప్రారంభించారు.

# రాజన్న బాటలో జగనన్న అడుగులు

## జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

## ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో విశేష సేవా కార్యక్రమాలు

**జగ్గయ్యపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి బాటలో నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అడుగులువేస్తూ అత్యద్భుతంగా దేశం గర్వించే రీతిలో సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలను పట్టణంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు అత్యంత ఘనంగా నిర్వహించారు. వైఎఎస్ఆర్‌సిపి యువనేత, కౌన్సిలర్ సామినేని వెంకటకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉదయభాను-విమలాభాను దంపతులు పలు సేవా కార యక్రమాలను ప్రారంభించి కార్యకర్తలను, ప్రజలను అలరించారు. కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంధ్ర, వైస్‌చైర్మన్లు తుమ్మల ప్రభాకరరావు, పఠాన్ హాఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, పట్టణ వైసిపి అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్, పలువురు వైసిపి నాయకులు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. పట్టణంలోని ఉక్కు కళావేదికలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఉదయభాను దంపతులు ప్రారంభించి రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన యువకులను అభినందించారు. ఉదయభాను మాట్లాడుతూ ప్రభుత్వం కరోనా కష్టకాలంలో సైతం సంక్షేమ పథకాలు ఎక్కడా ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించటం జరిగిందన్నారు. అనంతరం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూలులో ప్రభుత్వం విద్యార్థులకు ఏర్పాటుచేసిన రూ.15 వేల విలువైన ట్యాబ్‌లను పంపిణీచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.686 కోట్ల విలువైన 5,18,740 ట్యాబ్స్‌ను విద్యార్థులకు అందజేయటం చారిత్రాత్మక విషయమని కొనియాడారు. అలాగే సిఎం జన్మదిన వేడుకల్లో భాగంగా నిర్వహించిన కబడ్డీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. తదనంతరం ఆర్టీసి బస్‌స్టేషన్ పక్కన నూతనంగా ఏర్పాటుచేసిన సై మ్‌ల్ హాస్పత్రి ప్రారంభోత్స వంలో పాల్గొన్న ఉదయభాను ఆధునిక సౌకర్యాలతో కూడిన మల్టీ స్పెషాల్టీ ఆసుపత్రిని ఏర్పాటుచేయటం హర్షనీయమని నిర్వాహకులను అభినందించారు. తర్వాత సిఎం జన్మదిన వేడుకల్లో భాగంగా 500ల మంది మాలధారులైన అయ్యప్ప భక్తులకు అన్నప్రసాదం (సద్ది) పంపిణీచేశారు. కార్యక్రమాల్లో నాయకులు,

మున్సిపల్ కౌన్సిలర్లు, శ్రీకాంత్, లాహోరి బద్దునాయక్, వేల్పుల రవికుమార్, వేల్పుల పద్మకుమారి, భూక్యా రాజా, కాటేపల్లి రవి, డి రామకృష్ణ, విజయ్, గుత్తా శంకరరావు, హైస్కూలు హెచ్ఎం ఏ మాధవీలత, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకల్లో కేక్‌కట్‌చేస్తున్న ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, విమల దంపతులు, కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, యువనేత-కౌన్సిలర్ సామినేని వెంకటకృష్ణప్రసాద్

## విశ్వమానవాళి శాంతి,సమాధానంతో ఉండాలని ఆశించిన అత్యున్నత మహానుభావుడు ఏసు క్రీస్తు - గవర్నర్ బిశ్వభూషణ్



**విజయవాడ.డిసెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** విశ్వమానవళి శాంతి,సమాధానంతో ఉండాలని ఆశించిన అత్యున్నత మహానుభావుడు ఏసు క్రీస్తని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు.బుధవారం జాతీయ క్రైస్తవ మండలి.మేథావుల పోరం,సామాజిక కార్యకర్తలు ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవతా విలువలను,సేవాధర్మాన్ని పెంచడానికి క్రీస్తు శ్రమించారని, తన ప్రాణాలను బలిపెట్టారన్నారు. ఎన్‌సీసీ ఆయన క్రీస్మస్ శుభాకాంక్షలు తెలిపింది.అందరికి హరిచందన్ క్రీస్మస్ మంచి చేయాలని ఆకాంక్షించారు.ఎన్‌సిసి నాయకులు డాక్టర్ జార్జిముల్లర్,ఇవాంజలిస్టు ఆళ్ళగడ్డ ప్రభాకర్, జాన్‌పాల్, జాషువా డానియల్, రెవెన్యూ సాల్మన్‌రాజు తదితరులు గవర్నర్‌ను కలుసుకున్నారు.అనంతరం రాజ్‌భవన్ వెలుపల వారు విలేకరులతో మాట్లాడుతూ క్రీస్‌మస్ సందర్భంగా ప్రార్ధన చేసేందుకు గవర్నర్‌ను కలుసుకున్నామన్నారు.గవర్నర్ అత్యంత లౌకికవాదన్నారు.మానవతా విలువలకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని కోరారన్నారు.ఆయన చూపిన ఆదరణ మరువలేనిదన్నారు.



బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

# సిఎం జగన్ పుట్టినరోజు సంబరాలు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 21 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బుధవారం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 50వ జన్మదినాన్ని శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి సంబరాలుగా, పండగగా జరిపారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో నిరుపేదలకు సహాయక కార్యక్రమాలు చేపట్టారు.వారం రోజుల పాటు వారోత్సవాలను నిర్వహించిన శాసనసభ్యుడు బియ్యపు మదుసూదనరెడ్డి బుధవారం జన్మదిన సంబరాలను పండగ వాతావరణంలో నిర్వహించారు.వాడ వాడల్లో జనం భాగస్వామ్యంతో కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచి పట్టణంలోని వాడ వాడల్లో ముఖ్యమంత్రి జగనన్న ఫోటోలు రెప రెప లాడాయి. విద్యార్థులు వివిధ సంఘాలు పార్టీ అధినేతలు పాల్గొన్నారు.వైయస్ఆర్ విగ్రహం వద్ద రాజశేఖర్‌రెడ్డికి నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా ఏర్పాటు చేసారు. ఆయనతోపాటు ధర్మకర్తల మండలి చైర్మెన్ తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. ఇక్కడ ముందుగా కేక్ కట్ చేసి పేదలకు అందించారు.ఇక్కడ వేలాది మంది పాల్గొన్నారు. అలాగే నిరుపేదలకు తోపుడు బండ్లు, పర్యావరణ పరిరక్షణకు చెట్టు నాటే సామాజిక కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. అలాగే పాఠశాల విద్యార్థులకు అవసర వస్తువుల్ని అందించారు. శ్రీకాళహస్తీశ్వరుని, కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో పాటు ప్రజల అండ ఉందన్నారు.ప్రజల అండదదదండలతో జగనన్న ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తున్నారని రాబోవు ఎన్నికల్లో ప్రజల సహకారంతో విజయోత్సహం జరుపుకుంటారని వివరించారు. ప్రజల ఆశీస్సులు ఉన్నంత వరకు ప్రతిపక్షాలు ఏమి చేయలేవన్నారు.గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ప్రజల ఖాతాలు సరాసరి సొమ్ములు వేసిన సందర్భాల్లేదని వివరించారు. అలాంటి మహోన్నత వ్యక్తి సుభిక్షంగా ఉండాలని జనం ఆశీర్వదిస్తున్నారని వివరించారు.

గృహ ప్రవేశాలు: జగనన్న జన్మదిన సంబరాల సందర్భంగా తొట్టంబేడు మండలంలోని బీడి కాలనీలో కొత్తగా నిర్మించిన ఇళ్ళలో 'గృహప్రవేశాలను' నిర్వహించారు. ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ప్రజలకు సేవలందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజా సేవకు నిదర్శనం నేడు పేదల ఇళ్ళలో గృహ ప్రవేశాలన్నారు. గతంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ చరిత్రలో లేని విధంగా 25వేల ఇళ్ళను జగనన్న కాలనీలో ఇంటి స్థలాలు అందించారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి వివరించారు.ప్రజలు ఆశీస్సులందించాలని కోరారు.

పార్టీలో చేరిక:శ్రీకాళహస్తిలో వైకాపా పార్టీ రోజు రోజుకు బలం పెంచుకుంటుందని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వివరించారు.పట్టణంలోని ఆటో డ్రైవర్స్ యూనియన్‌కు చెందిన 300మంది పార్టీ తీర్థాన్ని పుచ్చుకున్నారు. కాగా 1998 డియస్‌సి విద్యార్థులు జగన ఫోటోకు పాలాభిషేకం జరిపారు. కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలు జరిపారు. ఇదే ముఖ్యమంత్రి తీరుకు నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమాల్లో శ్రీకాళహస్తీశ్వరాయల ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఉన్నం వాసుదేవనాయుడు, మండలాధ్యక్షురాలు నిర్మలమ్మ, వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్‌సిరాజ్‌బాషా, మాజీ మండలాధ్యక్షుడు కోవి.చంద్రయ్యనాయుడు,పట్టణ పార్టీ అధ్యక్షుడు పగడాల రాజు జడ్‌పిటిసి అర్చనాదేవి, మండల ఉపాధ్యక్షురాలు మల్లికమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మాచర్లల్లో చోటు చేసుకున్న అల్లర్లు,అరాచకాలపై గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన టిడిపి నాయకులు



గవర్నర్‌కు వినతి పత్రం అందజేస్తున్న టిడిపి నేతలు

**విజయవాడ,డిసెంబరు21,ప్రభాతవార్త ప్రతినిధి:** మాచర్లల్లో చోటు చేసుకున్న అల్లరులు,అరాచకాలపై తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు పిర్యాదు చేసారు.విజయవాడ రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలుసుకున్న టీడీపీ నేతలు మాచర్ల ఘటనకు సంబంధించి ఫోటోలు,వీడియోలు గవర్నర్ హరిచందన్‌కు నాయకులు అందజేసారు.దీనిపై అధికారుల ద్వారా విచారణ జరిపిస్తామని తెలిపారు.టీడీపీ నేతలు వర్ల రామయ్య,నక్కా ఆనందబాబుతో పాటు ఆలపాటి రాజా,కొల్లు రవీంద్ర, బొండా ఉమామహేశ్వరరావు తదితరులు గవర్నర్‌ను కలుసుకున్నవారిలో ఉన్నారు.అనంతరం వారంతా రాజ్‌భవన్ వెలుపల విలేఖకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసులు అధికార పార్టీ తొత్తులుగా మారారన్నారు.వారి సహకారంతో మాచర్లలో దారుణాలు జరిగాయన్నారు.అధికార పార్టీ అరాచకాలను ఆధారాలతో గవర్నర్‌కు చూసించారన్నారు. తాము వాస్తవాలను ఆధారంతో చూపడంతో గవర్నర్ జరుగుతున్న దుర్మార్గం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేసారన్నారు.ఈ ఘటనపై ఆయన సానుకూల రీతిలో స్పందించారన్నారు.ఈ ఘటనలకు బాధ్యులపై చర్యలు ఆదేశాలు చేస్తామని చెప్పారన్నారు.

# టిడిపి జాతీయ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**మంగళగిరి, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** మంగళగిరిలోని టిడిపి జాతీయ కార్యాలయంలో సెమీ క్రిస మ్స్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫాదర్లు ఇన్నయ్య, చిన్నయ్య, శౌరిరాజు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం పా స్టర్లతో కలసి టిడిపి నేతలు కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఫాదర్ ఇన్నయ్య మాట్లాడతూ ప్రేమ,శాంతి,కరుణ,యేసుక్రీస్తు సందేశం,క్రైస్తవ్యం అనేది మతం కాదు జీవన విధానం నిన్నువలె నీ పొరుగు వారిని ప్రేమించు అన్న క్రీస్తు మాటలు పాటిస్తే సమాజంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావుండదని,ప్రపంచమంతా ప్రశాంతంగా ఉంటుందన్నారు. టిడిపి నేతలు మాట్లాడుతూ క్రైస్తవ ఓట్లతో అధికారంలోనికి వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అధికారంలోనికి వచ్చాక క్రైస్తవ సంక్షేమానికి పాటుపడకపోగా క్రైస్తవ సంస్థల ఆస్తులు దోపిడి చేస్తున్నారు. క్రిస్టియన్ కార్పొరేషన్ ద్వారా నాలుగేళ్ళలో నలుగురు క్రిస్టియన్లకు కూడా ఒక్క లోన్ ఇవ్వని జగన్‌రెడ్డి క్రిస్టియన్ ఉద్ధారకుడా? లోటు బడ్జెట్‌లో సైతం క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమం కోసం నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.3450కోట్లు ఖర్చు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య,నక్కా ఆనంద్‌బాబు,ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు,మాజీమంత్రి పీతల సుజాత, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్,రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు,క్రిస్టియన్ సెల్ కో-ఆర్డినేటర్ స్వామిదాస్,మాజీ క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్ మద్దిరాల ఇమ్మానియేల్,ఫాదర్ ఇన్నయ్య,ఫాదర్ చిన్నయ్య,ఫాదర్ శౌరిరాజు,పాస్టర్లు కృపానందం తదితరులు పాల్గొన్నారు.



టిడిపి జాతీయ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

# అంబటిని కేబినెట్ నుండి బర్తరఫ్ చేయాలి

## మహిళా కమిషన్ చైర్‌పర్సన్ కు ఫిర్యాదు - పోలీసులు అడ్డుకోవడంతో టిడిపి నేతల ఆందోళన - టిడిపి బిసి సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొల్లు రవీంద్ర

**మంగళగిరి, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** చనిపోయినవారికి భరోసా ఇవ్వాల్సింది పోయి,మృతుడికి వచ్చే పరిహారంలో వాటా డిమాండ్ చేయడం సిగ్గుచేటని టిడిపి బిసి సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర ఆందోళన వ్యక్తంచేశారు.బాధితుడికి ప్రభుత్వం నుండి అందిన పరిహారం సొమ్ములో సగం ఇవ్వకుంటే ప్రభుత్వ పథకాలు ఆపేస్తామని దాడి చేస్తామని మంత్రి అంబటి రాంబాబు బెదిరించడం మానవ హక్కుల్ని హరించడమే అన్నారు.పరిహారం డబ్బులో వాటా ఇవ్వాలంటూ బిసి వర్గానికి చెందిన (వడ్డెర) మహిళలను వేదించిన అంబటి రాంబాబుపై చర్యలు తీసుకోవాలంటూ మహిళా కమీషనర్‌కు టిడిపి నేతల పిర్యాదు చేశారు.ఫిర్యాదు చేసేందుకు వెళ్ళిన నేతలను పోలీసులు అడ్డుకోవడంతో ఆందోళనకు దిగారు.ఆగస్టు 20న అనిల్ అనే యువకుడు సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేస్తూ చనిపోతే..ప్రభుత్వం నుండి వచ్చిన రూ.5లక్షల పరిహారంలో రూ.2.50లక్షలు డిమాండ్ చేయడం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.ఇలాంటి అవినీతి పరుల్ని జగన్‌రెడ్డి వెనకేసుకురావడం పేదలకు అండగా నిలవడమా? అని నిలదీశారు.జగన్‌రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే అంబటి రాంబాబును కేబినెట్ నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.మొన్నటికి మొన్న పుంగనూరులో రామచంద్రయాదవ్ ఇంటిపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులు దాడిచేస్తే కనీసం చర్యలు లేవని,26మంది బీసీలను చంపేశారు.నడిరోడ్డుపై బీసీల పీకలు కోస్తుంటే జగన్‌రెడ్డి బీసీలను ఉద్ధరించానని చెప్పుకుంటున్నాడని ఎద్దేవ చేశారు.బాధిత కుటుంబానికి న్యాయం చేయకుంటే రాష్ట్రవ్యాప్త నిరసనలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.

కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి,బిసి నేతలు తాడిబోయిన చంద్రశేఖర్ యాదవ్,పేరెపి ఈశ్వర్,సింగం వెంకన్న,మల్లెల ఈశ్వరరావు,మద్దిరాల గంగాధర్,ప్రసన్నాంజనేయ రాజు,వల్లూరు మధుబాబు,వేములకొండ శ్రీనివాసరావు,షేక్ బాబు,ఏడుకొండలు,గొడుగు శంకర్,తెలుగుమహిళా నేతలు మాల్యాద్రి సాయికళా ణి,వీనీల,సుచరిత తదితరులు పాల్గొన్నారు.

# అందరిదీ చదువు

≫ బాధవేస్తోందన్నారు. మనం పాఠ్య పుస్తకాలు ఇంగ్లీషులోనే ఇవ్వడం లేదు,ఇంగ్లీషు భాష అర్థం కావడానికి తెలుగు, ఇంగ్లీష్, హిందీతో పాటు దాదాపు 8 భాషల్లో పాఠ్యంశాలు ఉంటాయన్నారు. రూ,686 కోట్ల విలువైన 5,18,740 ట్యాబ్‌లు అందిస్తున్నామన్నారు.నెట్‌తో సంబంధం లేకుండా పాఠ్యంశాలు చూసే వెసులుబాటు కల్పించామన్నారు ఇందులో రూ.32వేల విలువ చేసే బైజూస్ ఆధునీక బోధన అంశాలుంటాయన్నారు. నా పుట్టిన రోజు నాడు నాకెంతో ఇష్టమైన చిన్నారుల భవిష్యత్తు కోసం మంచి కార్యక్రమంలో పాలు పంచుకోవడం దేవుడు నాకిచ్చిన అదృష్టంగా భావిస్తున్నానన్నారు.మన పిల్లలు అంటే మన తరువాత కుడా ఉండే మనమన్నారు. పిల్లలు బాగుండాలి తమకున్నా కుడా బాగా ఎదగాలని,తమ కన్నా మంచి పేరు, గుర్తింపు తెచ్చుకోవాలని ప్రతి తల్లి,తండ్రి కోరుకుంటారన్నారు.పభుత్వ పాఠశాలల్లో 2018-19 విద్యాసంవత్సరంలో 37లక్షల మంది విద్యార్థులుంటే,ఇప్పుడు 42 లక్షల మంది ఉన్నారు,కోవిడ్ సంక్షోభపరిస్థితుల్లోను ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మారిందన్నారు.విద్యాసంస్థల్లో సంస్కరణలు కచ్చితంగా అమలు చేస్తున్న అధికారులు,ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.కేంద్ర విద్యాశాఖ పరిధిలో పాఠశాలల విద్యా,అక్షరాశ్యతపై రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబందించి కేంద్ర ప్రభుత్వం 2020-21గాను పనితీరుపై గ్రేడింగ్ సూచీ(పీజీఐ)ని విడుదల చేసింది.రాష్ట్రా వారిగా పాఠశాల విద్యావ్యవస్థను విశ్లేషించేందుకు ఇది సాక్ష్యాధారిత ప్రత్యేక సూచికగా నిలుస్తోంది.ఈ గ్రేడింగ్‌లో ఆయా అంశాలకు సంబంధించి 70 ఇండికేటర్‌లు ప్రాతిపాధించిన 1000 పాయింటుల్లో ఏపీ 950 పాయింట్లు సాధించింది.ఇందులో ఏ రాష్ట్రానికి లెవెల్-1 దక్కలేదు,ఏపీకి లెవెల్-2 లభించింది.తదా ్వరా జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందింది.ఈ సందర్భంగా అధికారులను,ఉపాధ్యాయులను సీఎం జగన్ అభినందించారు. గురువార తన వ్యక్తిగత కార్యాలయంలో సిఎం జగన్ పాఠశాల విద్యపై సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పాలనలో ఉన్న ప్రభుత్వాలు పాఠశాలల్లో టీచర్లు లేని పరిస్థితులను కల్పించాయన్నారు. తమ ప్రభుత్వం ఇందుకు భిన్నంగా ప్రాథమిక స్థాయి నుంచి పాఠ్యంశాల వారిగా ఉపాధ్యాయులను అందుబాటులోకి తీసుకుని వచ్చిందన్నారు.పాఠ్య ప్రణాళికల్లో మార్పులు చేసామన్నారు. పాఠశాల స్థాయిలో సెమిస్టర్‌లు వారిగా పుస్తకాలను విద్యార్థులకు అందిస్తున్నామన్నారు.పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంను అమలు చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో విద్యార్థికి సులభ గ్రాహ్యాంగా ఉండేందుకు పాఠ్యపుస్తకాలో ఆయా పాఠాలను తెలుగు,ఇంగ్లీషుల్లో పేజీలో ముద్రించి అందిస్తున్నామన్నారు.దీని వలన పాఠ్యపుస్తకం సైజు పెద్దది అవుతుందన్నారు. అందువలన సెమిష్టర్లు వారిగా పాఠ్యపుస్తకాలు అందిస్తున్నామన్నారు. ఈ విద్యాసంవత్సరం డిసెంబరులో రెండవ సెమిష్టర్ ప్రారంభమవుతుందన్నారు. ఐనప్పటికి విద్యార్థులకు ముందే పాఠ్యపుస్తకాలు రాలేదని విపక్షాలు,కొన్ని ప్రసార,ప్రచురణ మాధ్యమాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.వాళ్ల ఉద్దేశం పేద విద్యార్థులకు ఇంగ్లీషు మీడియం చదువులు అందుబాటులో ఉండకూడదు, మంచి విద్యావిధానంలో అమలు కాకూడదనేనని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. విద్యార్థులకు ఇచ్చే ఏకరీతి దుస్తుల సైజ్‌ను పెంచడానికి అనుమతినిస్తున్నామన్నారు.విద్యార్థులకు దుస్తులు కుట్టించుకునేందుకు ఇచ్చే కుట్టుకూలీని ప్రస్తుతం జతకు రూ.40 ఇస్తున్నామన్నారు.ఇకపై రూ.50 ఇస్తామన్నారు. బ్యాగుల విషయంలో కుడా మార్పులు తెస్తున్నామన్నారు.1వ తరగతి నుంచి 6వ తరగతి విద్యార్థులకు మీడియం సైజు,ఆపై తరగతుల విద్యార్థులకు పెద్ద బ్యాగులు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.నాణ్యతను పెంచేందుకు కేంద్రప్రభుత్వ సంస్థను థర్డ్ పార్టీగా పెడతామన్న అధికారులకు సిఎం జగన్ అనుమతినిచ్చారు. షూ సైజులను ముందుగానే తీసుకుని తదనుగుణంగా వాటిని తెప్పించాలన్నారు. జగనన్న గోరు ముద్ద కార్యక్రమంలో కచ్చితంగా సార్టెక్స్ బియ్యం కచ్చితంగా పంపిణీ చేయాలని సిఎం జగన్ అధికారులకు ఆదేశించారు.కోడి గుడ్లు పాడైపోకుండా ఉండేందుకు వీలుగా ఫ్రీజ్‌లు ఏర్పాటు చేసుకోవడం,ఇతర మంచి విధానాలను పాటించాలన్నారు.గుడ్లకు మార్కింగ్ చేసి అందించాలన్నారు.వారానికి సరిపోను గుడ్లు మాత్రమే తీసుకుంటున్నారు.మధ్యాహ్న భోజనం నాణ్యతలో లోపం ఉండకూడదన్నారుముఖ్యమంత్రి ఆదేశాలను అనుసరించి గత సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఈ సమావేశంలో అధికారులు ఆయనకు వివరించారు.పాఠశాలల మెరుగైన నిర్వహణ కోసం మండల విద్యాశాఖాధికారితో పాటుగా మరో అధికారిని పెడుతున్నామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.నె.నాడు,నేడు కోసం ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.1120కోట్లు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు.రాష్ట్రంలో నాడు,నేడు ద్వారా 15వేలకుపైగా పాఠశాలలను అభివృద్ధి చేసామన్నారు. నిజానికి మూడు, నాలుగేళ్లు పట్టేపనిని అత్యంత సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. 2023-24 విద్యా సంవత్సరం పాఠశాలలు తెరిచే నాటికి విద్యాకానుకలను అందించేందుకు కచ్చితమైన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ఈ సందర్భంగా సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.ఇందుకు సంబంధించి టెండర్ల ప్రక్రియ జరుగుతుందని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.పాఠశాలల నిర్వహణపై క్రమం తప్పకుండా సచివాలయ ఉద్యోగుల నుంచి నివేదికలను తెప్పించుకోవాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.ఈ నివేదికల్లో లోటుపాట్లు ఉండకూడదన్నారు. ఎక్కడా నివేదికలు ముక్తసరిగా ఉండకూదన్నారు.కచ్చితమైన సమాచారం నివేదికల్లో ఉంటే,మనం తీసుకుని వస్తున్న మార్పులపై మరిన్ని ఫలితాలను సాధించవచ్చునన్నారు.

క్రమ తప్పకుండా నివేదికలు వస్తున్నట్లు అధికారులకు సీఎం జగన్‌కు తెలిపారు.అందుకు అనుగుణంగా స్పందిస్తున్నామన్నారు.అది మంచి అంశమని సీఎం జగన్ వ్యాఖ్యానిస్తూ సరిగ్గా పనితీరులేని పాఠశాలల నిర్వాహకులపై అలసత్వం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు ఇచ్చే స్కీం విజయవంతంగా అమలు చేయాలన్నారు.మొత్తంగా ఈ విధానంలో మనం టీచర్లతో కలిపి 5,18,740 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు ఇవ్వాలనుకున్నామన్నారు.ఎంత వరకు ఇందులో పురోగతి ఉందని అధికారులను ప్రశ్నించారు.

ఈ ప్రక్రియలో ట్యాబ్‌ల రాకడ మొదలైందని అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు.ఇప్పటి వరకు లక్షన్నరకుపైగా ట్యాబ్‌లు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు.ట్యాబ్‌లు వచ్చాక కంటెంట్‌ను లోడ్ చేసే కార్యక్రమం వెంటనే ప్రారంభం కావాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశించారు.ట్యాబ్‌లను ముందుగా టీచర్లకు పంపిణీ చేసి, అందులో కంటెంట్‌పై వారికి అవగాహన కల్పించామన్నారు..అంతే కాకుండా బైజూస్ ఇ- కంటెంట్‌ను నాలుగవ తరగతి నుంచి 10వ తరగతి వరకు అందిస్తామని సీఎం జగన్‌కు తెలిపారు.

# రాష్ట్రంలో రూ.15,592కోట్లు విలువైన రోడ్ల ప్రాజెక్టులు

- రాజమండ్రి - రంపచోడవం- కొయ్యూరు- అరకు- బౌదారా- విజయనగరం రహదారుల అనుసంధానం

- నరసాపురం బైపాస్ నిర్మాణంలో భాగంగా వశిష్టగోదావరిపై వంతెన నిర్మాణం

- విజయవాడలో ఎన్‌హెచ్-5, ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై వంతెన: సిఎం జగన్

విజయవాడ.డిసెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:,ప్రభాతవార్తప్రతినిధి:రా ష్ట్రంలో రవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రణాళికయుతంగా కార్యచరణను సత్వరం అమలు చేసే దిశలో ఏపీ ప్రభుత్వం చర్యలను చేపట్టింది..రాష్ట్రంలో రూ.15,592కోట్లు విలువైన రహదారుల ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తున్నాయి.ఆయా రహదారులను నిర్దేశిత వ్యవధిలో పూర్తి చేసేందుకు సన్నద్ధమవుతుంది.పోర్టులు,రైల్వే స్టేషన్లుకు అనుసంధానంగా రోడ్లను విస్తరిస్తుంది.పలు రహదారాలను ఎగుమతి,దిగుమతి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేయడంతో పాటుగా జాతీయరహదారులకు లింక్ చేస్తోంది.అధికారులు రోడ్ల నిర్మాణానికి వీలుగా అన్ని పరిస్థితులను చక్కదిద్దుతున్నారు.రాష్ట్రంలో నిర్మాణ ప్రతిపాదనలో వున్న జాతీయ రహదారులు,రవాణా వ్యవస్థ పటిష్ట తదితరంశాలపై సీఎం జగన్ అధికారులకు కీలకాదేశాలను జారీ చేసారు. రాష్ట్ర అధికార యంత్రాంగం సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలను అనుసరించి నేషనల్ హైవే అథారిటితో సమన్వయం చేసుకుంటుందడి.జాతీయ రహదారులకు సంబంధించి నిధుల సమీకరణ,కేంద్రం నుంచి అనుమతులు,కార్యచరణ విషయంలో అధికారులు చురుగ్గా వ్యవహరించాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు..ఇందుకు సంబంధించి కేంద్రం అధికారులతో సమన్వయంతో వ్యవహరించాలనా న్నరు,మైదుకూరు-బద్వేలు-నెల్లూరు,మదనపల్లె- పీలేరు-తిరుపతి,అనంతపురం-గుంటూరు,కర్నూలు-దోర్నాల,అనంతపురం-మైదుకూరు రహదారులకు రాష్ట్ర పంపిన ప్రతిపాదనలపై కేంద్రం సుముఖతను వ్యక్తం చేసింది,ఈ దారుల నిర్మాణానికి మంజూరు నిచ్చిందన్నారు.అనంతపురంలో రహదారి విస్తరణ ,ఎన్‌హెచ్-42కు అనుసంధానం, పట్టణంలో ఆర్వోబీతో సహా నాలుగు వరుసల రహదారి కోసం 2020-21 జాతీయ రహదారుల వార్షిక ప్రణాళికలో ఇప్పటికే కేంద్రం రూ.90కోట్లు కేటాయించిందన్నారు.అయితే రూ.220కోట్లు మంజూరు చేయాలన్న రాష్ట్రప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు వివరించారు,ఉభయగోదావరి జిల్లాలకు మంచి అనుసంధానంగా నిలిచే ఎన్‌హెచ్-216 నరసాపురం బైపాస్ నిర్మాణంలో భాగంగా వశిష్టగోదావరిపై వంతెన నిర్మాణం చేయాల్సి వుందన్నారు.ఇందుకు అవసరమైన నిధులు,ఇతరంశాలపై కేంద్ర సహకారాన్ని కోరుతూ ప్రతిపాదనను పంపినట్లు వివరించారు.ఎన్‌హెచ్-67లో భాగంగా కావలి,ఉదయగిరి,సీతారామపురం మధ్య ఉన్న రెండు వరుసల రహదారిని అభివృద్ధి చేయాల్సి వుందన్నారు.ఇందుకోసం దాదాపుగా రూ.450కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు.2020-21 జాతీయ రహదారుల వార్షిక ప్రణాళికలో ఆ మేరకు అదనంగా నిధులు మంజూరు చేయాల్సి వుందన్నారు.ఈ రహదారి వల్ల నెల్లూరు,.వైఎస్సార్ కడప జిల్లా, ప్రకాశం,చిత్తూరు జిల్లాల మధ్య కనెక్టివిటీ ఏర్పడుతుందన్నారు.రాష్ట్రంలో కీలకమైన 25 రహదారుల అనుసంధానికి సంబంధించి మొత్తంగా ఎనిమిది ప్రతిపాదనలను రాష్ట్రం నుంచి పంపామన్నారు.వీటికి కేంద్రం అనుమతి లభిస్తే రాష్ట్రంలో దాదాపు అన్ని ప్రాంతాలకు నడుమ కనెక్టివిటి పెరుగుతుందన్నారు.దీని వలన రవాణా వ్యవస్థ మెరుగుపడటంతో పాటుగా రాష్ట్రం ఆర్థికంగా బలిష్టమగుతుందన్నారు.విజయవాడ బెంచి సర్కిల్ వద్ద పశ్చిమ వైపుకు మూడు లైన్ల ఫ్లైవోవరుకు సంబంధించిన ప్రతిపాదనను కేంద్రం దృష్టిలో పెట్టినట్లు తెలిపారు.విజయవాడలో శరవేగంగా పెరుగుతున్న ట్రాఫిక్ కోసం బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగవలసివుందన్నారు.విజయవాడలో 78కిలో మీటర్లుకు రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టాల్సివుందన్నారు.అందులో భాగంగానే ఎన్‌హెచ్-5,ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై వంతెనను తొలిదశలో నిర్మించాల్సివుందన్నారు.వెనుకబడిన రాయలసీమ జిల్లాలలోని ప్రాంతాలకు కనెక్టవిటీని ఏర్పాటు చేసి బెంగుళూరు- విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌ను భారతీయమాల తొలిదశలో చేపట్టాల్సివుందన్నారు.కొడికొండ చెక్‌పోస్టు,పులివెందుల,ముద్దనూరు మీదుగా రహదారి నిర్మాణం జరుగుతుందన్నారు.రహదారుల అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు.కేంద్ర సహకారంతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యమవుతుందన్నారు.కేం ద్రానికి జాతీయరహదారుల నిర్మాణానికి సంబంధించి స్థానికంగా ఎదురయ్యే సమస్యల పరిష్కారంతో పాటుగా,భూసేకరణలో రాష్ట్రప్రభుత్వం పూర్తి సహకారాన్నిస్తుందని తెలిపారు.వీలైనంత త్వరగా ఆయా ప్రాజెక్టులు చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని కేంద్రాన్ని కోరినట్లు ముఖ్యమంత్రి జగన్ వివరించారు.రహదారుల అభివృద్ధి గత ప్రభుత్వహయంలో మందకొండిగా సాగింది.2013-14లో రోజుకు 12కిలో మీటర్లు మాత్రమే రహదారుల నిర్మాణం జరిగిందన్నారు. ప్రతి రోజూ 30కిలోమీటర్లు రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు.ప్రాజెక్టుల కోసం భిన్న మార్గాల్లో నిధులు సేకరించడంతో పాటుగా,టీపీటీ(టోల్-నిర్వాహణ-బదిలీ) పద్ధతిలో ప్రాజెక్టులు చేపడుతున్నట్లు వివరించారు.టీఓటీ ప్రక్రియలో తొలుత 682కిలో మీటర్లుకు సంబంధించి 30ఏళ్ళకుగాను రూ.10కోట్లు ఆదాయం లభించడం జరిగిందన్నారు.వీటిల్లో మన ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రంలో 442 కిలో మీటర్ల రహదారుల్లో 375కిలో మీటర్లు పొడవైన ఆరు రహదారులు మన రాష్ట్రంలో ఉన్నాయన్నారు.దేశవ్యాప్తంగా నిర్మాణం చేపట్టిన 7600ల కిలోమీటర్లు గ్రీన్‌ఫిల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేలను రూ.3.3లక్షల కోట్లుతో చేపట్టారన్నారు. అందులో మన రా ష్ట్రంలో రోడ్లు ఉన్నాయన్నారు.రహదారుల కనెక్టివిటి వల్ల ఆర్థికరంగం శరవేగంగా అభివృద్ధి చేందుతుందన్నారు.అయిదు ప్రధాన పోర్టులకు నేషనల్ హైవేలను అనుసంధానించే విధంగా 400కిలోమీటర్లు మేరకు 25 రహదారులను నిర్మించేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రతిపాదనలను రూపొందించినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు.ఈ రహదారుల నిర్మాణం వల్ల పోర్టులకు పారిశ్రామికరంగం ఏర్పడుతుందన్నారు.విశాఖపట్టణం నుంచి విజయనగరం జిల్లా బోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు బీచ్ రోడ్డును అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కార్యనిర్వాహక రాజధానిగా అభివృద్ధి చేయాలనుకుంటున్న క్రమంలో ఈ రహదారి నిర్మాణం అవసరమన్నారు,రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధి,నూతనంగా అనుంసంధాన రోడ్లు నిర్మాణం తదితరంశాలపై సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.రాష్ట్ర పారిశ్రామికరంగంలో అభివృద్ధి చెందాలంటే పటిష్టమైన రవాణా వ్యవస్థ ఉండాలన్నారు,,రాష్ట్రంలో రవాణా వ్యవస్థను తీర్చిదిద్దుకోవడం ప్రాధాన్యతంశంగా ప్రభుత్వం గుర్తించిందన్నారు.గత ప్రభుత్వ హయంలో రా ష్ట్రంలో రహదారుల నిర్మాణం విషయంలో పురోవృద్ధి జరుగలేదన్నారు.రవాణా వ్యవస్థపూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందన్నారు.తమ ప్రభుత్వ హయంలో జాతీయరహదారుల నిర్మాణం కేంద్ర సహకారంతో సహకారంతో వేగవంతంగా జరుగుతుందన్నారుఇప్పటికే రాష్ట్రంలో కొత్తగా జాతీయ రహదారుల అభివృద్ధికి సంబంధించిన అనేక ప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు తెలిపారుఈ నేపథ్యంలో సంబంధిత పనులకు అనుమతి,నిధుల విడుదల తదితరంశాలు విషయంలో అధికారులు సంబంధిత కేంద్ర మంత్రిత్వశాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు.రాష్ట్రంలో 6880కిలో మీటర్లు మేరకు జాతీయ రహదారుల విస్తరణ పెరిగిందన్నారు..గిరిజన ప్రాంతాల్లో నాలుగులైన్ల రహదారి కనెక్టవిటీ కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు కేంద్ర ఆమోదం లభించిన క్రమంలో పనుల ప్రారంభానికి అవసరమైన నిధులు,పరిపాలన అనుమతులు తదితరంశాలపై అధికారులు పూర్తి స్థాయిలో శ్రద్ధపెట్టాలన్నారు.ప్రతిపాదిత పనులు టెండరు స్థాయిని దాటి నిర్మాణ పనులు పూర్తి కావాలన్నారు,రాజమండ్రి - రంపచోడవం- కొయ్యూరు,-అరకు- బౌదారా- విజయనగరం రహదారుల అనుసంధానం చేస్తూ నిర్మించేందుకు కేంద్రం అనుమతించిందన్నారు,.తూర్పు గోదావరి,విశాఖపట్టణం, విజయనగరం జిల్లాలోని సుదూర గిరిజన ప్రాంతాలను కలిపే సుమారు 380కిలో రెండు లైనుల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు.



## టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌పై ఉపాధ్యాయులకు అవగాహన

### టెలీకాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించిన పాఠశాల విద్యా శాఖ

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని 5వ తరగతి లోపు విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాల సాధనకు కోసం ప్రారంభించిన తొలిమెట్టు కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి రాష్ట్రంలోని ఎంపిక చేసిన ఉపాధ్యాయులకు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్(టీఎల్ఎం) మేళాలను నిర్వహించడంపై అవగాహన కార్యక్రమాన్ని పాఠశాల విద్య శాఖ బుధవారం నిర్వహించింది. మండల, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో టీఎల్ఎం మేళా లను నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో సబ్జెక్టుల వారీగా ఉపాధ్యా యులకు అవగాహన కల్పించడానికి బుధవారం టీ-శాట్ విద్య ఛానల్ ద్వారా టెలీకాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్‌సీఈఆర్‌టీ డైరక్టర్ రాధారెడ్డి బుధవారం నిర్వహించారు. అవగాహన కార్యక్రమాన్ని మొదటగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించాలని భావించినప్పటికీ ఉపాధ్యాయులందరూ ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లోని ఉపాధ్యాయులంతా ఇదే కార్యక్ర మంలో ఉంటే విద్యార్థులు ఇబ్బందులు పడతారని విద్యాశాఖ కార్యదర్శి పాఠశాల విద్య అధికారులకు సూచించడంతో.. కార్యక్రమాన్ని మధ్యాహ్నం వరకు కొనసాగించారు. మధ్యాహ్నం తరువాత ఉపాధ్యాయులు పాఠశాల లోని విద్యార్థులకు పాఠాలు బోధించారు.

## విజ్ఞానవంతులు కావడానికి సాధనం పుస్తకం

### నేటి నుండి 35వ జాతీయ పుస్తక మహోత్సవం:తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ ఛైర్మన్ జూలూరు గౌరీశంకర్

**హైదరాబాద్ (రవీంద్రభారతి), డిసెంబరు 21 ప్రభాతవార్త :** విజ్ఞానవంతులు కావడానికి ఏకైక సాధనం పుస్తకం-పుస్తక పఠనమేనని తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ ఛైర్మన్ జూ లూరు గౌరీశంకర్ అన్నారు. పుస్తకం ఒక ప్రశస్తిగా నిలబడడానికి కారణం, మొత్తం సాంకేతిక విప్లవాలకు జ్ఞానకేంద్ర పుస్తకమన్నారు. పాతతరం కంటే నేటి తరం పుస్తకాలు చదవడం లేదన్నది వాస్తవం కాదని, వివిధ పుస్తక ప్రదర్శనల్లో పుస్తకాల అమ్మకాలు చూస్తే ఈ విషయం ప్రస్ఫుటం అవుతుందన్నారు. ఇందిరాపార్కు వద్ద నున్న ఎన్.టి.ఆర్ స్టేడియంలో గురువారం నుండి 2023 జనవరి 1వ తేదీవరకు సర్వమత సామర స్యం-మనుషులంతా ఒక్కటే నినాదంతో మూడువందల పుస్తక దుకాణాలు, రెండున్నర లక్షల పుస్తకాలతో హైదరాబాద్ బుక్ ఫెయిర్ పేరున 35వ జాతీయ పుస్తక మహోత్సవం ప్రతీరోజూ మధ్యాహ్నం 2గంటల నుండి రాత్రి 8గంటల వరకు వివిధ సాహిత్య కార్యక్రమాలతో వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు జూలూరు గౌరీశంకర్ బుధవారం ఉదయం రవీంద్రభారతి ప్రాంగణం కళాభవన్‌లోని తెలంగాణ సాహిత్య అకాడమీలోని కార్యాలయం ఛాంబర్‌లో అంబేద్కర్ స్టడీ సెంటర్ ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్, ప్రముఖ సాహితీవేత్త కోట్ల వెంకటేశ్వరరెడ్డిలతో కలిసి ఏర్పాటు మీడియా సమావేశంలో ప్రసంగిస్తూ వెల్లడించారు. ఈ జాతీయ పుస్తక మహోత్సవం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర మంత్రులు కల్వకుంట్ల తారక రామారావు, డా. వి.శ్రీనివాస్‌గౌడ్, సబితా ఇంద్రారెడ్డిలతోపాటు నిరంతరం చరిత్రను వ్రాసే వర్తమాన చరిత్రకారులైన రాష్ట్రంలోని అన్ని దినపత్రికల సంపాదకులు, రథసారథులు విచ్చేయనున్నట్లు గౌరీశంకర్ తెలిపారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్‌కు 10లక్షలకుపైగా పుస్తకప్రియులు వచ్చే కేంద్రంగా శ్రీకారం చుట్టడానికి మలుపు తేవడం జరిగిందన్నారు. మనం పుట్టిన, వివాహాది నోత్సవ, వివిధ కార్యక్రమాలు తదితర వేడుకలను ఘనంగా జరుపుకొంటున్న వేళతోపాటు రాజకీయ నాయకులకు పుస్తకాలను బహుమానంగా ఇవ్వాలని జూలూరు సూచించారు. ఇక ఈ జాతీయ పుస్తక ప్రదర్శనలో వివిధ సాహిత్య కార్యక్రమాలు ప్రతీరోజు రాత్రి 6గంటల నుండి నిర్వహించనున్నట్లు, అందులో ప్రధానంగా మతసామరస్యంపై పాట-మానవ సంబంధాలు; కథకుల



సదస్సులు; నాలుగుదశాబ్దాల హైదరాబాద్ చారిత్రక వైభవంలో ప్రముఖ కవులు, రచయితలు, విమర్శకులతో సంభాషణ; హిందూ ముస్లిం రచయితలు వ్రాసిన మతసామరస్య జీవన సాహిత్యంపై కవిత్వం, ప్రసంగాలు-చర్చ; బహుభాషా విద్యార్థి సమ్మేళనం, కథకుల సదస్సు, జాతీయోద్యమంలో భిన్నమతాల దేశభక్తుల వీరోచిత గాథలు, సాహిత్యం; తెలంగాణ నవల కథల్లో కవిత్వంలో మతసామరస్య భావనలు తదితర కార్యక్రమాలుంటాయని తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్ జూలూరు గౌరీశంకర్ తెలిపారు. అనంతరం ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్ 23నుండి 31వ తేదీవరకు నిర్వహించే సాహిత్య కార్యక్రమాలను గురించి సవివరంగా తెలియజేశారు.

## 24, 25న ఎస్‌టియు వజ్రోత్సవాలు

**విద్యారంగ సేవకు పునరంకితం**

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం ఎస్‌టియు టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సదానందం గౌడ్, ఎమ్మెల్సీ అభ్యర్థి భుజంగరావు**

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** స్టేట్ టీచర్స్ యూనియన్(ఎస్‌టీయూ) ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో ఈ నెల 24,25 తేదీల్లో హైదరాబాద్‌లో వజ్రోత్సవ వేడుక సభలను నిర్వహిస్తున్నట్టు ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జి సదానందం గౌడ్ తెలిపారు. విద్యారంగ సేవకు పునరంకితం కావాలని వజ్రోత్సవ సభల్లో తీర్మానం చేయనున్నట్టు తెలిపారు. మార్చిలో జరగబోయే హైదరాబాద్-రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగనున్నట్టు తెలిపారు. వజ్రోత్సవ సభలకు సంబంధించిన వివరాలను ఆయన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం పర్వతరెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి ఎం భుజంగరావు, సంఘం కార్యదర్శి పోల్‌రెడ్డితో కలిసి బుధవారం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా సదానందం గౌడ్, భుజంగ రావు మాట్లాడుతూ ఎస్‌టీయూ సంఘం 1946లో ఏర్పడిందని స్పష్టం చేశారు. తమ సంఘానికి స్వాతంత్ర్యం రాకముందే నిజాం నవాబుల కాలంలోనే 1947 జూన్ 9 నుంచి అధికారిక గుర్తింపు కొనసాగుతోందన్నారు. ఎస్‌టీయూ మహాసభలకు ముఖ్యమంత్రులు ఎంతోమంది హాజరైన చరిత్ర ఉందన్నారు. తమ సమావేశాల్లో రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ కూడాపాల్గొన్నారని గుర్తు చేశారు. సంఘం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 24, 25 తేదిల్లో వనస్థలిపురంలో వజ్రోత్సవ సభలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వజ్రోత్సవ వేడుకల్లో మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఇంద్రకరణ్‌రెడ్డి, ఎస్ నిరంజన్‌రెడ్డి, మహమూద్ అలీ,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బి వినోద్‌కుమార్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఏపీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి పాల్గొంటారని తెలిపారు. విద్యరంగ సేవకు ఉపాధ్యాయుల శ్రేయస్సుకు తమ సంఘం చిత్తశుద్ధితో పునరంకితం అవుతుందని తెలి పారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. మార్చిలో జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభ్యర్థిగా భుజంగరావును ఎంపిక చేసినట్టు తెలిపారు. ఎన్నికల్లో తమ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచే యనున్నట్టు తెలిపారు. ఇప్పటికే మూడు ఉమ్మడి జిల్లాల్లోని అన్ని విద్యా సంస్థల్లోని ఓటర్లను కలిసి ప్రచారం నిర్వహించినట్టు తెలిపారు. తాము తప్పకుండా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. తమ సంఘం తరపున 1958లోనే ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కాళోజీ నారాయణరావు ఎన్నికయ్యారని గుర్తు చేశారు.




## ఎంపికైన సివిల్ అసిస్టెంట్ సర్జన్స్‌కు 27 నుంచి 29 వరకు కౌన్సెలింగ్

### వెంగళరావ్‌నగర్‌లోని ఐఐహెచ్‌ఎఫ్‌డబ్ల్యు కార్యాలయంలో నిర్వహణ: పబ్లిక్‌హెల్త్ డైరక్టర్ శ్రీనివాసరావు

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** వైద్య, ఆరోగ్య శాఖలోని సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు సంబంధించిన సెలక్షన్ లిస్టు విడుదలయిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా సివిల్ అసిస్టెంట్ సర్జన్లుగా పబ్లిక్‌హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో ఎంపికైన వైద్యులకు ఈ నెల 27 నుంచి 29 వరకు కౌన్సె లింగ్ నిర్వహించనున్నట్టు పబ్లిక్‌హెల్త్ డైరక్టర్ డాక్టర్ జి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మల్టీజోన్-1ను ఆప్షన్‌గా ఇచ్చిన అభ్యర్థులు ఈ నెల 27, 28 తేదిల్లో వెంగళరావ్ నగర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్యాలయంలో కౌన్సె లింగ్ నిర్వహించనున్నట్టు తెలిపారు.మల్టీజోన్-2లో 29న కౌన్సె లింగ్ నిర్వహించనున్నట్టు ప్రకటించారు. మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు ఈ ఏడాది జూన్‌లో నోటిఫికేషన్‌ను జారీ చేసింది. అనంతరం దరఖాస్తులను స్వీకరించారు. ప్రకటించిన పోస్టుల కోసం 4,803 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో నవంబర్‌లో మెరిట్‌లిస్టును ప్రకటించింది. అనంతరం సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేసిన అనంతరం అందులో 969 పోస్టులకు గానూ.. 950 మంది సెలక్షన్ లిస్టును మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సోమవారం విడుదల చేసింది. ఈ పోస్టులు డైరక్టర్ ఆఫ్ పబ్లిక్‌హెల్త్, తెలంగాణ వైద్య విధాన పరిషత్‌తోపాటు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటీవ్ మెడిసిన్(ఐపీఎం)లో ఉన్నాయి. పబ్లిక్‌హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌లో 734 పోస్టులు, వైద్య విధాన పరిషత్‌లో 209.. అలాగే ఐపీఎంలో 7 పోస్టులు మొత్తం 950 పోస్టులకు సంబంధించిన సెలక్షన్ లిస్టును రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రకటించింది. అందులో పబ్లిక్‌హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన 734 మందికి ఈ నెల 27 నుంచి 29 వరకు కౌన్సె లింగ్‌ను నిర్వహించనున్నట్టు పబ్లిక్ హెల్త్ డైరక్టర్ శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## తల్లి బాగుంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుంది: ప్రభుత్వ విప్ బాల్క సుమన్

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త:** తల్లి బాగుంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ప్రారంభించిన కేసిఆర్ న్యూట్రిషన్ కార్యక్ర మంలో పాల్గొని మాట్లాడారు. గర్భిణీ స్త్రీలలో రక్తహీనత తక్కువగా ఉం డడంతో ప్రసవ సమయంలో ఆడబిడ్డలు మృతి చెందుతున్నారని దీనికి కలత చెందిన సీఎం కేసిఆర్ ఆయన ఆదేశాల మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మం త్రి హరీష్‌రావు ప్రతిష్టాత్మకంగా ఈ న్యూట్రిషన్ కిట్ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యా ప్తంగా తొమ్మిది జిల్లాల్లో ఏకకాలంలో ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కిట్ విలువ రూ. 2 వేల వరకు ఉంటుందని, ఇందులో పౌష్టికాహారాన్ని అందించే 7వస్తువులు ఉంటాయని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీలకు, బాలింతలకు మెరుగైన వసతులను, అత్యాధునిక వైద్య పరికాలను సంక్షేమ పథకాలను పొందుపర్చడంతో ప్రసవాల రేటు పెరిగిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అదే విధంగా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆసుపత్రిలో డాక్టర్ల కొతర లేకుండా నూతన వైద్యులనునియమించేలా సీఎం దృష్టికి తీసుకెళ్తానని భరోసా కల్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ వైద్య ఆరోగ్య వ్యవస్థ పటిష్టంగా తయారైందని పేర్కొన్నారు. తెలంగాణ ఆడబిడ్డలకు ఎటువంటి సమస్య లేకుండా ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని వెల్లడించారు. కుమ్రం భీం జిల్లాలోని మారుమూల ప్రాం తాల అభివృద్ధికి ప్రతీఒక్కరు కృషిచేయాలని ఈ సందర్భంగా వివరించారు. కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలో రక్తహీనత తగ్గిటంతో పాటు పట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో సీఎం కేసిఆర్ ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. నూతన పథకం జిల్లా వ్యాప్తంగా 4018 గర్భిణీలు ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకున్నారని వారందరికి కేసిఆర్ న్యూట్రిషన్ కిట్ అందేలా చూడాలని వైద్యాధికారులను ఆదేశించారు. జడ్పీ ఛైర్మన్ కోవలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రం లోని మహిళలకు సీఎం కేసిఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, వీటిని అర్హులైన ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత ఉందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ప్రభుత్వ విప్‌ను కోరారు. ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కోనేరు కోనప్ప, ఎమ్మెల్సీ దండే విఠల్‌లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ఆడబి డ్డలకు కేసిఆర్ న్యూట్రిషన్ కిట్ ఒక వరం లాంటిదని తెలిపారు. ఈకార్యక్ర మంపై మారుమూల ప్రాంతాల్లో గిరిజనులకు అవగాహన కల్పించి ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కర్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయి, ఎంపీపీ మల్లికార్జున్ యాదవన; జడ్పిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరిగెల



న్యూట్రిషన్ కిట్‌ను బాలింతలకు అందిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

## తెగుళ్ల బారిన మిర్చి

### దెబ్బతీస్తున్న ప్రతికూల వాతావరణం భారీగా నష్టపోతున్న రైతులు

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** తెలంగాణలోని గోదావరి పరివాహక ప్రాంతంతో పాటు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో మిర్చి పంటను తెగుళ్లు దెబ్బతీ స్తున్నాయి. పంట చేతికొచ్చే సమయానికి ప్రతికూల వాతావరణ పరిస్థితులతో రైతులు భారీగా నష్టపోతున్నారు. పంట ప్రారంభంలో బాగానే ఉన్నా పలు చోట్ల కంకర తెగులు వస్తోంది. పూత దశలో నల్లతామర, గులాబీ రంగు పురు గు, వేరుకుళ్లు తెగులు, ఎండు తెగులు వంటి వ్యాధులు విజృంభి స్తున్నాయి. అయితే తెగులుళ్లు ఎక్కువగా హైబ్రిడ్ రకాలకే వ్యాపించినట్లు పలువురు రైతులు చెబుతున్నారు. నార్మల్ సీడ్స్, సెమీ హైబ్రిడ్‌ను వదలి కొత్తవాటినే రైతులు ఎంచుకుంటున్నారు. ఈ కొత్తవాటిలో చాలా రకాలు తెగుళ్లను తట్టుకో లేనివే ఉండడంతో నష్టం జరుగుతోంది. ప్రధానంగా కొత్తగూడెం జిల్లాలోని సుజాతనగర్, జూలూరుపాడుతో పాటు గోదావరి పరివాహక ప్రాంతాల్లోని మండలాల్లోనకంకర తెగులు, నల్లతామర తెగులు ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. వేరుకుళ్లు తెగులుతో మిరప మొక్క నిలువునా ఎండిపోతుంది. దీంతో పాటు ఎండు తెగులు కూడా సోకుతుందని రైతులు వాపోతున్నారు. అలాగే వేరుకుళ్లు తెగులుతో మిరప మొక్క నిలువునా ఎండిపోతుంది. టేకులపల్లి, ఇల్లందు మండలాల్లో ఈ తెగుళ్లు ఎక్కువగా కనిపిస్తోంది. పురుగు మందులు స్ప్రే చేస్తునాన తెగుళ్ల ఉధృతి ఏ మాత్రం తగ్గడం లేదని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని చ్లో మొక్కల ఎదుగుదలలో తేడా కన్పిస్తోందని అంటున్నారు. సుజాతనగర్ మండలం కోమిటిపల్లి గ్రామంలో ఒక రైతు తన 3 ఎకరాల్లో మిరప సాగు చేశారు. అయితే 70 రోజులు అయినా ఎదుగుదల లేకపోవడంతో తోట మొత్తం పీకేశారు. దీంతో 1.70 లక్షల రూపాయల పెట్టుబడని నష్టపోయినట్లు వాపో యారు. ఇదే విధంగా చుట్టు పక్కల గ్రామాల్లో కూడా తెగుళ్లతో 50లక్షల వరకూ పెట్టిన పెట్టుబడిని వదులుకోవాల్సి వచ్చిందని వాపోతూన్నారు. చర్ల మండలం మొగళ్లపల్లి, లింగాపురం, వీరాపురం, కొత్తపల్లి, చర్ల, సుబ్బంపేట్, కొయ్యూరు, మిడిసిలేరు, కొత్తగూడెం, సత్యన్నారాయణపురం, చంద్రుగొండ మండలం గుర్రాయిగూడెం, రావికంపాడు, తుంగారం, గానుగుల పాడు, బాలికుంట తదితర గ్రామాల్లో మిరప తోటలకు తెగుళ్ల ప్రభావం ఎక్కువగా ఉంది. అలాగు నాగర్‌కర్నూలు జిల్లాలో మిర్చి రైతులు తెగుళ్లతో ఆగమాగం అవుతున్నారు. ఈ ఏడు కురిసిన భారీవర్షాలకు ఎండు తెగులు, నల్లతామర తెగుళ్లు సోకాయి. జిల్లాల్లో 6,277ఎకరాల్లో మిర్చి పంటను సాగు చేయగా, ఇందులో తాం డూరు, తెల్కపల్లి, తిమ్మాజీపేట్, అహ్రాబాద్ మండలాల్లోనే 5,033 ఎకరాలు ఉండగా పంట నాటు వేసినప్పటి నుండి పూత దశ వరకూ బాగానే ఉన్నా కాయులు పట్టే సమయంలో తెగుళ్ల సోకాయి. దీంతో రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోకపోవడంతో భారీగా పంట నష్టాలను చవిచూడాల్సి వచ్చిందని రతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు. ఎండు తెగులు, నల్లతామర తెగులు సోకడంతో పురుగు మందుతు పిచికారీ చేసినా ఫలితం కనిపించడం లేదని చెబుతున్నారు.

**వరుస హిట్ సినిమాలను నిర్మిస్తున్న జీఏ2 పిక్చర్స్ , సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 18 పేజెస్.. నిఖిల్ సిద్ధార్థ, అనుపమ పరమేశ్వరన్ జోడీగా నటిస్తున్నారు. బన్నీవాసు నిర్మిస్తున్నారు. మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. ఈచిత్రం డిసెంబర్ 23న విడుదల కానుంది. ఈసందర్భంగా హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మీడియాతో మాట్లాడారు.ఆమె మాటల్లోనే..**



# నేను చేసిన లవ్‌స్టోరీస్‌లో ఇది నా ఫేవరేట్ మూవీ..

2020 లాక్‌డౌన్ టైంలో డైరెక్టర్ సూర్య ప్రతాప్‌గారు ఈ స్టోరీ చెప్పారు. ఈ కథ విన్నపుడే కూడ ఎగ్జయిటింగ్ అన్పించింది. వెంటనే సినిమా చేయటానికి ఒప్పుకున్నాను. 18పేజెస్ సినిమాకు కార్తికేయ సినిమా చేయకముందే సైన్ చేశాను.. నిఖిల్‌తో ఈ రెండు సినిమాలతో జర్నీచాలా హ్యాపీగా ఉంది.. ఈసినిమాతోపాటు కార్తికేయ సినిమా కూడ ప్యార్లల్‌గా చేశాం.. అది అడ్వెంచర్ మూవీ అయితే. ఈ మూవీ క్రేజీ లవ్‌స్టోరీ.. కార్తికేయ బిగ్ హిట్ అవ్వటంతో మా పెయిర్‌కు జనాల్లో మంచి పేరొచ్చింది. ఈ చిత్రం కూడ కార్తికేయ సినిమా లాగే అందరికీ నచ్చుతుందని అనుకుంటు న్నాను. నేను ఇప్పటి వరకు చేసిన లవ్‌స్టోరీస్ లో ఇది మా ఫేవరేట్ మూవీ.. ఈచిత్రంలో నందిని క్యారెక్టర్ చాలా టిపికల్‌గా ఉంటుంది.. ప్రస్తుతం అందరూ ఈ క్యారెక్టర్ మీద ఇంట్రెస్ట్‌చూపిస్తున్నారు. ఈ క్యారెక్టర్ మోస్ట్ ఫేవరేట్ క్యారెక్టర్. దీని గురించి ఎక్కువ చెప్పలేను.. అది సినిమా చూస్తే మీకు తెలుస్తుంది.. ప్రేమ లేకుండా ప్రపంచమే లేదు. అలాగే ఎమోషన్స్ లేకుండా లైఫ్ ఉండదు.. కాబట్టి ప్రేమ కథలు కచ్చితంగా ఉండాలి.. ఉంటాయి.. ఈ సినిమా కూడ ప్యూర్లీ 100శాతం లవ్ స్టోరీ కాబట్టి అందరికీ కచ్చితంగా నచ్చుతుంది అనుకుంటు న్నాను. ప్రస్తుతం ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్‌మీడియా ట్రెండ్ నడుస్తున్న ఇలాంటి టైంలో మొబైల్ లేకుండా చాలా మంది ఉండలేరు. అయితే సోషల్‌మీడియాలో లేకుండా అసలు మొబైల్ లేకుండా ఉండే ఒక ఇన్నోసెంట్ గర్ల్ క్యారెక్టర్‌లో నటించాను. ఈ క్యారెక్టర్ నా మనసుకు చాలా దగ్గర నిపించింది. ఇలాంటి క్యారెక్టర్‌ను డిజైన్ చేసిన ప్రతాప్‌గారికి నిజంగా హ్యాట్సాఫ్ చెప్పాలి. సుకుమార్‌గారి రంగస్థలం సినిమాలో క్యారెక్టర్ మిస్ అయినపుడు చాలా బాధపడ్డాను. మళ్లీ ఇపుడు సుకుమార్ రైటింగ్స్‌లో నా క్యారెక్టర్‌ను డిజైన్ చేయటం చాలా హ్యాపీగా ఉంది.. ఆయన రైటింగ్స్‌లో ఇది నాకు సిగ్నేచర్ క్యారెక్టర్ అవుతుంది.. ఇప్పటి వరకు విడుదలైన సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చింది. ఈసినిమా రిలీజ్ అయిన తర్వాత ఇంకా చాలా మందికి ఈ పాటలు రీచ్ అవుతాయి. అలాగే ఆ పాటలలోనే కథ ఉంది. అందరూ నన్ను డైరెక్షన్ గురించి అడుగుతున్నారు. ఈసినిమాల కమిట్‌మెంట్స్ అయిపోవాలి.. ఆ తర్వాత ఇంకా చాలా మంది దర్శకుల దగ్గర నేను టెక్నికల్‌గా ట్రైన్ అయిన తర్వాత కచ్చితంగా డైరెక్షన్ చేస్తాను. అందులోమాత్రం యాక్ట్ చేయను.

# 'రాజయోగం' ట్రైలర్ ఆకట్టుకుంటుంది: మారుతి



సాయి రోనక్, అంకిత సాహా, బిస్కి నాస్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా రాజ యోగం.. ఈచిత్రాన్ని శ్రీ నవబాలా క్రియేషన్స్ , వైష్ణవి నటరాజన ప్రొడక్షన్స్ పతాకాలపై మణి లక్ష్మణ్ రావు నిర్మిస్తు న్నారు.. ఒక వైవిధ్యమైన కథాంశంతో దర్శకుడు రామ్ గణపతి రూపొందిస్తు న్నారు.. ఈసినిమా ఈ ఈనెల 30 విడుదల కానుంది.. తాజాగా ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు మారుతి విడుదల చేశారు. ట్రైలర్ చాలా బాగుం దన్నారు. రాజయోగంలో రొమాన్స్, యాక్షన్ కామెడీ వంటి అన్ని కమర్షియల్ అంశాలున్నాయని అన్నారు. నిర్మాత మణిలక్ష్మణ్‌గారికి కంగ్రాట్స్ అని తెలిపారు. ఈసినిమా యూనిట్ అందరికీ రాజయోగం తీసుకురావాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈచిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన టీజరన, లిరికల్ సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చింది.. ట్రైలర్‌కు కూడ అన్ని కమర్షియల్ హంగులతో ఆకట్టుకుని సినిమాపై అంచనాలు పెంచేసింది.




# సెన్సేషనల్ స్పెషల్ సాంగ్ ఆఫ్ ది ఇయర్

గాడ్ ఆఫ్ మాసస్ 'నటసింహ' నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు గోపీచంద్ మలినేని క్రేజీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వీరసింహారెడ్డి'.. గతంలో ఎన్నడూ చూడని మాస్, యాక్షన్ ప్యాక్డ్ పాత్రలో ఆయన కన్పించనున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రం లోని ఫస్ట్‌సింగిల్ జై బాలయ్య , సెకండ్ సింగిల్ సుగుణ సుందరి.. స్మాషింగ్ హిట్స్‌గా నిలిచాయి.. ముఖ్యంగా సుగుణ సుందరి పాట బాలకృష్ణ డాన్స్‌లతో అంచనాలను మరోస్థాయికి తీసుకెళ్లింది.. ఇపుడు, ఆల్బమ్‌లోని ప్రత్యేక పాట కోసం సమయం వచ్చింది.. మేకర్స్ ఇప్పటికే దీన్ని ది సెన్సేషనల్ స్పెషల్ సాంగ్ ఆఫ్ ది ఇయర్ అని పిలవటం ద్వారా థమన్ మన కోసం ఎలాంటి పాటని లోడ్ చేశాడనే క్యూరియాసిటీ పెంచేసింది.. ఈ పాటను డిసెంబర్ 24న విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో బాలకృష్ణ బ్లాక్ బ్లేడజర్, కూల్ సన్ గ్లాసెస్‌లో అద్భుతంగా కన్పిస్తున్నారు. ఈపాటకు మా బావ మనోభవాలు. అనే క్యాచీ పేరు పెట్టారు. బాలయ్య రాకింగ్ చేయటం ఖాయంగా కన్పిస్తోంది. పోస్టర్ అంచనాలను మరో



స్థాయికి పెంచింది.. ఈచిత్రంలో శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. దునియా విజయ్, వరలక్ష్మీశరత్‌కుమార్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్‌లు ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది జనవరి 12న సంక్రాంతికి ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది.

# బెదురులంక 2012

కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటించిన సినిమా బెదురులంక 2012.. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం3గా రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మిస్తున్నారు.. ఈచిత్రానికి సి.యువరాజ్ చిత్ర సమర్పకులు.. క్లాక్స్ దర్శకుడు.. ఇందులో కార్తికేయ సరసన నేహాశెట్టి



హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రం చిత్రీకరణ పూర్తయింది.. ఈసందర్భంగా ది వరల్డ్ ఆఫ్ బెదురులంక అనే ఓ వీడియోను విడుదల చేశారు. ఓ పల్లెటూరిలో 2012 యుగాంతం నేపథ్యంలో జరిగే కథతో బెదురులంక 2012 చిత్రాన్ని రూపొందిస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. తాజాగా విడుదల చేసిన వీడియోలో ఆ ఊరిని, అందులో మనుషులను పరిచయం చేశారు.. అంతేకాదు ఈ వీడియోలో కార్తికేయ, నేహాశెట్టి మధ్య ప్రేమతో పాటు అజయ్‌ఘోష్, రాజ్‌కుమార్ బసిరెడ్డి, గోపరాజు రమణ క్యారెక్టర్లను కూడ పరిచయం చేశారు.. యుగాంతం వస్తుందని ఊరిలో ప్రజలు అందరూ ఎంజాయ్ చేసే విధానం నవ్వులు పూయించేలా ఉంది. నిర్మాత బెన్నీ ముప్పానేని మాట్లాడుతూ, చిత్రీకరణ పూర్తయింది, పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయన్నారు. సినిమా బాగా వస్తోందన్నారు. ప్రేక్షకులను అందరినీ నవ్వించే కొత్త తరహా చిత్రంగా ఉంటుందన్నారు. జనవరి తొలివారంలో టీజర్‌ను విడుదల చేయాలనుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు క్లాక్స్ తదితరులు మాట్లాడారు.

# ఆనంద్ దేవరకొండ 'బేబీ' సాంగ్

హీరో ఆనంద్ దేవరకొండ , నిరాజ్ అశ్విన్ , వైష్ణవి చైతన్య నటిస్తున్న కొత్త చిత్రం బేబీ... ఈ చిత్రాన్ని మాస్ మూవీ మేకర్స్ పతాకంపై ఎస్‌కెఎన్ , దర్శకు డు మారుతి సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. సాయి రాజేష్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల నేషనల్ అవార్డు అందుకున్న సాయి రాజేష్ తదుపరిచిత్రం కావటం సిని మాకు ప్లస్... రీసెంట్‌గా చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈచిత్రం త్వరలో



విడుదలకు సిద్ధమవుతోంది.. తాజాగా ఈచిత్రం నుంచి ఫస్ట్‌లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు.. బ్యూటిఫుల్‌సాంగ్‌గా ఆకట్టుకుంటోంది.. ఈసినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# డిజిటల్ ప్రీమియర్‌కు రెడీ



అడివి శేష్ హీరోగా హిట్ 2 ఇటీవల థియేటర్లలో విడుదలైన సంగతి తెలిసిందే. ఈచిత్రం ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకుంది.. అంతేకాదు బాక్సాఫీసు వద్ద మంచి వసూళ్లను రాబట్టుకుంది.. శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్‌లో మీనాక్షిచౌదరి హీరోయిన్‌గా నటించింది. ఇప్ప టికే ఈసినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈచిత్రం జవనరి మొదటి వారంలో ప్రేక్షకుల ముందుకు రానుంది. అధికారికంగా త్వరలో రిలీజ్ డేట్‌ను ప్రకటించ నున్నారు. వాల్ పోస్టర్ పతాకంపై ఈచిత్రాన్ని రూపొందింది.. ఈచిత్రానికి ఎంఎం శ్రీలేఖ సంగీతం అందించారు. రావు రమేష్, కోమలి ప్రసాద్, ఆదర్శ్ బాలకృష్ణ, సుహాస్ తదితరులు నటించారు.

# దేవుడికి డైలీ థాంక్స్ చెప్పుకుంటా

**మాస్ మహారాజా రవితేజ, త్రినాధరావు నక్కిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ధమాకా... ఈచిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిసోతనంది.. టీజీ విశ్వప్రసాద్ భారీగా నిర్మిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై రూపొందుతోది. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత. ఈచిత్రం ఈనెల 23న విడుదల కానున్న సందర్భంగా హీరోయిన్ శ్రీలీల మీడియాతో మాట్లాడారు.**

**ధమాకా ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

దర్శకుడు త్రినాధరావుగారు తన గత చ్రిరం హలో గురు ప్రేమకోసమే .. చిత్రంలో ఓ పాత్ర కోసం నన్ను సంప్రదించారు. అపుడే రచయిత ప్రసన్నకూడ పరిచయం అయ్యారు. కానీ కొన్ని కారణాల వల్ల అది కుదరలేదు.. పెళ్లి సందడి విడుదల కాకముందే ధమాకా కథ చెప్పారు.. కథ చెప్పిన పది నిముషాలకే ప్రాజెక్టుచేస్తానని చెప్పాను.



**తక్కువ టైంలోనే రవితేజ సరసన నటించే అవకాశం అందుకున్నారు కదా. ఎలా ఫీలవుతున్నారు?**

గ్రేట్ ఫీలింగ్.. రాఘవేంద్ర రావు గారి సినిమాతో లాంచ్ కావటం తర్వాత రవితేజగారితో ధమాకా లాంటి బ్యూటిఫుల్ ప్రాజెక్టు చేయటం చాలా లక్కీగా ఉంది.. రోజూ దేవుడికి థాంక్స్ చెప్పుకుం టాను.. మొదటి సినిమా అంతా కొత్తవారితో జరిగి పోయింది.. రెండో సినిమా రవితేజగారు లాంటి స్టార్ హీరో కావటంతో మొదట చాలా టెన్షన్ పడ్డా.. మొదట్లో మాట్లాడటానికి కూడ ఇబ్బంది పడేదాన్ని. అయితే ఆయనతో పనిచేస్తుంటే కాన్ఫిడెన్స్ వచ్చింది. ఆయన చాలా మోటివేట్ చేస్తారు. ఆయనతో పనిచేయటం ఒక కంఫర్ట్ ఉంటుంది. సెట్‌లో చాలా సపోర్ట్‌చేస్తారు. ఆయనకు నేను పెద్ద ఫ్యాన్‌ను.. విక్రమార్కుడు డ్యూయల్ రోల్ ఎంత అవుట్ స్టాండింగ్‌గా చేశారో. ధమాకాలోఅంతే అద్భుతంగా చేశారు.

**దర్శకుడు త్రినాధరావు గత చిత్రాలు చూశారా?**

చూశా.. నేను లోకల్, పాటలు బెంగళూరులో ఉన్నపుడు తెగ వినేదాన్ని. అందులో కీర్తిసురేష్ గారి పాత్ర నాకు చాలా ఇష్టం.. ఇపుడు ఆయనతో వర్క్‌చేయటం చాలా ఆనందంగా ఉంది.. ఆయన చాలా పాజిటివ్ పర్సన్.

**ఈ చిత్రంలో మీపాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో ప్రణవి అనే పాత్రలో కన్పిస్తా.. డబుల్ రోల్‌తో ట్రావెల్ అయినపుడు ఒక కన్ఫ్యూజన్ ఉంటుంది.. ఇద్దరూ ఇష్టం అంటే. ముగింపు ఎలా ఉంటుందనేది ఇందులో ట్విస్ట్ ఫ్యాక్టర్..

**ఈచిత్రం షూటింగ్‌లో మీ స్వీట్ మెమోరీస్ గురించి?**

స్పెయిన్‌లో జింతాక్ పాట షూట్ చేసినపుడు రేపుషూటింగ్ అనగా నా కాస్ట్యూమ్స్ బ్యాగ్ పోయింది.. చాలా టెన్షన్ పడ్డాను. అయితే మేం ఉండే లొకేషన్ నుంచి మూడు గంటలు ప్రయాణించి మా డిఓపి , డైరెక్టర్ వేర్వేరు ప్రదేశాలకు వెళ్లి అక్కడ నా కోసం షాపింగ్ చేసి అక్కడ నుంచి ఫొటో పెట్టి ఓకే చేశారు. మా ఫ్యామిలీ మెంబర్స్ నా కోసం షాపింగ్ చేస్తున్నట్టు అన్పించింది.. అదొక మంచి క్యూట్ మూమెంట్.

**ధమాకా నిర్మాతల గురించి?**

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాతలు చాలా ఆప్యాయంగా చూసుకున్నారు. కొన్ని సందర్భాల్లో మోరల్ సపోర్ట్ ఇచ్చారు.. మన అమ్మాయి అనే వైబ్ ఇచ్చారు. వారి నిర్మాణంలో సినిమా చేయటం చాలా ఆనందంగా ఉంది.. ధమాకాకోసం చాలా ఎక్సయిటెడ్‌గా ఎదురుచూస్తున్నాఉ. అదే సమయంలో లోపల చిన్న నెర్వస్ నెస్ కూడ ఉంది. (నవ్వుతూ).

**కొత్త సినిమాలు?**

బాలకృష్ణగారు, అనిల్ రావిపూడి సినిమా ఇటీవలే షూటింగ్ స్టార్ట్ అయ్యింది. అలాగే బోయపాటి , రామ్‌గారి సినిమా కూడ చేస్తున్నాను.. వైష్ణవ్‌తేజ్‌గారితో చేస్తున్న సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యింది. అలాగే వారాహి ప్రొడక్షన్‌లో ఒక సినిమా చేస్తున్నాను. నితిన్‌గారితో ఒక సినిమా చేస్తున్నాను. ఇంకొన్ని సినిమాలు ఉన్నాయి.. నిర్మాణ సంస్థలు ప్రకటిస్తాయి.

# మూవీ ఎండింగ్ అలా గుర్తుండిపోతుంది:

**జీఏ2 పిక్చర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 18 పేజెస్.. నిఖిల్ సిద్ధార్థ, అనుపమ పరమేశ్వరన్ జోడీగా నటిస్తున్నారు. బన్నీవాసు నిర్మిస్తున్నారు. మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. ఈచిత్రం డిసెంబర్ 23న విడుదల కానుంది.ఈ సందర్భంగా ఆయనతో ఇంటర్వ్యూ విశేషాలు..**

**కుమారి 21 బ్లాక్ బస్టర్ తర్వాత ఇంత గ్యాప్ ఎందుకు వచ్చింది?**

తొలి చిత్రం 'కరెంట్' అయ్యాక సుకుమారి గారి టీంలో రైటింగ్‌లో జాయిన్ అయ్యాను. ఈ ప్రాసెస్‌లో కుమారి 21 ఎఫ్ థాట్ వచ్చింది.. సుకుమార్ గారికి, నేను ఆ సినిమా చేసేసి బ్లాక్ బస్టర్ అయ్యాక 'రంగస్థలం' సినిమాచేస్తే నాకు ప్లస్ అవుతుందని రంగస్థలం, పుష్పసినిమాలు చేశాను. సుకుమార్‌గారితో ట్రావెల్ నేనుచాలా విషయాలు నేర్చుకోవటానికి ఉపయోగపడింది.

**కుమార్ 21 ఎఫ్ తర్వాత ఈ కథను ఎంచుకోవటానికి కారణం ఏంటి?**

ఈ కథ కేరెక్టర్స్ , జర్నీ అండి.. వాళ్ల ప్రపంచంలోకి వెళ్తాము.. అన్ని రకాల ఎమోషన్స్ దీనిలో కలిసి ఉంటాయి. అందుకు నేఏను ఈ కథను ఎంచుకున్నాను.

**ఇది ఎలాంటి లవ్‌స్టోరీ?**

ఇది ఫీల్ గుడ్ లవ్ స్టోరీ. ఒకటే కాదండి... దీనిలో బోలెడన్ని ఎమోషన్స్ ఉన్నాయి. సినిమా చూస్తున్న రెండు గంటలు మాత్రం ఆడియెన్స్ వాళ్లని వాళ్లే క్వశ్చన్ చేసుకుంటారు. ఈసినిమాలో ఫీలింగ్ ఉంటుంది కనెక్టివిటీ ఉంటుంది.. ఫన్ ఉంటుంది. ఏమి జరుగుతుందా అన చిన్న థ్రిల్లింగ్ ఉంటుంది.. సినిమా ఎండింగ్ మాత్రం అలా గుర్తుండిపోతూ బయటకు వస్తారు.

**కార్తికేయ2 తర్వాత నిఖిల్ ఫేమ్ మారిపోయింది.. సో ఈ కథలో ఎలాంటి మార్పులు చేశారు.?**

కథని కథలానే ట్రీట్ చేస్తాం అండి.. మేం స్ట్రాంగ్ నమ్మేది కథను మాత్రమే.. నా గురువు సుకుమార్ అన్నయ్య నేర్పించింది ఏంటి అంటే ఇక్కడ కథే గొప్పది. నిఖిలన



ఇపుడు పాన్‌ఇండియా స్టార్ అయ్యాడు కాబట్టి నేను ఖచ్చితంగా కొన్ని మార్పులు చెయ్యాలి కానీ అవి కథా పరంగా చేయలేదు.. అలాగే నిఖిల్ కూడ నేను పాన్ ఇండియా స్టార్ అయినా కానీ, నాకు ఏ కథ చెప్పారో ఆ కథే తియ్యాలి ప్రతాప్.. అనేవాడు..

**మైత్రీ మూవీలో ప్రాజెక్టు అనౌన్స్ చేశారు కదా.. అది చెప్పండి?**

మైత్రీలో ఎప్పటి నుంచో సినిమా చేయాల్సి ఉంది.. నెక్ట్స్ మైత్రీలో ఉండొచ్చు. అలానే సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో కూడ ఒక సినిమా చేయాల్సి ఉంది. సుకుమార్‌గారు దగ్గర 5 కథలు తీసుకున్న వాటిలో రెండు అయ్యాయి. మిగతా మూడు కథలు ఇంకా చెయ్యాలి... అలానే నేను రాసిన ఒక కథ కూడ ఓకే అయ్యింది.


**ట్రైలర్‌లో కొంచెం కథ చెప్పేశారు. అలా ఊహించిన వాళ్లకు కూడ ఈసినిమా సర్‌ప్రైజింగ్‌గా ఉంటుందా?**

మనం ఒక జిలేబీ తింటున్నపుడు అది మనకు తెలుసు.. జిలేబి తియ్యగుంటుందన కూడ తెలుసు.కానీ జిలేబి తిన్న తర్వాత దాన్ని ఆస్వాదిస్తాం.. స్వీట్‌నెస్ ఉంటుంది.. చూశావా అంటే .. సినిమా కథ వాళ్ల అనుకున్నది ఉండొచ్చు.. కానీ ఆ జర్నీ ఇంపార్టెంట్ .అదే నేను సినిమా ట్రైలర్‌లో చూపించాను.. క్లియర్‌గా

**గీతా ఆర్ట్స్ సంస్థ గురించి?**

గీతా ఆర్ట్స్‌లో చేయటం నిజంగా ఒక హానర్.మీరు ఎక్కడ చేస్తున్నారు. అని బయట అడిగినపుడు గీతా ఆర్ట్స్‌లో చేస్తున్నాం. అంటే మనకు ఒక గౌరవం వస్తుంది.. అలాగే గీతా ఆర్ట్స్‌కు ఒక కథ తీసుకొచ్చినపుడు కథకు సంబంధించి మీరు కాంప్రమైజ్ అయినా, వాళ్ల అవ్వనివ్వరు.. అరవింద్ గారు , వాసుగారు ప్రొడక్షన్ చాలా బాగా ప్లాన్ చేసు కుంటారు.

# గడ్డంతోనే అనుకున్నది సాధించింది !



ముఖంపై చిన్న మచ్చ ఉంటేనే ఓర్చుకోలేని అమ్మాయిలు.. అవాంఛిత రోమాలుంటే అంగీకరిస్తారా? ఆత్మన్యూనతకు గురవుతారు. వాటిని నలుగురికీ కనిపించకుండా దాచేస్తారు. లేదంటే ఎప్పటికప్పుడు తొలగించుకుంటారు. అంతేనా..

ఈ క్రమంలో తమ శరీరాన్ని తాము అసహ్యించుకునే వారూ లేకపోలేదు. లాస్ ఏంజెల్స్‌కు చెందిన దకోటా కూక్ కూడా ఇదే సమస్యతో బాధపడేది. టీనేజ్ వయసు నుంచే హిర్సుటిజం సమస్యతో బాధపడుతోన్న ఆమెను అవాంఛిత రోమాల సమస్య ఎక్కువగా వేధించేది. దీనికి తోడు అధిక బరువు తనను ఇబ్బంది పెట్టేది. అయినా ఈ ప్రతికూలతల్ని ఎదిరించి.. తాను కోరుకున్న మోడలింగ్‌లోకి అడుగుపెట్టిందామె. మనలో ఏ సమస్య ఉన్నా, ఏ లోపమున్నా స్వీయ ప్రేమతో ముందుకు సాగితే సాధించలేనిదంటూ ఏదీ లేదని నిరూపిస్తోన్న దకోటా స్ఫూర్తి తెలుసుకుందాం.

లాస్ ఏంజెల్స్‌కు చెందిన దకోటాకు టీనేజ్ వయసు నుంచే హిర్సుటిజం అనే సమస్య ఉంది. ఫలితంగా తన ముఖం, శరీరంపై అవాంఛిత రోమాలు ఎక్కువగా పెరిగేవి. 13 ఏళ్ల వయసులో ఈ సమస్యను గుర్తించిన ఆమె. ఎంతో ఆత్మన్యూనతకు, అభద్రతా భావానికి లోనైంది ఈ క్రమంలోనే తరచూ బ్యూటీ పార్లర్లో వ్యాక్సింగ్ చేయించుకునేది. మరోవైపు రోజూ రెండుమార్లు ఇంట్లోనే షేవింగ్ చేసుకునేది. ఒక దశలో ఇవీ తన చర్మంపై ప్రతికూల ప్రభావం చూపాయంటోంది దకోటా.

**'మోడల్‌ని కాలేనేమో' అనుకున్నా! ..** 'నాకు మోడలింగ్ అంటే చాలా ఇష్టం. అయితే నా శరీరాన్ని చూసుకున్న ప్రతిసారీ ఈ లక్ష్యాన్ని చేరుకోలేనేమో అనిపించేది. గడ్డంపై పెరిగే వెంట్రుకలు నన్ను ఒక రకమైన అభద్రతా భావంలోకి, తీవ్ర ఒత్తిడిలోకి నెట్టేసేవి. వీటిని దాచడానికి తరచూ ఇంట్లోనే షేవింగ్ చేసుకోవడంతో పాటు వ్యాక్సింగ్ కోసం వారినికోసారి పార్లర్‌కి వెళ్లేదాన్ని. అయితే వీటి వల్ల చర్మంపై ఎర్రటి దద్దుర్లు, ర్యాషెస్.. వంటివి వచ్చేవి. వీటిని మేకప్‌తో కవర్ చేయడానికి తాపత్రయపడేదాన్ని. ఇక మరోవైపు నాకున్న సమస్య కారణంగా సమాజం నుంచి కూడా వివక్ష ఎదుర్కొన్నా. ఈ ప్రతికూల పరిణామాలన్నీ ఒక దశలో నా శరీరాన్ని నేనే అసహ్యించుకునేలా చేశాయి. ఈ నెగెటివిటీలోనే సుమారు పదేళ్ల సమయం వృథాగా గడిచిపోయింది.' అంటూ చెప్పుకొచ్చింది దకోటా.

**ఫ్రెండ్ సలహా పనికొచ్చింది...** అయితే ఇలాంటి ప్రతికూల ఆలోచనల్లో మునిగిపోయిన దకోటా.. తన స్నేహితురాలిచ్చిన ఓ సలహాతో మనసు మార్చుకొని సానుకూలత దిశగా అడుగేశానంటోంది. 'అవాంఛిత రోమాల సమస్యకు తోడు అధిక బరువుతో నా జీవితం ప్రశ్నార్థకంగా మారిన సమయంలో నా కుటుంబం, స్నేహితులే నాకు అండగా నిలిచారు. తమ మాటలు, చేతలతో నాలో సానుకూల ఆలోచనలు నింపారు. ఈ క్రమంలోనే 'నువ్వు గడ్డంతోనే ఫ్యాషన్ షోలో ఎందుకు పాల్గొనకూడదు?' అని ఓసారి నా ఫ్రెండ్ ఒకరు అడిగారు. ఇదివరకు ఎప్పుడూ నాకు అలాంటి ఆలోచన రాలేదు. కానీ తన మాటలు నాలో ఆసక్తి రేకెత్తించాయి. ఇక అప్పట్నుంచి నా మనసు మార్చుకున్నా.. నా శరీరాన్ని నేను ప్రేమించడం మొదలుపెట్టా. రేజర్, వ్యాక్సింగ్ పక్కన పెట్టి.. పెరిగే గడ్డాన్ని, అవాంఛిత రోమాల్ని ప్రేమించడం నేర్చుకున్నా. ఈ ఆత్మవిశ్వాసంతోనే న్యూయార్క్ ఫ్యాషన్ వీక్‌తో పాటు పలు ఫ్యాషన్ షోలు, సర్కస్ షోస్, టివి కార్యక్రమాల్లో పాల్గొన్నా. ఈ జీవితం చాలా చిన్నది. అనవసరమైన ఆలోచనలతో సమయం వృథా చేసుకోకుండా సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలన్న విషయం తెలుసుకున్నా. అప్పుడే మన బాహ్య సౌందర్యంతో పని లేకుండా మనం అనుకున్నది సాధించగలం.. నా జీవితం నుంచి నేను నేర్చుకున్న పాఠమిదే' అంటూ తన మాటలతోనూ నేటి యువతలో స్ఫూర్తి నింపుతోంది దకోటా. ప్రస్తుతం గడ్డంతోనే బయట కనిపించడానికి, షోలో పాల్గొనడానికి, ఫొటోలకు పోజులివ్వడానికి తాను వెనకాడకపోవడం ఆమె ఆత్మవిశ్వాసానికి నిదర్శనం అని చెప్పొచ్చు.

ఇలా తనొక్కర్తే కాదు. బ్రిటిష్ సెలబ్రిటీ హర్నామ్ కౌర్, కేరళకు చెందిన శైజ. వంటి వారు కూడా తమ మీసాలు, గడ్డాలతో బాడీ పాజిటివిటీని చాటుతూ సోషల్ మీడియాలో పాపులారిటీ సంపాదించారు. ఇలాంటి హార్మోనల్ సమస్యలున్న ఎంతోమంది మహిళల్లో స్ఫూర్తి నింపుతున్నారు. ❑

## 7వ పాశురం

కీశుకీశెన్ఱెంగుమ్ ఆనై చ్చాత్తన్, కలన్దు
పేశిన పేచ్చరవమ్ కేట్టిలైయో పేయ్ప్పెణ్ణే !
కాశుమ్ పిఱప్పుమ్ కలకలప్ప కైపేర్తు,
వాశనఱుంగుళల్ అయ్చ్చియర్, మత్తినాల్
ఓశైప్పడుత్త త్తయిరరవమ్ కేట్టిలైయో !
నాయగప్పెణ్ పిళ్లాయ్! నారాయణన్ మూర్తి,
కేశవన్నైప్పాడవుమ్ నీకేట్టే కిడత్తియో,
తేశముడైయాయ్! తిఱవేలో రెమ్బావాయ్



## తిరుప్పావై

**భావం:** 'పేయ్‌ప్పెణ్ణే' అంటే పిచ్చి పిల్లా! అని అర్థం మిగిలిన భగవద్భక్తులతో కలువకుండా ఒంటరిగా భగవంతుని అనుభవించుటయే పిచ్చితనం. గోపిక అట్టి పరిస్థితిలో ఉన్నది. కనుక అది తగదు. అందరితో కలువుమని పిలుస్తుంది ఆండాళ్. చాలామందిని చూస్తుంటాం. భగవంతుని అనుగ్రహమంతా తమపైనే పడిపోవాలని తమకొక్కరికే బోలెడంత భక్తి ఉన్నట్లు, పక్కనున్న వారందరినీ తోసేస్తుంటారు. అది తప్పు. ఇంకా కొందరు ఆచార్యుల వద్ద అందరి గురించి ఏదో ఒక విధంగా చెడు మాటలు చెప్పి వారు మనకొక్కరికే సొంతం అయిపోవాలనీ ఆలోచిస్తుంటారు. ఇలా చేసే వాళ్లంతా పిచ్చివాళ్లే. ఇంకా పైగా బుద్ధి పూర్వకంగా కావాలని తెలిసే ఇలా ప్రవర్తిస్తే అండాళ్‌కు బుద్ధి పూర్వకంగా కావాలని తెలిసే ఇలా ప్రవర్తిస్తే ఆండాళ్‌కు ఇష్టముంటుందా!

**ఫలం:** జ్ఞానంతో కూడిన భక్తి ❑

# అందంగా క్రిస్మస్ అల్లం కేకులు








క్రిస్మస్ అంటే కేకుల పండగ అని తెలుసుకదా! అయితే అల్లంతో చేసిన జింజర్ బ్రెడ్‌హౌస్ కేకులు ఈ పండగ ప్రత్యేకం. విదేశాల్లో అయితే ప్రతి ఇంట్లోనూ ఈ జింజర్ బ్రెడ్‌హౌసులనీ, జింజర్ బ్రెడ్‌మాన్ ఎంతబాగా చేశారు అనే దానిపై పోటీలు కూడా పెట్టుకుంటారు. ఇంటిల్లిపాది ఈ బ్రెడ్‌బౌస్ కేకులని వీలైనంత అందంగా అలంకరిస్తారు. నిజానికి క్రిస్మస్ సెలవులకి అతిగా తిన పొట్ట పాడుచేసుకోకుండా అల్లం ఉపయోగపడుతుందని ఈ జింజర్ బ్రెడ్ సంస్కృతి వచ్చిందట. ఈ సంస్కృతి మన దేశంలోనూ వ్యాపించి ఇక్కడా ఈ కేకులని పోటీపడి అందంగా చేస్తున్నారు.

















# కొత్త స్టైల్ చేయించుకుంటున్నారా?

జుట్టు పొడవు మాత్రమే తగ్గించు కోవాలనుకుంటున్నారా? అయితే కాస్త పనితనం తెలిసిన వారెవరైనా సరిపోతారు. పూర్తి స్టైల్‌నే మార్చేసుకోవాలంటే మాత్రం చేయి తిరిగిన నిపుణులను ఆశ్రయించాల్సిందే. ఒకట్రెండు రోజులు ఆలస్యమైనా ఫర్లేదు. కానీ. కోరిన లుక్ ఇచ్చే వాళ్ల గురించి తెలుసుకున్నాకే ముందు కెళ్లండి.

- మీరొకటి అనుకుంటారు. స్టైలిస్ట్‌కి వివరిస్తారు. తీరా పూర్తయ్యేసరికి అనుకున్నట్లు రాదు. అప్పుడు తల పట్టుకున్నా లాభం ఉండదు. ఒకటి.. మీ మనసులో ఏముందో చెప్పగానే అందరూ అర్థం చేసుకోవాలని లేదు. రెండు.. మీ వివరణలోనూ లోపాలుండొచ్చు. ఈ బాధ తప్పాలంటే స్టైలింగ్‌కు సంబంధించి ఫొటోలు దగ్గరుంచుకోవాలి.
- మీకో స్టైల్ బాగా నచ్చింది. చూడటానికి నచ్చితే సరిపోతుందా? మీకూ నప్పాలిగా! కాబట్టి, స్టైలిస్ట్ సలహా కోరండి. మీ ముఖాకృతికి సరిపోతుంది. అంటే భేషుగ్గా చేయించేసుకోవచ్చు. అలాగే కేశ సంరక్షణకు సంబంధించి ఏవైనా ప్రశ్నలడిగారనుకోండి. నిజాయితీగా సమాధానాల్వివండి. అప్పుడే మీకనుకూలమైన సులువుగా మేనేజ్ చేసుకునే స్టైల్ చేయగలరు.
- లుక్‌లో కొత్తదనం కావాలి. కానీ పొడవు తగ్గడం నచ్చదు చాలామందికి. ఆ విషయాన్నీ ముందే చెప్పేయండి. కొందరు గతంలో చేయించుకున్నప్పుడు బాగుందని మళ్లీ మళ్లీ అక్కడికే వెళుతుంటారు. ఏదైనా తేడా వస్తే. పోయినసారి బాగా చేశావ్. ఇప్పుడేంటి చెడగొట్టావ్ అంటూ గొడవ పడతారు. రోజూ వాళ్లెంత మందికి స్టైల్ చేస్తుంటారు. ఎప్పుడో మీకు చేసింది ఇంకా ఎలా గుర్తుంటుంది? అందుకే మీకు నచ్చినప్పుడే కొన్ని ఫొటోలు తీసుకోవాలి. స్టైలింగ్‌కి ముందే వాటిని చూపిస్తే.. ఈ సమస్యలుండవు.
- స్టైల్ చేయించుకున్నప్పుడు బాగానే కనిపిస్తుంది. తీరా తలస్నానం చేశాక లుక్ మారిపోతోందంటారు చాలామంది. అదెప్పుడూ అలాగే కనిపించాలన్నా ఏ జాగ్రత్తలు తీసుకోవాలో ముందే స్టైలిస్ట్‌నే కనుక్కుంటే సరి. ❑



### చెలి చిట్కా



కాయగూరలు తరిగే చాకు మొండిగా తయా రైందా.. దాన్ని కాసేపు వేడి చేయండి. ఆపై ఉప్పుతో రుద్దండి. పదునుగా తయారవుతుంది.

# మంచి వ్యాపకముంటే భయముండదు!

వ్యథ



**డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,**
సైకాలజిస్టు

**ప్రశ్న:** నన్ను మరణ భయం వెంటాడుతోంది. రాత్రి పగలు అన్న తేడా లేకుండా భయం ఆవహిస్తోంది. పత్రికల్లో చావు వార్తలు చూసినా టివిల్లో అలాంటి వార్తలు విన్నా తీవ్రమైన ఆందోళన కలుగుతోంది. పుట్టిన వారు గిట్టక మానరు, చావు ఎప్పటికైనా తప్పదు అని సరిపెట్టుకుందామన్నా ఆలోచనలు తగ్గడం లేదు. బంధువులు, స్నేహితులు, తెలిసినవారు ఎవరైనా చనిపోయారని తెలిస్తే భయాందోళనలు కలుగుతున్నాయి. ఒక్కోసారి ఇలాంటి వార్తలు విన్న వెంటనే బాత్‌రూంకు పోవలసివస్తున్నది. దీంతో తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నాను. నా వయస్సు 68 ఏళ్ళు. టీచర్‌గా ఉద్యోగం చేసి రిటైరయ్యాను. నాకు ఇద్దరు కుమారులు. ఇద్దరూ చదువుకుని, ఉద్యోగాలు చేసుకుంటున్నారు. ఇద్దరికీ పెళ్ళిళ్ళు అయి, పిల్లలు ఉన్నారు. పెద్దబ్బాయి ఢిల్లీలోను, చిన్నబ్బాయి కోల్‌కత్తాలోను ఉంటున్నారు. ఎప్పుడో ఆరునెలలకో లేక ఏడాదికో వచ్చి రెండు మూడు రోజులు ఉండి వెళ్లి పోతుంటారు. రెండేళ్ల క్రితం మావారు గుండెపోటుతో మరణించారు. నేను ఒక్క దానినే ఒంటరిగా ఉంటున్నాను. పెద్ద ఇల్లు, బ్యాంకు బ్యాలెన్సు, నెలనెలా పెన్షన్ వస్తుంది. రెండు మూడు రోజులకు ఒక సారైన పిల్లలు ఫోన్‌లో మాట్లాడుతుంటారు. సమస్యలు ఏవీ లేవు. రోజంతా ఇంట్లో పనిమనిషి ఉంటుంది. ఇంటి పనులు, వంటపని చేసి రాత్రి వెళ్ళిపోతుంది. అయినా ఏదో తెలియని బాధ. భయం వెంటాడుతున్నది. నాకు రక్తపోటు, మధుమేహం ఉంది. మందులు వాడుతున్నందున నియంత్రణలో ఉన్నాయి. అయినా రాత్రి త్వరగా నిద్రపట్టదు. ఆలస్యంగా నిద్రపోయినా మూడు నాలుగు గంటలు కూడ నిద్రపోలేకపోతున్నాను. నిద్రలో కూడ చావుకు సంబంధించిన కలలు వస్తుంటాయి. ఒక్కోసారి స్వర్గం, నరకం అక్కడి పరిస్థితులు కలల్లో కనిపిస్తుంటాయి. పిల్లలకు చెపితే ఒంటరిగా ఉండొద్దని, తమ వద్దకు వచ్చేయమని అంటున్నారు. అయితే ఉన్న ఇల్లు, ఊరు వదిలి వెళ్లడానికి మనసు సమ్మతించడం లేదు. ఒక్కోసారి ఒళ్లంతా చమట పట్టి తడిచి పోతుంది. కొన్ని సందర్భాలలో శ్వాసతీసుకోవడం కష్టమనిపిస్తుంది. వారంలో మూడు నాలుగు రోజులైనా తలనొప్పి వస్తోంది. అయితే మాత్రలు వేసుకుంటే తగ్గిపోతుంది. జీవితం పట్ల చక్కని అవగాహన, జ్ఞానం, వివేకం ఉన్న నాలో ఈ భయం ఎందుకు కలుగుతున్నదో అర్థం కావడం లేదు. నేను జీవితంలో అన్ని అనుభవించాను. పిల్లలను పెంచి విద్యా బుద్ధులు నేర్పి జీవితంలో స్థిరపడటానికి తోడ్పడ్డాను. వారూ పిల్లాపాపలతో హాయిగా ఉన్నారు. ఈ దశలో నేను చనిపోయినా సంతృప్తిగానే ఉంటుందని తెలుసు. అయినా అర్థం లేని చావు భయం నన్ను వెంటాడటం విచిత్రంగా ఉంది. ఈ భయం, ఆందోళన నుంచి బయట పడేమార్గం చెప్పండి.

**- ఒక సోదరి, తిరుపతి.**



**జవాబు :** అమ్మా, ఉత్తమమైన ఉపాధ్యాయవృత్తిలో సేవలు అందించిన మీకు ఇలాంటి భయం కలగడం ఆశ్చర్యంగానే ఉంటుంది. విద్య, వివేకం, అనుభవం, సంపద, సుఖాలు ఎన్ని ఉన్నా మానసిక సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. దీనికి పరిస్థితులు, పరిసరాలు, జన్యువులు, హార్మోన్లు ఇతర అంశాలు కారకాలుగా పరిణమిస్తాయి. చావు భయం ఎప్పుడో ఒకప్పుడు అందరిలోను కలగవచ్చు. అయితే నిరంతరం వెంటాడటం మాత్రం రుగ్మతల లక్షణంగా భావించాలి. మీ సమస్యను స్థూలంగా చెప్పాలంటే ధానటోఫోబియా అంటారు. దీనికి స్పష్టమైన కారణాలు చెప్పలేం. అయితే అన్ని పరిస్థితులు కలిసి ఈ సమస్యకు దారి తీసి ఉంటాయి. ఒంటరితనం, భర్తమరణం, వయస్సు, రక్తపోటు, మధుమేహం, వృద్ధాప్యం వల్ల కలిగే హార్మోన్ల సమతుల్యత తదితర అంశాలు ఇందుకు కారణమై ఉంటాయి. ఈ సమస్య కూడా ఇతర ఫోబియాలాగే బాధిస్తుంటుంది. అకారణంగా, అసంబద్ధంగా, అర్థం లేకుండా కలిగే భయాన్ని ఫోబియాగా చెప్పవచ్చు. లేని పోని ఊహాత్మక భయం అని కూడ అనవచ్చు. ఈ మరణ ఫోబియా ఉన్న వారిలో చనిపోతామేమో అన్న భయం ఎక్కువగా ఉంటుంది. చావు వార్తలు విన్నా, చని పోయిన వారిని చూసినా ఎక్కువ అవుతుంటుంది. కొంద రికి అలాంటి కలలు వస్తుంటా యి. నిరంతరం భయం, ఆందోళన, వ్యాకులత కలుగు తుంటుంది. చేతులు, కాళ్ళు, శరీరంలో అప్పుడప్పుడు చెమటపడు తుంది. పెదాలు తడారిపోయి దాహం ఎక్కువ వేస్తుంది. గుండె వేగంగా కొట్టుకుంటుంది. తరచు తల నొప్పి వస్తుంది. అలసట, నిస్సత్తువ ఆవహిస్తుంది. నిద్ర సమస్యలు తలెత్తుతాయి. కొందరిలో డిప్రెషన్ కూడ ఉండే అవకాశాలు ఉన్నాయి. మీలో వివేకం ఉంది. కాబట్టి ప్రత్యేకంగా సలహాలు అవసరం లేదు. అయితే మనసును నియంత్రించుకోడానికి, హార్మోన్ల సమతుల్యత కోసం సైకోథెరపి, మందులు అవసరం. కాబట్టి మీరు తక్షణం సైకాలజిస్టును కలసి సైకోథెరపీ చేయించుకోండి. మంచి వ్యాయామం, వ్యాపకం, అభిరుచి, స్నేహ సంబంధాలు మెరుగు పరచుకోండి. యోగ, ధ్యానం కూడా చాలా ఉప యోగకరం అన్నది గుర్తించండి. కొద్ది రోజుల్లో మీ సమస్య తగ్గిపోతుంది. ఒక వేళ తగ్గకపోతే సైకియాట్రి స్టును కలసి మందులు వాడుతూ సైకోథెరపి, జీవనశైలి మార్పులను కొనసాగిస్తే తప్పక తగ్గిపోతుంది. ❑

# వెచ్చదనాన్నిచ్చే వేరుశనగ..

కొంత మంది పిల్లలకు చలికాలం వచ్చిందంటే చాలు. జలుబు, దగ్గు, ఒళ్లు వెచ్చబడుతుంది. ఇంక అమ్మలకు కాళ్ల పగుళ్లు, శరీరమంతా పొడారి దురద వంటి సమస్యలతో బాధపడుతుంది. ఇలా కాకుండా,



ఇంటిల్లపాదీ ఆరోగ్యంగా ఉండాలంటే ఏం చేయాలో నిపుణులు సూచిస్తున్నారిలా..

ఈ కాలంలో వచ్చే అనరోగ్యాలన్నింటికీ చెక్ చెప్పాలంటే వ్యాధినిరోధక శక్తిని పెంచుకోవడమొక్కటే మార్గం కాలాలకు తగిన ఆహారాన్ని తీసుకుంటే వ్యాధుల నుంచి కుటుంబాన్ని రక్షించుకోవచ్చు.

**వేరుశనగ..** దీన్లో పుష్కలంగా ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, మైక్రో-మేక్రో న్యూట్రియంట్లు శరీరాన్ని వెచ్చగా ఉంచుతాయి. ఇవి శరీరానికి కవచంలా మారి చలికాలపు అనారోగ్యాల నుంచి కాపాడతాయి.


**పాలు, అంజీరా..** జీవక్రియలను సమన్వయం చేసే శక్తి అంజీరాలో మెండు. ఇది శరీరానికి తక్షణ శక్తినివ్వడమే కాక అధిక బరువు సమస్యను రానివ్వదు. రోజూ కప్పు పాలల్లో మూడు అంజీరాలను వేసి మరిగించి తీసుకుంటే మంచిది. ఇలా చేస్తే వ్యాధినిరోధకశక్తి పెరుగుతుంది.

**బెల్లం..** ఐరన్, ఖనిజ లవణాలు పుష్కలం. దీనివల్ల మహిళలకు, పిల్లలకు ఆరోగ్య ప్రయోజనాలెన్నో. ఇది శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. రక్తప్రసరణను సక్రమంగా జరిగేలా చేస్తుంది. రోజూ మితంగా బెల్లాన్ని తీసుకుంటే శీత కాలాన్ని కూడా ఆరోగ్యంగా గడపొచ్చు.

**ఉసిరి..** ఇందులోని సి విటమిన్ వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. అనారోగ్యాల నుంచి త్వరగా కోలుకోవచ్చు. ఈ పండ్ల లోని ఫ్లావనాల్స్, రసాయనాలు జ్ఞాపక శక్తిని పెంచుతాయి. మెదడును ఆరోగ్యంగా ఉంచడంతో ఒత్తిడి, ఆందోళన దరి చేరవు. దీంతో మానసికారోగ్యమూ మెరుగు పడుతుంది. ఉసిరిలోని పీచు శరీరంలో త్వరగా కలిసి పోతుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగవు. పీచు కారణంగా జీర్ణశక్తి మెరుగుపడి మల బద్ధకం దూరమవుతుంది. శరీరంలోని మలినాలు బయటకు పోయి, చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. వీటిలోని యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా హృద్రోగాలు, క్యాన్సర్ వంటి అనరోగ్యాలకూ దూరంగా ఉండొచ్చు. ❑



ఎం.హారతి
మంగళపాడు
నెల్లూరు జిల్లా



14 చుక్కలు
2 వరసలు
2 వరకు సరి చుక్కలు

# ముగ్గులకు ఆహ్వానం

ముగ్గుల సీజన్ వచ్చేసింది. సంక్రాంతి, న్యూఇయర్ పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడుతున్నారు. ఈ సందర్భంగా చెలి కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది...

- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులను కాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

**మా చిరునామా:**
ఎడిటర్, వార్త
(చెలిడెస్క్), 396, డిబిఆర్
మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్
, హైదరాబాద్- 500080.
మెయిల్: cheli@vaartha.com




# రెండోటెస్ట్‌కు తాత్కాలిక కెప్టెన్ దూరం

## ప్రాక్టీస్‌లో రాహుల్ మోచేతికి గాయం

**ఢాకా:** బంగ్లాదేశ్‌తో రెండోటెస్ట్‌కుముందు టీమిండియాకు మరో షాక్ తగిలింది. ఇప్పటికే గాయాలతోయువపేసర్ నవ్‌దీప్‌సైని, కెప్టెన్ రోహిత్‌శర్మలు మ్యాచ్‌కు దూరం కాగా కొత్తగా తాత్కాలిక కెప్టెన్ కెఎల్‌రాహుల్ కూడా దూరం అవుతున్నాడు. బుధవారం ప్రాక్టీస్‌లో రాహుల్‌చేతికి తీవ్ర గాయం అయినట్లు తెలిసింది. గురువారం ప్రారంబించే రెండోటెస్ట్ ఆడటంపై సందేహాలున్నాయి. ఒకవేళ రాహుల్‌దూరం అయితే వైస్‌కెప్టెన్ ఛతేశ్వర్‌పుజారా కెప్టెన్‌గా జట్టును నడిపిస్తాడు. రాహుల్‌స్థానంలో యువ ఓపెనర్ అభిమన్యు ఈశ్వరన్ అంతర్జాతీయ క్రికెట్‌లోకి వస్తున్నాడు. టీమిండియా బ్యాటింగ్‌కోచ్ విక్రమ్‌రాథోడ్‌మాత్రం రాహుల్ రెండోటెస్ట్ ఆడతాడని చెపుతున్నాడు. రెండోటెస్ట్ నేపథ్యంలో మాట్లాడిన రాథోడ్ కెఎల్‌రాహుల్ గాయంపై కీలక వ్యాఖ్యలుచేసాడు. గాయం పెద్దదేమీ కాదని, ఫిట్‌గానే ఉన్నాడని, డాక్టర్లుపరిశీలిస్తున్నారని, మ్యాచ్‌లోపులోపు పూర్తిగా కోలుకుని జట్టులోకి రాగలడని ధీమా వ్యక్తంచేసాడు. రాథోడ్ కారణంగానే రాహుల్ గాయపడినట్లు తెలుస్తోంది. ప్రాక్టీస్ సెషన్‌లో విక్రమ్ త్రోడౌన్స్‌ను రాహుల్ ఎదుర్కొన్నాడు. ఈక్రమంలోనే బంతి రాహుల్ మోచేతికి బలంగా తాకింది.

దాంతో నొప్పితో విలవిలాడిన రాహుల్ వెంటనే ఫిజియోలవద్దకు వెళ్లాడు. ఈపర్యటన ప్రారంబానికి ముందే మహ్మద్‌షమీ, రిషబ్ పంత్, రవీంద్రజడేజాలు గాయాలతో జట్టుకు దూరంకాగా దీపక్‌చాహర్, రోహిత్‌శర్మ, రెండోవన్డేలో గాయపడ్డారు. రెండోటెస్ట్‌కుముందు నవ్‌దీప్‌సైనీ, కెఎల్‌రాహుల్‌లు గాయాలపాలయ్యారు.

# పాక్‌బోర్డు చీఫ్‌కు ఉద్వాసన

## రమీజ్ స్థానంలో నజమ్‌సేథీ నియామకం



**కరాచి:** స్వదేశంలో ఇంగ్లండ్‌చేతిలో క్లీన్‌స్వీప్ అయిన పాకిస్థాన్ జట్టు ఎఫెక్ట్ పాకిస్థాన్ క్రికెట్‌బోర్డు ఛైర్మన్‌పై పడింది. ఛైర్మన్ రమీజ్‌రజాకు ఉద్వాసన పలికినట్లు బోర్డు బుధవారం ప్రకటించింది. ఇంగ్లండ్‌చేతిలోమూడు టెస్టుల్లోను పాకిస్థాన్ ఘోర పరాభవం ఎదుర్కొంది. రమీజ్‌పై వేటును పాకిస్థాన్‌ప్రధాన మంత్రి షెహబాజ్‌షరీఫ్‌కూడా సమర్ధించారని, ఇందుకు ఆయన కూడా ఆమోదం తెలిపినట్లు పిసిబి వెల్లడించింది. రమీజ్‌స్థానంలో పిసిబి నూతన ఛైర్మన్‌గా నజమ్‌సేథీ(78) బాద్యతలుచేపడతారని, సేథీని స్వయంగా పాక్‌ప్రధానమంత్రే నామినేట్‌చేసినట్లు పిసిబి వెల్లడించింది. ఇమ్రాన్‌పాకిస్థాన్‌ప్రధానిగా ఉన్న కాలంలో 2021 సెప్టెంబరులో రమీజ్‌రజా పిసిబి ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. రమీజ్ హయాంలో పాక్ రెండు టి20 ప్రపంచకప్‌లు, 50 ఓవర్ల మహిళా వన్డే కప్‌లో పాల్గొంది. రమీజ్ తన హయాంలో వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్నా ప్రధాని ఇమ్రాన్ అండదండలుండటంతో హవా కొనసాగించాడు. ప్రస్తుతం ఇమ్రాన్ మాజీ కావడంతో రమీజ్‌పైనా వేటు తప్పలేదు. పిసిబి నిబంధనలప్రకారం బోర్డు అధ్యక్షుడిని ప్రధాని నామినేట్‌చేస్తే బోర్డు ఆఫ్ గవర్నర్లు ఆతడిని అధికారికంగా ఎన్నుకుంటారు. కాగా కొత్తఛైర్మన్ నజమ్‌సేథీ పదవికి కొత్తకాదు. 2018లో ఇమ్రాన్‌ఖాన్ పాక్‌ప్రధాని బాధ్యతలుచేపట్టేవరకూ సేథీ పిసిబి అత్యున్నత పదవిలోకొనసాగారు. ఇమ్రాన్‌తో విభేదాల కారణంగా నజమ్‌బోర్డు ఛైర్మన్‌గిరీనుంచి వైదొలిగారు.

# ఆ ఇద్దరిపైనే సీఎస్కే ఫోకస్




**కోచ్చి:** ఐపిఎల్ 2022 సీజన్‌లో టోర్నీలో 9వ స్థానిలో నిలిచిన చెన్నై సూపర్‌కింగ్స్ వచ్చే ఎడిషన్‌లో టైటిల్ నెగ్గాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. బెస్ట్ టీమ్ కాంబినేషన్‌ను సెట్‌చేసుకోడానికి ఈనెల 23న నిర్వహించనున్న మినీ వేలం సీఎస్కేకు కీలకం కానుంది. గతనెలలో కఠిననిర్ణయాలు తీసుకున్న చెన్నై సూపర్‌కింగ్స్ మేనేజ్‌మెంట్ జట్టును బలోపేతంచేసుకోవడంకోసం వేలంలో నాణ్యమైన ఆటగాళ్లను ఎంపికచేసుకోవాల్సిన అవసరం ఉంది. నిలకడగా ఆడుతున్న ప్లేయర్లను సూపర్‌కింగ్స్ వేలంలో టార్గెట్‌చేయనున్నది. విజయ్ హజారే ట్రోఫీలో నారాయణ్ జగదీశన్ మంచి ఫామ్లుఒ ఉన్నాడు. 8 మ్యాచ్‌ల్లో 125కిపైగాస్ట్రైకిరేట్‌తో 830 రన్స్‌చేసిన జగదీశన్ ఐదు సెంచరీలు నమోదుచేసాడు. తమిలనాడుక్రికెటర్ లిస్ట్‌ఎక్రికెట్‌లో వ్యక్తిగతంగా అత్యధిక స్కోరునమోదుచేసాడు. ఇక ఇంగ్లండ్‌క్రికెటర్ హ్యారీ బ్రూక్ పాకిస్థాన్‌తో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌లో మూడు సెంచరీలు, ఓ అర్ధశతకం సాధించాడు. అంతకుముందు పాక్‌తోజరిగిన టి20 సిరీస్‌లో 163.01 స్ట్రైకిరేట్‌తో 238 పరుగులుచేసాడు. ఇంగ్లండ్ మిడిలార్డర్‌లో ఆతడు కీలక బ్యాటర్‌గా మారాడు. నిలకడగా ఆడుతున్న హ్యారీబ్రూక్స్‌కోసం ఐపిఎల్‌ఫ్రాంచైజీలు పోటీపడనున్నాయి. బ్యాటింగ్‌ఋ బలోపేతంచేసుకోడానికి హ్యారీని చెన్నై టార్గెట్‌చేయవచ్చు. వీరితోపాటే శామ్‌కర్రన్, దక్షిణాఫ్రికా క్రికెటర్ గెరాల్డ్ కోయెట్టి, జేసన్ హోల్డర్ వంటి వారిపైనా సిఎస్కే ఫోకస్ పెట్టింది.

# 91 వేలకోట్లకు పెరిగిన ఐపిఎల్ బ్రాండ్‌వాల్యూ!

## 23 నుంచి కొచ్చిలో ఐపిఎల్ వేలం




**ముంబై:** ఐపిఎల్‌ప్రపంచంలోనే అత్యం త గొప్ప టి20 లీగ్ అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెటర్లు ఒక్కసారి ఐనా ఐపిఎల్ ఆడాలని కలలు కంటుంటారు. 2008లో ప్రారంభం అయిన ఈ ధనాధన్ లీగ్‌ప్రపంచ వ్యాప్తంగా క్రేజ్‌ను సంపాదించుకుంది. ఈ లీగ్ వాల్యూకూడా పెరుగుతూనే ఉంది. ఓవైపు ఐపిఎల్ 2023 మెగా వేలానికి ఏర్పాట్లుజరుగుతున్నాయి. ఈనెల 23న కోచ్చి వేదికగా మినీవేలం సిద్ధం అయింది. మొత్తం 991 మంది ఆటగాళ్ల రిజిష్టరుచేసుకోగా ఫ్రాంచైజీలు 405 మంది ఆటగాళ్లపేర్లను జాబితాచేసాయి. వీటిలో 87 మంది ఆటగాళ్లకే ఛాన్స్‌వస్తుంది. వీరిలో 30 స్లాట్స్ ఓవర్సీస్ అంటే విదేశీ ఆటగాళ్లకు ఉంది. మరో 57 మందిని భారతీయ ఆటగాళ్లకు చాన్స్ ఉంటుంది. మొత్తం 405 మంది ఆటగాళ్లను ఐదు సెట్లుగా విభజించారు. వచ్చేసీజన్‌ప్రారంభానికి ముందే ఐపిఎల్ విలువ 91 వేల కోట్లకు పెరిగింది. అంటే 11 బిలియన్ అమెరికా డాలర్లని లెక్క. రెండేళ్లవరకూ ఐపిఎల్ విలువ 6.2 బిలియన్ డాలర్లుగా ఉంది. ప్రస్తుతం రెట్టింపు అయింది. కరోనాతోలీగ్‌కు మూడేళ్లపాటు ఆటంకం కలిగినా బ్రాండ్ వాల్యూ మాత్రం తగ్గలేదు. కొత్తగా రెండు జట్లను జతచేయడంతో పాటుఐపిఎల్‌మీడియా రైట్స్ భారీ ధరకు అమ్ముడు పోయాయి. 2023నుంచి 2027 వరకూ ఐపిఎల్ మీడియారైట్స్‌ను భారీ ధరకు అమ్మఇంది. తొలిసారి టివి, ఒటిటి రైట్స్‌ను వేరుచేసింది. టివిరైట్స్‌ను స్టార్‌స్పోర్ట్స్ 23,575 కోట్లకు కొనుగోలుచేయగా వయాకామ్ 18డిజిటల్‌రైట్స్‌ను 23578 కోట్లకు తీసుకుంది. కొత్తగా వచ్చిన ఫ్రాంచైజీలు గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్‌జెయింట్స్‌ద్వారా 1.6 బిలియన్‌డాలర్ల ఆదాయం బిసిసిఐకి వచ్చింది. మ్యాచ్‌ల సంఖ్యను రెట్టింపుచేయడానికి బ్రాండ్‌వాల్యూను పెంచింది. పాతపద్ధతిలో సొంతమైదానాల్లోఫ్రాంచైజీలు ఆడనుండటం టికెట్ రెవన్యూకూడా ఎక్కువ వచ్చే అవకాశంతో ఐపిఎల్ విలువలు అమాంతం పెరిగిపోయాయి.

# అభిమానుల రద్దీతో హెలికాప్టర్‌లో అర్జెంటీనా ఆటగాళ్ల తరలింపు



**బ్యూనస్‌ఏరీస్:** మూడున్నరదశాబ్దాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఫిఫా ప్రపంచకప్ గెలిచి సొంతగడ్డపై అడుగుపెట్టిన అర్జెంటీనా జట్టుకు అభిమానులు ఘనస్వాగతం సలికారు. ఎజీజా ఎయిర్‌పోర్టులో దిగిన ఆటగాళ్లకు రెడ్‌కార్పెట్‌మీద ముందుకు తీసుకువెళ్లారు. రోడ్లమీదకు భారీగా తరలివచ్చిన ఫ్యాన్స్ వారి రాకకోసం గంటలతరబడి నిరీక్షించారు. ఒక్కసారైనా తమ హీరోలను చూడాలని తపించారు. బ్యూనస్ ఏరీస్‌కు సమీపంలో ఉన్న ఇజీజా విమానాశ్రయంలో కెప్టెన్‌మ ఎస్సీ ఆతడి సహచరులు విమానం దిగగానే ఎర్రతివాచితో స్వాగతం చెప్పారు. మొదట మెస్సి తర్వాత కోచ్ స్కాలోని ఆటగాళ్లు బయటకు వచ్చారు. అభిమానుల నినాదాలతో ఆప్రాంతం హోరెత్తింది. రాక్‌బాండ్‌పాటలు, థాంక్యూచాంపియన్స్ అనే ప్లకార్డులతో విమానాశ్రయంలో ఎటుచూసినా అర్జంటీనా జపమే. పరిస్థితి ఆదుపుతప్పడంతో ఆటగాళ్లందరినీ హెలికాప్టర్‌లో తరలించారు. అర్జంటీనా అధ్యక్షుడు అల్బెర్టో ఫెర్నాండెజ్ మంగళ వారం జాతీయ సెలవు ప్రకటించడంతో అభిమానుల తాకిడిమరింతపెరిగింది.

# డైరీ బిజినెస్‌లోకి సారా టెండూల్కర్ ఎంట్రీ



**ముంబయి:** క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ ప్రస్తుతం కాలిఫోర్నియాలో మాస్టర్స్‌చేస్తోంది. హీరోయిన్లకు మించిన ఫిజిక్‌తో వరుస ఫోటోలతో ఇంటర్నెట్‌ను కూడా షేక్‌చేస్తోంది. లండన్ కాలేజ్ యూనివర్సిటీలో ఎంబిబిఎస్ చదివిన సారా సోషల్‌మీడియాలో చాలా చురుగ్గా ఉంటుంది. ఇటీవలే ఒక పాపులర్ క్లాత్‌బ్రాండ్‌కోసం మోడలింగ్‌లోకి ఎంట్రీకూడా ఇచ్చింది. తాజాగా కొత్త బిజినెస్‌లోకి ఎంటర్ అయింది. కొత్త సంవత్సరం సందర్భంగా ఒక కొత్త ఐడియాతో ముందుకువచ్చింది. కస్టమైజ్డ్ డైరీ ప్లానర్ పేరిట కొత్త ఏడాది అంటే 2023కోసం ఒక ప్రత్యేకమౌఐన డైరీని రూపొందించింది. ఈడైరీలో తాము రోజూ చేయాలనుకునే పనులను ఎంటర్‌చేయడంతోపాటు వాటిని సమర్ధవంతంగాపూర్తిచేసేవిధంగాను ప్రోత్సహిస్తోంది. డైరీలో ఫీచర్లు చాలానే ఉన్నా ధర ఎక్కువేనని అంటున్నారు. సారా టెండూల్కర్ కస్టమైజ్డ్ డైరీ రూ.2500గా ఉంది. సోషల్‌మీడియాలో సారాని సుమారు 25 లక్షలమంది ఫాలో అవుతున్నారు. సారా బిజినెస్‌పోస్టుచూసాకా అందరూ ఆమెను అభినందిస్తు శుభాకాంక్షలు చెపుతున్నారు.

# 16 ఫార్మా కంపెనీలపై నేపాల్ బ్యాన్



**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** భారత్ ఫార్మా కంపెనీలకు ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. ఈ క్రమంలో పొరుగు దేశం నేపాల్ దేశీయ ఫార్మా కంపెనీలపై నిషేధం విధించడం పెద్ద చర్చకు దారితీసింది. ఈ నిషేధం వల్ల సదరు కంపెనీల పేరు ప్రతిష్టలు కూడా మసకబారే అవకాశం ఉంది. దేశంలో ఎంతగానో ప్రజలకు చేరువైన యోగా గురు బాబా రామ్‌దేవ్ కు చెందిన పతంజలి ఫార్మాస్యూటికల్స్‌ను తయారు చేసి విక్రయిస్తున్న దివ్యఫార్మసీ కూడా నిషేధిత జాబితాలో ఉంది. ఈ మేరకు నేపాల్ డ్రగ్ రెగ్యులేటరీ అథారిటీ నిషేధించింది. భారతదేశ ప్రసిద్ధ యోగా గురువు బాబా రామ్‌దేవ్‌కు చెందిన పతంజలి ఫార్మాస్యూటికల్స్‌ను తయారు చేసి విక్రయిస్తున్న దివ్య ఫార్మసీతో పాటు 16 భారతీయ ఫార్మా స్యూటి కల్ కంపెనీలను నేపాల్ డ్రగ్ రెగ్యులేటరీ అథా రిటీ నిషేధించింది. నేపాల్ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, నిషేధిత జాబితా లో చేరిన 16భారతీయ కంపెనీ లు తయారుచేసిన మందు లను నేపాల్‌లో దిగు మతి చేసుకోవ డం లేదా పంపిణీ చేయడం కుదరదు. ఇండియాస్ రేడియంట్ పేరెంట రల్స్ లిమిటెడ్, మెర్క్యురీ లాబొరేటరీస్ లిమిటెడ్, అలయన్స్ బయోటెక్, క్యాప్‌టాప్ బయోటెక్, అగ్లోమెడ్ లిమిటెడ్, జీ లేబొరేటరీస్, డాఫోడిల్స్ ఫార్మాస్యూటికల్స్, జీఎల్ఎస్ ఫార్మా, యూనిజుల్స్ లైఫ్ సైన్సెస్, కాన్సెప్టువల్ లేబర్ సైన్సెస్, కాల్కేర్ ఫార్మా స్యూటికల్స్ మకూర్ లాబొరేటరీస్ కంపెనీలు నిషేధిత జాబితాలో నిలిచాయి. డబ్ల్యూహెచ్ఒ ప్రమాణాలను పాటించడంలో విఫలమై నందున ఈ చర్యలు తీసు కున్నట్లు నోటిఫి కేషన్‌లో పేర్కొంది. తయారీ కంపెనీల సౌకర్యాలను పరిశీలించేం దుకు నేపాల్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను భారత్‌కు పంపడం విశేషం.

# ఆఫీస్ స్పేస్‌లో బెంగళూరు టాప్

**బెంగళూరు, డిసెంబరు 21:** ప్రీమియం ఫ్లెక్సిబుల్ స్పేస్ విభాగంలో బెంగళూరు కొత్త రికార్డు నమోదు చేసింది. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో 2022 సెప్టెంబర్ నాటికి 1.06 కోట్ల చదరపు అడుగుల విస్తీర్ణంతో తొలి స్థానాన్ని సొంతం చేసుకుంది. కమర్షియల్ రియల్ ఎస్టేట్ సర్వీసుల్లో ఉన్న సిబిఆర్ఇ ఇండియా ప్రకారం, షాంఘై, బీజింగ్, సియోల్, టోక్యో, సింగపూర్ వంటి 11 ప్రధాన నగరాలను తలదన్ని బెంగళూరు ముందు వరుసలో నిలిచింది. షాంఘై ఒక కోటి, బీజింగ్ 76 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో ఆ తర్వాతి స్థానాలను అందుకున్నాయి. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో ఫ్లెక్సిబుల్ ఏ-గ్రేడ్ ఆఫీస్ స్థలంలో భారతదేశం ముందుంది. 12 నగరాలతో కూడిన జాబితాలో



66 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో ఢిల్లీ-ఎన్‌సిఆర్ అయిదవ స్థానంలోఉంది. 57 లక్షల చ.అడుగులతో హైదరాబాద్ ఏడవ స్థానం ఆక్రమించింది. ఆసియా పసిఫిక్ ప్రీమియం ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ రంగంలో ఈ మూడు నగరాల వాటా ఏకంగా 35 శాతానికి చేరింది. ఇతర ఆసియా దేశాలతో పోలిస్తే గ్రేడ్-ఎ కార్యాలయ భవనాలతో భారత్, సింగపూర్ అత్యధిక ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్థలం కలిగి ఉన్నాయి. మొత్తం ప్రీమియం ఆఫీస్ స్పేస్‌లో 5.5శాతం ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ వాటాతో హైదరాబాద్ తొలి స్థానంలో ఉంది. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో మహమ్మారి తర్వాత ఫ్లెక్సీ-ఆఫీస్ మార్కెట్‌లో భారత్ అత్యధిక వృద్ధిని సాధిస్తోంది. ఆసియా పసిఫిక్ ఫ్లెక్సిబుల్ స్థలం 6శాతం వార్షిక వృద్ధితో 7.6కోట్ల చ.అడుగులు ఉంది. మహమ్మారి ముందు కాలంతో పోలిస్తే 2022 జనవరి-సెప్టెంబర్‌లో 15శాతం వృద్ధి చెందింది. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో మొత్తం ఫ్లెక్సిబుల్ కేంద్రాల సంఖ్య సుమారు 3వేలు ఉంది. ఫ్లెక్సిబుల్ స్థల వినియోగంలో సాంకేతిక కంపెనీలు 36 శాతం, బిజినెస్ సర్వీసులు 28శాతం కైవసం చేసుకున్నాయి.

# ఈక్విటీ సూచీలపై కరోనా పంజా

**ముంబై, డిసెంబరు 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీనష్టాలను చవిచూశాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన సూచరీలు కాసేపటికే అమ్మకాల సెగతో నష్టాల్లోకి జారుకున్నాయి. అక్కడి నుంచి సూచీలు అంతకంతకూ దిగజారుతూ ఇంట్రాడే కనిష్టాలను నమోదు చేశాయి. చైనా, జపాన్, అమెరికాలో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్న నేపథ్యం లో మన కేంద్ర ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. ఈ పరిణామాల నేపథ్యంలోనే సూచీల్లో కలవరం మొద లైంది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలూ సూచీల సెంటిమెంటును దెబ్బతీశాయి. చివ రికి సెన్సెక్స్ 635.50పాయింట్లు క్షీణించి 61,067.24 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 186.20 పాయింట్లు నష్టపోయి 18,199.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.76 వద్ద స్థిరపడింది. సన్‌ఫార్మా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, విప్రో, ఇన్ఫోసిస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, మారుతీ సుజుకి, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐ బ్యాంకు, టాటా మోటా ర్స్, యాక్సిస్ బ్యాంకు, ఎస్‌బిఐ, కోటక్ మహీం ద్రా బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు నష్టపోయాయి.



# ఆర్ధిక సంక్షోభం క్రిప్టో వల్లే: ఆర్‌బిఐ గవర్నర్



**ముంబై, డిసెంబరు 21:** తదుపరి ఆర్థిక సంక్షోభం ప్రైవేట్ క్రిప్టోకరెన్సీల వల్ల ఏర్పడే అవకాశాలు ఉన్నాయని భార తీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. తాను ఇప్పటికీ క్రిప్టోకరెన్సీలను నిషేధించాలనే అభిప్రాయాన్ని కలిగి ఉన్నట్లు బుధ వారం ఓ కార్యక్రమంలో తెలిపారు. క్రిప్టోకరెన్సీలకు అంతర్లీనంగా విలువ లేదని, ఇవి స్థూల ఆర్థిక, ఆర్థిక స్థిరత్వానికి ప్రమాదకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రైవేట్ క్రిప్టోకరెన్సీలు స్థిరత్వానికి ముప్పు అని ఆర్‌బిఐ చాలాకాలంగా అభిప్రాయపడుతోంది. వాటి వినియోగాన్ని చట్టబద్ధం చేయడాన్ని వ్యతిరేకిస్తుంది. దీన్ని అధిగమించేందుకు ఆర్‌బిఐ ఇటీవల స్వంత క్రిప్టో కరెన్సీని ప్రారంభించిందన్నారు. ఆర్‌బిఐ తన సొంత డిజిటల్ కరెన్సీ (సిబిడిసి), ఇ-రూపీని గత నెల పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన విష యంవిదితమే. ఇటీవల ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ టి.రవిశంకర్ కూడా ఐఎంఎఫ్ నిర్వహించిన సదస్సులోమాట్లాడుతూ, ప్రస్తు తం క్రిప్టో కరెన్సీల గురించి అందుబాటులో ఉన్న డేటా తప్పుదారి పట్టించేదిగా ఉంద న్నారు. డిజిటల్ కరెన్సీలు ఏంటి, అవేం చేయాలో స్పష్టత అవసరమని, వాటికి సంబంధిత నిబంధనలు రూపొందించాలన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.